ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-5-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 108, పేజీలు : 10+4 వెల : 6.50

జల్లికట్టుపై నిషేధం లేదు
స్పష్టం చేసిన సుప్రీం కోర్టు 2లో

విశాఖపై మత్తు పడగ
భారీగా డ్రగ్స్ సరఫరా 6లో

# పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు

● అనంతరం గృహనిర్మాణం చేపట్టాలి ● ఇప్పటికి 3.70 లక్షల నిర్మాణాలు పూర్తి ● వివిధ దశల్లో 8.64 లక్షలు పైగా ఇళ్ల నిర్మాణం ● సమీక్షలో సిఎం జగన్



**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఆర్-5 జోన్‌తో సిఆర్‌డిఎ పరిధిలో లబ్దిదారులైన పేదలందరికి ఇళ్ల స్థలాలను ఇచ్చే కార్యక్రమాన్ని తక్షణం ఆరంభించాలని సిఎం జగన్ ఆదేశించారు. వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు వెంటనే ఇళ్లను నిర్మించే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. గృహని ర్మాణ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం సమీక్షను నిర్వహించారు.నవరత్నాల్లో భాగంగా పేద లందరికి ఇళ్ళు కార్యక్రమంపై సిఎం జగన్‌కు ఈ సమావేశంలో అధికారులు వివరాలు అందించారు.గడిచిన 45 రోజుల్లో గృహనిర్మాణం కోసం రూ.1085 కోట్లు ఖర్చు చేసామని తెలిపారు.ఇప్పటి వరకు 3.70లక్షల ఇళ్లు పూర్తయినట్లు తెలిపారు.రూఫ్ లెవల్,ఆ పైన నిర్మాణంలో 5.01 లక్షల ఇళ్లు ఉన్నాయన్నారు. త్వరలోనే వీటినిర్మాణం పూర్తవుతుందని అధికారులు వెల్లడించారు. మరో 45 రోజుల్లో వీటిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.బెస్‌మెంట్ లెవల్ దాటి వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లు 8.64లక్షలుపైనే ఉన్నాయన్నారు.వీటి పనులనూ వేగంగా ముందుకు తీసుకుని వెళ్తామని అధికారులు వెల్లడించారు.వీటి పనులనూ వేగంగా ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు.సిఎం జగన్ ఆదేశాల మేరకు ఇళ్ల నిర్మాణంలో వాడే మెటీరియల్ నాణ్యతపై ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తున్నామని అధికారులు స్పష్టం చేసారు. సిఎం ఆదేశాల మేరకు ఇళ్ల లబ్దిదారులైన మహిళలకు మరింత భరోసాఆ బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు.ఇప్పటి వరకు 11.03 లక్షల మందికి రూ.35వేల చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం చేపట్టారన్నారు. ఇప్పటి వరకు 11.03లక్షల మందికి రూ.35వేలు చొప్పున రుణాలు ఇచ్చే అవకాశం ఉందన్నారు. రూ.3886.76 కోట్ల మేరకు పావలా వడ్డీకే రుణాలు ఇప్పిస్తున్నామన్నారు. టీడ్కో ఇళ్ళ ఫేజ్-1కు సంబంధించి 1,50,00 ఇళ్లలో ఇప్పటికీ 1.39లక్షలు పూర్తయ్యాయి.30 ప్రాంతాల్లో 5.564 ఇళ్ళు అప్పగించామని అధికారులు వెల్లడించారు. జూన్ నాటికి మొత్తం ఇళ్లను లబ్దిదారులకు అప్పగిస్తామని అధికారులు తెలిపారు. రెండో విడుతకు సంబంధించిన 1,12,092 ఇళ్లు సెప్టెంబరు నుంచి డిసెంబరు మధ్యలో లబ్దిదారులకు అంది ≫2



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సిద్దరామయ్య, డికె శివకుమార్

# సిద్ధరామయ్యే సిఎం

## డిప్యూటీగా డికె

### పిసిసి బాధ్యతలు డికెకు అదనం

### పరిష్కారమైన కర్ణాటక నాయకత్వ వివాదం

**న్యూఢిల్లీ, మే 18:** కర్ణాటక నూతన ముఖ్యమంత్రి ఎంపికలో ఐదు రోజుల ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా సీనియర్ నేత సిద్ధరామయ్యను కాంగ్రెస్ ఎంచుకుంది. ఇక డిప్యూటీ సిఎంగా డికె శివకుమార్‌ను ఖరారు చేసింది. ప్రభుత్వ ఏర్పాటుపై బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పార్టీలో ఏకాభి ≫2

# టెన్త్ టాపర్లకు సిఎం పురస్కారాలు

## నియోజకవర్గస్థాయిలో నగదు ప్రోత్సాహకాలు

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి టెన్త్ టాపరులకు సిఎం జగన్ మరో మంచి కబురు చెప్పారు.శాసన సభా నియోజకవర్గంలో టెన్త్‌లో టాపరులుగా నిలిచిన విద్యార్దులకు నగదు పురస్కారాలని ఇవ్వాలని నిర్ణయించారు. ఆమేరకు ఆదేశాలు జారీ చేసారు.టెన్త్‌లో రాష్ట్ర,జిల్లా స్దాయిలో టాపరులుగా నిలిచిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా పురస్కారాలతో పాటు భారీగా నగదు బహుమతులను అందిస్తుంది. రాష్ట్ర స్దాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్దికి మొదటి స్థానం కింద రూ.లక్ష, రెండవ స్థానం సాధించిన విద్యార్దికి రూ.75వేలు,3వ స్థానం సాధించిన విద్యార్దికి రూ.50వేలు నగదు బహుమానంగా ఇవ్వాలన్నది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం.జిల్లా స్దాయిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు మొదటి స్థానానికి రూ.50వేలు,రెండవ స్థానం వచ్చిన వారికి రూ.30వేలు,3వ స్థానం వచ్చిన వారికి రూ.10వేలు నగదు బహుమానం అందిస్తారు. సిఎం జగన్ తాజాగా తీసుకున్ననిర్ణయంతో నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన వారి రూ.15వేలు, ద్వితీయ స్దానంలో నిలిచిన వారికి రూ.10వేలు, తృతీయ స్థానం సాధించిన వారికి రూ.5వేలు చొప్పున నగదు బహుమతిని అందిస్తారు. తొలుత ప్రభుత్వం నియోజకవర్గ స్దాయిలో ప్రతిభను కన్బరి చ్చన విద్యార్దులకు పతకాలు,దృవీకరన పత్రాలు ఇవ్వాలని భావించింది.అయితే సిఎం జగన్ వారికి కూడా నగదు పురస్కారాలు ఇవ్వాలని నిర్ణయించారు.ప్రతిభా పురస్కార గ్రహీతలందరికి అన్ని స్దాయిలోను మెడల్.ప్రతిభా దృవీకరణ పత్రం అందిస్తారు.ఈ ఏడాది టెన్త్ ఫలితాల్లో 72.26శాతం ఉత్తీర్ణత లభిస్తుంది.గత ఏడాది కంటే ఈ సారి ఉత్తీర్ణత బాగానే పెరిగింది.ఈ ఫలితాల్లో 75.38శాతం ఫలితాలో హావా సాధించారు.బాలురుల్లో 69.7శాతం ఉత్తీర్ణతను సాధించారు. రాష్ట్రంలోని 933 స్కూళ్లలో వందశాతం విద్యార్దులు ఉత్తీర్ణులయ్యారు.38 స్కూళ్లలో సున్నా శాతం ఫలితాలు నమోదయ్యాయి.



'న్యాయం' నుంచి
## రిజిజు ఔట్
అర్జున్ మేఘ్వాల్‌కు అప్పగింత
కేంద్ర కేబినెట్‌లో మార్పులు
2లో

# రేపు లాసెట్ అర్హత పరీక్ష

## నిమిషం నిబంధన అమలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఏపి లా సెట్, ఏపి పిజీఎల్ సెట్-2023 అర్హత పరీక్ష ఈ నెల 20న నిర్వహిస్తున్నట్లు సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి.సత్యనారాయణ తెలిపారు.గురువారం ఏఎన్‌యులో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో సెట్ నిర్వహణపై మాట్లాడారు.లా సెట్ ద్వారా 3ఏళ్లు, 5ఏళ్ల ఎల్‌ఎల్‌బి,ఎల్‌ఎల్‌ఎం కోర్సుల్లో ప్రవేశాలకు ఈ పరీక్షను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది. ఇందులో సాధించిన ర్యాంక్ ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల్లో ఉన్న లా కళాశాలలు, అనుబంధ కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తారు. లా సెట్-2022 ప్రకారం రాష్ట్రంలో 8,176సీట్లుకలవు. ప్రస్తుతం వచ్చిన ధరఖాస్తులు మొత్తం 19,014, ఇందులో ఏయు ఏరియా నుంచి 11,096,ఎస్‌వియు ఏరియా నుంచి 6497, ఓయు యూనివర్సిటీ ఏరియా నుంచి 497,నాన్ లోకల్ అభ్యర్థుల నుండి 924దరఖాస్తులు వచ్చినవి.మొత్తం దరఖాస్తులు గత ఏడాది ఆలస్య రుసుముతో చివరి గడువు నాటికి వచ్చిన వాటికంటే అధికంగా ఉండడం విశేషం. 20న మధ్యాహ్నం 3నుంచి 4.30గంటల వరకు ప్రవేశ ≫2





న్యూఢిల్లీలోని అంతర్జాతీయ మ్యూజియం ఎక్స్‌పోలో ఏర్పాటుచేసిన 'మహా గణపతి' విగ్రహం

# సిద్దరామయ్యే సిఎం

≫ ప్రాయం కుదిరింది. అనంతరం గురువారం మధ్యాహ్నం పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, కర్ణాటక వ్యవహారాల ఇన్‌ఛార్జ్ రణ్‌దీప్ సుర్జేవాలా మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎఐసిసి నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ, కర్ణాటక విజయం కాంగ్రెస్‌కు ఉత్సాహాన్నిచ్చింది. ఇందుకోసం పార్టీ హైకమాండ్‌తో పాటు నేతలందరూ ఎంతో కృషి చేశారు. మాది ప్రజాస్వామ్య పార్టీ. నియంతృత్వం కాదు, ఏకాభిప్రాయంపై మాకు నమ్మకం ఉంది. కర్ణాటక కాంగ్రెస్‌లో గొప్ప నేతలున్నారు. ఈ నెల 14 కార్ణాటక శాసనసభాపక్ష సమావేశం నిర్వహించాం. అందులో సిఎం ఎవరనేదానిపై ఎమ్మెల్యేల అభిప్రాయం సేకరించాం. అనంతరం సిఎంగా సిద్ధరామయ్య పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఇక రాష్ట్ర ఏకైక ఉపముఖ్యమంత్రిగా డికె శివకుమార్ బాధ్యతలు చేపడుతారు. దీంతో పాటు రాష్ట్ర పిసిసి అధ్యక్ష బాధ్యతలను కూడా ఆయనే నిర్వహిస్తారు. వచ్చే యేడాది పార్లమెంట్ ఎన్నికల వరకు డికె ఈ బాధ్యతల్లో కొనసాగుతారు అని అన్నారు. అయితే మే 20న నూతన ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రిగా డికె శివకుమార్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వెల్లడించింది.

సిఎం పదవి కోసం సీనియర్ నేతలు సిద్ధరామయ్య, డికె శివకుమార్ మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో ముఖ్యమంత్రి ఎంపిక కాంగ్రెస్‌కు క్లిష్టంగా మారింది. ఈ క్రమంలోనే సుదీర్ఘ మంతనాలు జరిపిన పార్టీ హైకమాండ్, సిఎంగా సిద్ధరామయ్య వైపే మొగ్గుచూపింగది. అయితే దీనికి అంగీకరించిన డికె శివకుమార్, తొలుత తన బెట్టు కొనసాగించారు. ఈ క్రమంలోనే ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం అర్ధరాత్రి దాటే వరకు ఇరువర్గాలతో చర్చలు జరిపారు. అటు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు కూడా డికెతో మాట్లాడారు. శివకుమార్ డిప్యూటీ సిఎం పదవి తీసుకునేలా సోనియా ఆయనను బుజ్జగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. వచ్చే యేడాది సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ ప్రయోజనాల కోసం అధిష్టానం నిర్ణయాన్ని అంగీకరించానని డికె శివకుమార్ ఈ సందర్భంగా తెలిపారు. తనపై మరింత బాధ్యత పెరిగిందని కూడా ఆయన అన్నారు.

**హైకమాండ్ తీర్పును శిరసావహించాల్సిందే: డికె**

న్యాయస్థానాల్లో జడ్జిలు ఇచ్చిన తీర్పును శిరసావహించినట్లే పార్టీపరంగా హైకమాండ్ ఆదేశాలను పాటించాల్సిందేనని కర్ణాటక డిప్యూటిసిఎం అభ్యర్థి డికెశివకుమార్ స్పష్టంచేసారు. సుదీర్ఘంగాజరిగిన సంప్రదింపుల తర్వాత సోనియా జోక్యంతో దిగివచ్చి ఆమెనిర్ణయానికి గౌరవం ఇస్తూ పార్టీపరంగా ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించి డికెఎస్ మాట్లాడుతూ ఒకసారి మనం అంగీకరిస్తే హైకమాండ్ నిర్ణయానికే వదిలివేయాలని ఆతీర్పును మనం ఆమోదించాల్సిందేనని అన్నారు. కోర్టుల్లో అనేక వాదనలు జరుగుతుంటాయి. చివరకు జడ్జి ఇచ్చే తీర్పు ఒక్కటే మనం పాటించాల్సి ఉంటుందని డికె శివకుమార్ అన్నారు. మొత్తం 135 మంది ఎమ్మెల్యేలు ఒక్కటిగా ఉన్నారని, హైకమాండ్ నిర్ణయానికి వదిలివేసినట్లు శివకుమార్‌చెప్పారు. కర్ణాటక ప్రజలకు ముందే చెప్పానని, వ్యక్తిగత ప్రయోజనాలు తర్వాత ముందు పార్టీశ్రేయస్సు ప్రయోజనాలే ముఖ్యమని ఆయన అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో ఎంతో కష్టపడ్డామని, ఈ విజయం నా ఒక్కడిదీ కాదని, లక్షలాది పార్టీ కార్యకర్తలు శ్రమించడంవల్లనే విజయం సాధించారని అన్నారు.

# పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు

≫ స్తామని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. గుడివాడలో 8,912 టిడ్కో ఇళ్ల పంపిణీకి సర్వం సిద్ధం చేస్తున్నామని అధికారులు తెలి పారు. ఇళ్ల నిర్మాణాల్లో నీటి సరఫరా విద్యుత్తు చాలా ముఖ్యమైన అంశాలుగా గుర్తించాలన్నారు. కాలనీల్లో నిర్మాణాల్లో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దరఖాస్తు పెట్టుకున్న 90 రోజుల్లో ఇళ్ల పట్టా ఇవ్వాలన్నారు. కాలనీల నిర్మాణంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి కాలనీ వెలుపల హైటెక్ రీతిలో బస్టాప్ తీర్చిదిద్దాలన్నరు. డిజైన్లు ఇతరత్రా అంశాలపై ఇప్పటికే కొన్ని సూచనలు చేసామన్నారు. ఇళ్ల నిర్మాణంపై లబ్దిదారుల నుంచి ఆప్షన్లు వెంటనే తీసుకోవాలన్నారు. ఆప్షన్లు త్వరగా చేస్తేనే పనులకు కార్యచరణ పూర్తవుతుందన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో నీటి సరఫరా, విద్యుత్తు చాలా ముఖ్యమైన అంశాలన్నారు.

కాలనీల్లో మౌలిక సదుపాయాలపై డిపిఆర్‌లు సిద్ధం చేయాలన్నారు.మెటీరియల్ టెండర్లను సత్వరం పూర్తి చేసే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లును ఆదేశించారు.ఇళ్ల పట్టాల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.లేఅవుటుల్లోనే వాటిని ఇవ్వాలన్నారు.ఇళ్ల స్థలాలకు సంబంధించి పెండింగ్ కేసులను వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కలెక్టర్లు చూడాలన్నారు.ఎక్కడైతే దురుద్దేశ పూర్వకంగా కేసులు వేసి అడ్డుకున్నారో ఆ కేసులను త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు.పాలనలో పారదర్శకతను ఒక స్థాయికి తీసుకుని వెళ్దామన్నారు.రేషన్ కార్డు 10 రోజుల్లో, పెన్షన్ కార్డు 10రోజుల్లో ఆరోగ్యశ్రీ 20 రోజుల్లో ఇవ్వాలన్నారు.కలెక్టర్లు నిర్ణీత సమయంలోనే దరఖాస్తులను పరిశీలించి వారికి లబ్ది జరిగేలా చూడాలన్నారు.సంతృప్త స్థాయిలో మనం పథకాలు అమలు చేస్తున్నామన్నారు.అర్హులందరికి కూడా తప్పకుండా ఇంటి పట్టారావాలన్నారు. అనర్హులకు ఎవ్వరికీ రాకూడదన్నారు.దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి పెట్టుకున్న నిబంధనలను చూసుకుంటూ నిర్ణీత కాలంలోగా పట్టా ఇవ్వాలన్నారు.ఇది చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమమన్నారు.ఇంతటి బృహత్తర స్థాయిలో చరిత్రలోనే ఎన్నడులేని రీతిలో ఈ కార్యక్రమం జరిగిపోయిందన్నారు.ప్రతి కలెక్టరు పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అక్కచెల్లెమ్మల ముఖాల్లో సంతోషం కనిపిస్తోందన్నారు, ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో ప్రజలు ప్రభుత్వాన్ని,ప్రజా ప్రతినిధులను దీవిస్తున్నారని తెలిపారు. కేసులద్వారా ఆగిపోయిన ప్రాంతాల్లో లబ్దిదారుల మనసులో అలజడి ఉంటుందన్నారు. వారికి భరోసా కల్పించే విధంగా వారి లేఖలు ఇవ్వాలన్నారు.కేసులు పరిష్కారం కాగానే వారికి వెంటనే ఇంటి స్థలాలు ఇస్తామని వారికి చెప్పాలన్నారు. మార్చి 31లోగా గ్రామ సచివాలయాలు, ఆర్బీకెలు, బలక్ మిల్క్ కూలింగ్ యూనిట్లు (బీఎంసీయూ). అంగన్‌వాడీ సెంటర్లు, విలేజీ క్లినిక్కులు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రాధాన్యతా పనులను గుర్తించి అనుకున్న పనులన్ని పూర్తి చేయాలన్నారు. గోదాములు కోల్డుస్టోరేజీలు, డ్రైయింగ్ ప్లాట్‌పాం, కలెక్షన్ సెంటరు, ప్రైమరీప్రాసెసింగ్ ఎక్విప్‌మెంటు, అసేయింగ్ అక్విప్‌మెంట్, ప్రొక్యూర్‌మెంట్ అక్విప్‌మెంట్ తదితర సదుపాయాల కోసం ఈ భూములు కావాలన్నారు.ముఖ్యమంత్రి జగన్ సూచించినట్లుగానే జియో ట్యాగింగ్ చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి జగన్‌కు వివరించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఎక్కడా నిధుల కొరత ఉండకూడదనే అంశంపై సీరియస్ ఫోకస్ పెట్టాలన్నారు.

వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ప్రతి రెండువేల జనభాకు ఒక అంగన్‌వాడీ ఉండాలన్నారు.ప్రతి 1500ల నుంచి అయిదువేల ఇళ్లకు సంబంధించి గ్రంథాలయం అందుబాటులో ఉండాలన్నారు. పట్టణాలు, నగరాల్లో మధ్య తరగతి ప్రజలకు సరసమైన ధరలకు ప్లాట్లు ఇవ్వడం ద్వారా ఏర్పాటు కానున్న కాలనీల్లో కుడా మౌలిక సదుపాయాలు ఎలా ఉండాలనే అంశంపై జగన్ అధికారులకు సిఎం జగన్ అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేసారు.సీఆర్డీయే ప్రాంతంలో పేదల ఇళ్ళ నిర్మాణ పనులు వేగవంతంగా ముందుకు తీసుకెళ్లాలని సిఎం జగన్ అన్నారు.ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన అనంతరం వేగంగా ఇళ్లు నిర్మించడానికి అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందుకు కచ్చితమైన కార్యచరణ ఉండాలన్నారు.

సిఆర్డీఎ ప్రాంతంలో ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమంతో పాటుగా నిర్మించిన టిడ్కో ఇళ్లను పంపిణీ చేయాలని అధికారులను సిఎం జగన్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, పురపాలక, పట్టణాభివృద్ది శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ఏపీఎస్‌హెచ్‌సీఎల్ చైర్మన్ దవులూరి దొరబాబు, టిడ్కోల చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ జి.సాయి ప్రసాద్, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీఎస్ కె.విజయానంద్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, గృహ నిర్మాణశాఖ ప్రత్యేక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్,ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి కెవివి సత్యనారాయణ, సీసీఎల్‌ఏ కార్యదర్శి ఏఎండీ ఇంతియాజ్, టీడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండీ లక్ష్మీషా, మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



కేంద్ర కొత్త న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ గురువారం బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

# 'న్యాయం' నుంచి రిజిజు ఔట్

**న్యూఢిల్లీ, మే 18:** కేంద్ర మంత్రివర్గంలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. కేంద్ర మంత్రుల్లో ఇద్దరి శాఖలను మార్చుతూ మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. న్యాయశాఖ మంత్రిగా ఉన్న కిరణ్ రిజిజును ఆ బాధ్యతల నుంచి తొలగించారు. కేంద్ర సహాయ మంత్రి అర్జున్ రామ్‌మేఘ్వాల్ న్యాయమంత్రిత్వ శాఖ అదనపు బాధ్యతలను అప్పగించారు. ఇక రిజిజుకు భూ విజ్ఞానశాస్త్ర శాఖ బాధ్యతలను అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ నుంచి గురువారం ఓ ప్రకటన వెలువడింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కేంద్ర మంత్రుల శాఖల్లో మార్పులు చేసినట్లు రాష్ట్రపతి భవన్ ఆ ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుతం అర్జున్ మేఘ్వాల్ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రిగా ఉండగా, ఇకపై వీటితోపాటు న్యాయశాఖకు స్వతంత్ర మంత్రిగా వ్యవహరించనున్నారు. కాగా కేబినెట్ హోదా లేకుండా న్యాయశాఖకు స్వతంత్ర మంత్రికి అప్పగించడం ఇటీవలికాలంలో ఇదే తొలిసారి కావడం విశేషం. మరోవైపు ప్రస్తుతం భూవిజ్ఞాన శాస్త్రశాఖ బాధ్యతలను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ చూస్తుండగా, ఇప్పుడు ఆశాఖను కిరణ్ రిజిజుకు అప్పగించారు. జితేంద్ర సింగ్ వద్ద ఇప్పటికే శాస్త్ర, సాంకేతికాభివృద్ధితోపాటు పలు శాఖలున్నాయి. వచ్చేయేడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మార్పులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇక అర్జున్ రామ్ మేఘ్వాల్ రాజస్థాన్ నుంచి ఎంపీగా ఉన్నారు. ఈ యేడాది చివర్లో రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# రేపు లాసెట్ అర్హత పరీక్ష

≫ పరీక్ష జరుగుతుంది. అభ్యర్థులను 15-5-2023నుంచి లా సెట్ వెబ్‌సైట్ ద్వారా హాల్ టిక్కెట్లు పొందుతున్నారు.హాల్ టిక్కెట్ తప్పనిసరిగా టెస్ట్ సెంటర్, ఎగ్జామినేషన్ హాల్ వద్ద చూపించాలి. లేకపోతే ఎగ్జామ్‌కు అనుమతించరు. విద్యార్థులు తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టిక్కెట్‌తోపాటు ఏదైనా గుర్తింపు కార్డు ఒకటి తప్పనిసరిగా తీసుకొని ఎగ్జామ్‌కు రావాలి.ఈ పరీక్షకు మొత్తం 84ఆన్‌లైన్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు హాల్ టికెట్‌లో ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా పాటించాలి. టెస్ట్ సెంటర్‌కు అభ్యర్థులను మధ్యాహ్నం 1.30నుంచి 3.00గంటల వరకు అనుమతిస్తారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. అభ్యర్థులు తప్పనిసరిగా మధ్యాహ్నం 3లోపల పరీక్ష హాలుకు తప్పనిసరిగా రావాలి. అభ్యర్థులు కాలిక్యూలేటర్, మ్యాథ మెటికల్ టేబుల్స్, పేజర్లు,సెల్‌ఫోన్స్,వాచెస్,లాడ్జి స్పెటికల్స్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, ఎటువంటి పేపర్స్ తీసుకురావడం నిషేధించినట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో లా సెట్ 2023 చైర్మన్,ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్,రెక్టార్ పి.వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:18/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 576371
2nd Prize Rs.7000/- 56083
3rd Prize Rs.3500/-
01278 23812 26234 27853 33385
54490 60290 71396 91146 97866
4th Prize Rs.200/-
0754 2006 2252 3941 4168 4760 5769
6062 7872 8994
5th Prize Rs.100/-
1414 3119 5044 6130 6436 6562 7013
8157 8207 8855
6th Prize Rs.50/-
0112 1450 2661 4487 6029 7343 8807
0231 1597 2744 4497 6118 7466 8951
0311 1847 2956 4549 6127 7523 9098
0324 2105 2995 4711 6227 7525 9198
0342 2245 3021 4747 6457 7731 9259
0408 2264 3111 4813 6516 7822 9313
0420 2299 3202 4953 6545 7887 9385
0463 2334 3234 5054 6549 8017 9438
0503 2352 3262 5137 6714 8194 9719
0714 2453 3292 5152 6815 8228 9890
0917 2477 3299 5246 6991 8231
1015 2492 3471 5324 7008 8442
1147 2522 3729 5560 7217 8470
1209 2591 4077 5757 7253 8783
1302 2613 4368 5856 7311 8804

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 223764
2nd Prize Rs.7000/- 25599
3rd Prize Rs.3500/-
02762 19161 23097 34397 42807
45000 53298 55084 89910 92941
4th Prize Rs.200/-
1513 1559 1619 3515 5709 5817 7528
7813 8512 9977
5th Prize Rs.100/-
0117 2625 2732 4431 5193 6216 6653
7624 8193 9798
6th Prize Rs.50/-
0144 1310 3417 4537 5682 7115 8993
0153 1423 3486 4566 5708 7185 9140
0527 1991 3494 4613 5793 7721 9479
0531 2042 3509 4634 6027 7755 9507
0534 2053 3548 4743 6064 7853 9538
0628 2128 3590 4789 6112 8006 9593
0805 2484 3781 4793 6131 8059 9674
0979 2492 3792 5034 6275 8225 9773
1053 2533 3858 5080 6295 8326 9830
1102 2686 3885 5109 6326 8351 9994
1142 3017 3938 5115 6564 8388
1154 3028 3996 5149 6684 8551
1211 3099 4328 5369 6782 8836
1270 3201 4368 5387 6846 8909
1281 3211 4379 5552 7098 8910

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:18/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 184230
2nd Prize Rs.7000/- 18822
3rd Prize Rs.3500/-
04363 06745 34159 35195 35966
39911 47198 62558 76757 98562
4th Prize Rs.200/-
0424 0552 1698 1917 3258 4057 5906
6309 8950 8980
5th Prize Rs.100/-
1907 2489 2899 3032 5927 6832 7039
7342 7626 9372
6th Prize Rs.50/-
0066 1254 2935 4013 6191 7590 9109
0148 1360 2956 4179 6207 7653 9184
0158 1410 3008 4254 6341 7687 9365
0206 1464 3026 4258 6437 7713 9558
0225 1720 3039 4301 6519 7766 9650
0340 1725 3050 4420 6563 8011 9702
0375 1816 3144 4422 6651 8020 9707
0385 1894 3198 5199 6795 8149 9733
0645 2106 3295 5445 6850 8327 9868
0682 2252 3468 5507 6970 8470 9891
0732 2341 3588 5675 7013 8489
0870 2533 3618 5713 7139 8515
1000 2581 3635 5898 7170 8760
1186 2679 3785 5910 7343 8871
1243 2863 3965 6092 7485 8897

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 742726
2nd Prize Rs.7000/- 22070
3rd Prize Rs.3500/-
02121 07766 10364 17084 18000
28015 46067 67829 69919 92329
4th Prize Rs.200/-
4388 6027 6386 6567 6815 7798 9154
9197 9586 9636
5th Prize Rs.100/-
1388 3929 4583 4931 5028 5763 7124
7175 8124 8848
6th Prize Rs.50/-
0087 1292 2730 3840 5607 7435 8937
0207 1624 2752 3878 5776 7530 8990
0481 1631 2992 3957 5874 7904 9002
0487 1724 3016 4207 5988 7946 9125
0489 1942 3182 4302 6078 8033 9184
0503 1963 3187 4318 6104 8064 9327
0757 1992 3315 4458 6148 8070 9347
0978 2099 3355 4580 6278 8118 9441
0987 2128 3455 4607 6425 8196 9560
0998 2137 3494 4673 6522 8236 9938
1024 2179 3508 4773 6625 8284
1054 2335 3727 5044 6631 8473
1189 2393 3769 5218 6728 8647
1195 2533 3805 5319 6746 8759
1259 2595 3831 5372 7072 8773

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:18/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 525918
2nd Prize Rs.7000/- 73365
3rd Prize Rs.3500/-
03737 05440 43610 44105 62759
63249 74615 96564 97366 98960
4th Prize Rs.200/-
0876 1113 1646 2288 3461 5340 5705
5789 7937 8401
5th Prize Rs.100/-
1177 1412 1608 5128 5283 6341 6765
7097 9396 9471
6th Prize Rs.50/-
0135 1712 3270 4539 6539 7346 9007
0247 1716 3484 4691 6556 7475 9033
0319 1764 3569 4716 6653 7647 9092
0501 2097 3624 5021 6720 7843 9479
0504 2111 3634 5104 6831 8027 9649
0523 2309 3764 5569 6869 8152 9778
0693 2338 3853 5765 6977 8154 9784
0884 2443 3914 5768 6984 8454 9870
0959 2556 3952 5984 7026 8492 9877
0963 2636 3953 6067 7071 8618 9930
0992 2815 4062 6184 7088 8623
1241 2999 4147 6234 7122 8846
1477 3096 4165 6328 7133 8902
1589 3111 4183 6379 7190 8930
1699 3225 4232 6460 7210 8992

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 819436
2nd Prize Rs.7000/- 57884
3rd Prize Rs.3500/-
15678 28333 33516 39195 56038
63809 67118 86592 91601 97887
4th Prize Rs.200/-
2996 3059 3116 6774 7412 8053 8375
8703 9238 9648
5th Prize Rs.100/-
1079 1936 3524 4219 5650 6037 8704
9309 9535 9918
6th Prize Rs.50/-
0018 1734 3484 5068 6034 7459 8596
0068 1854 3526 5083 6146 7478 8834
0222 1899 3611 5089 6215 7522 9070
0405 2012 3708 5306 6280 7627 9077
0605 2189 3730 5418 6431 7654 9203
0695 2373 3826 5420 6441 8012 9302
0810 2561 3831 5427 6516 8077 9519
1122 2762 3840 5465 6605 8090 9657
1150 2790 3945 5561 6625 8110 9694
1318 2902 4181 5658 6776 8190 9870
1434 3119 4190 5743 7185 8272
1502 3145 4334 5755 7200 8314
1519 3211 4696 5845 7282 8432
1691 3341 4866 5946 7320 8557
1714 3365 4934 5964 7360 8567

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:18/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 759810
2nd Prize Rs.7000/- 05466
3rd Prize Rs.3500/-
03728 09486 24483 32917 51868
64624 71244 71866 79976 88120
4th Prize Rs.200/-
1439 1514 1905 3040 5048 6244 8412
9178 9435 9527
5th Prize Rs.100/-
1496 2277 2315 2775 5353 5772 6525
8030 8208 9130
6th Prize Rs.50/-
0122 1342 2475 4865 5853 6935 8873
0192 1423 2533 4966 5935 7015 8921
0265 1456 2578 5133 5952 7101 8944
0304 1482 2796 5201 5974 7371 8977
0354 1649 2834 5209 6140 7529 9124
0418 1735 3024 5255 6161 7752 9184
0460 1758 3208 5343 6231 7816 9428
0589 1811 3586 5348 6280 7861 9467
0644 1836 3641 5355 6343 7885 9891
0713 2072 3853 5434 6354 8140 9946
0761 2268 4436 5523 6549 8270
1078 2313 4525 5530 6550 8449
1150 2360 4611 5556 6803 8456
1190 2363 4623 5748 6821 8645
1269 2386 4841 5797 6892 8766

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 839295
2nd Prize Rs.7000/- 96765
3rd Prize Rs.3500/-
08546 22265 25169 37456 38955
40851 48819 68650 70594 85064
4th Prize Rs.200/-
0230 0751 0836 2006 3344 3590 5286
5619 7319 9931
5th Prize Rs.100/-
1292 1919 2636 4684 5459 6077 6404
6507 6857 7052
6th Prize Rs.50/-
0116 1746 2696 3883 5615 6901 9044
0366 1763 2775 3965 5712 6906 9379
0370 1829 2845 4319 5733 7393 9443
0386 1839 2989 4330 6025 7424 9470
0434 1881 2998 4344 6108 7460 9492
0465 1973 3026 4400 6275 7509 9571
0557 2051 3162 4517 6303 7523 9607
0631 2111 3226 4527 6336 7552 9714
0711 2138 3304 4565 6474 7627 9861
0900 2214 3327 4635 6498 7700 9992
1071 2228 3393 4671 6525 7729
1151 2238 3426 4965 6656 7967
1427 2496 3574 4989 6674 8233
1508 2634 3704 5164 6764 8726
1730 2640 3713 5492 6781 8895

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:18/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 153532
2nd Prize Rs.7000/- 42418
3rd Prize Rs.3500/-
21798 21869 38443 65022 69015
70809 71322 83403 84540 92208
4th Prize Rs.200/-
1677 2189 2460 2565 5415 6121 7164
7986 8254 8461
5th Prize Rs.100/-
0406 0572 1345 2370 2506 2842 4905
5103 6479 8860
6th Prize Rs.50/-
0220 1572 2683 4708 6348 8467 9310
0313 1831 2846 4809 6516 8495 9329
0534 1844 3309 4831 6549 8589 9376
0583 1877 3384 5159 6973 8646 9458
0611 1883 3659 5183 7175 8668 9610
0695 1996 3665 5242 7754 8779 9615
0747 2067 3866 5336 7877 8791 9771
1077 2077 3900 5355 7882 8793 9785
1133 2288 4210 5508 8056 8811 9900
1205 2352 4241 5536 8147 9036 9985
1221 2440 4280 5562 8165 9189
1241 2564 4373 5641 8209 9212
1370 2649 4374 5751 8213 9217
1390 2668 4538 5784 8339 9248
1519 2674 4585 6280 8452 9305

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 647451
2nd Prize Rs.7000/- 67194
3rd Prize Rs.3500/-
15463 20821 31698 38042 48888
50786 52609 73662 82378 96030
4th Prize Rs.200/-
0706 2767 4913 6032 6128 6848 7153
7482 8429 9403
5th Prize Rs.100/-
0543 1963 2163 4744 5764 7195 7410
7412 7965 8708
6th Prize Rs.50/-
0217 1728 3733 5236 6863 7705 9152
0310 2008 3837 5323 6956 7778 9406
0331 2219 3958 5342 6971 7780 9445
0413 2356 4024 5450 6980 7886 9518
0568 2586 4253 5496 7005 7993 9528
0658 2684 4294 5711 7025 8064 9648
0808 2809 4311 5792 7055 8404 9852
0913 2839 4412 6167 7132 8434 9909
0930 2865 4439 6200 7140 8469 9917
1115 3091 4455 6671 7252 8643 9972
1130 3163 4672 6733 7312 8674
1178 3305 4698 6748 7359 8681
1198 3327 5046 6750 7369 8899
1658 3537 5127 6751 7378 8962
1704 3706 5152 6765 7493 8974

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:18/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 417920
2nd Prize Rs.7000/- 63837
3rd Prize Rs.3500/-
17449 17719 28239 39332 41985
52968 63511 74637 85844 96363
4th Prize Rs.200/-
0160 1533 1864 4087 4446 4679 5149
7552 7641 8715
5th Prize Rs.100/-
4461 4786 6352 6455 8726 8774 8837
9016 9223 9659
6th Prize Rs.50/-
0418 2212 3950 5422 6843 7617 8751
0449 2558 4105 5466 6870 7726 9070
0730 2612 4116 5604 6984 7777 9199
0759 2856 4332 5622 6985 7854 9202
0818 2891 4395 5806 7073 7883 9261
0903 3097 4539 5893 7107 8022 9450
0918 3152 4562 6008 7235 8026 9481
1010 3165 4620 6087 7258 8076 9674
1095 3255 4866 6149 7306 8097 9773
1102 3445 4961 6305 7310 8166 9978
1156 3566 5253 6317 7337 8167
1187 3691 5308 6351 7356 8203
1412 3719 5320 6544 7386 8273
1661 3884 5354 6557 7409 8288
2052 3946 5362 6687 7411 8732

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 984638
2nd Prize Rs.7000/- 62118
3rd Prize Rs.3500/-
16713 27485 38339 49392 51320
62494 73803 84429 84834 95479
4th Prize Rs.200/-
0081 1585 1666 2164 3215 3606 5126
7174 7245 8734
5th Prize Rs.100/-
1181 2298 2652 3202 3217 5490 7462
9128 9346 9376
6th Prize Rs.50/-
0320 1783 2722 3968 5762 6962 8367
0463 1793 2820 4050 5822 7206 8699
0628 1874 3021 4600 5848 7388 8747
0674 1878 3049 4966 5867 7395 8941
0731 1887 3122 5181 6116 7571 9218
0764 1924 3310 5215 6231 7650 9252
0765 1941 3328 5337 6312 7740 9350
0826 1944 3425 5364 6331 7792 9728
0940 2011 3450 5428 6405 7856 9774
0958 2047 3594 5478 6411 8035 9865
1169 2228 3759 5519 6474 8076
1235 2427 3772 5583 6582 8083
1249 2429 3777 5607 6710 8267
1257 2488 3783 5680 6756 8300
1492 2504 3932 5751 6793 8342

# జల్లికట్టుపై నిషేధం లేదు..

## స్పష్టం చేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, మే 18:** తమిళనాడులో నిర్వహించే జల్లికట్టుపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో జల్లికట్టును అనుమతించే తమిళనాడు ప్రభుత్వ చట్టాన్ని రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. జల్లికట్టు తమిళనాడు సాంస్కృతిక వారసత్వంలో భాగమని శాసనసభ ప్రకటించినప్పుడు, న్యాయవ్యవస్థ అందుకు భిన్నమైన అభిప్రాయాన్ని తెలపదని వ్యాఖ్యానించింది. ఇది క్రీడ సాంస్కృతిక వారసత్వంలో భాగమని, సాంప్రదాయక క్రీడా కాదని చెప్పడానికి ఎలాంటి రుజువు లేదని ధర్మాసనం పేర్కొంది. ఈక్రమంలో జల్లికట్టు పోటీలపై ఎలాంటి నిషేధంలేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. జంతువులతో కూడిన క్రీడలను అనుమతించేందుకు మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు రూపొందించిన ఇలాంటి చట్టాలను అత్యున్నత న్యాయస్థానం కూడా సమర్థించింది. ఈ సవరణల రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కొట్టివేసింది.

తమిళనాడులో పొంగల్ పండుగ సమయంలో ఈ జల్లికట్టు ఆటను నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. అయితే ఈ క్రీడపై గతంలో తీవ్ర వ్యతిరేకత రావడంతో 2014లో సుప్రీంకోర్టు జల్లికట్టుపై నిషేధం విధించింది. ఈ క్రీడ జంతువులపై హింస నివారణ చట్టాన్ని ఉల్లంఘించడమేనని అప్పట్లో కోర్టు పేర్కొంది. అయితే ఈ నిషేధాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాట పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి. ఈ క్రమంలోనే జల్లికట్టును ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాల్టీ టు యానిమల్స్ చట్టం నుంచి తొలగిస్తూ 2016లో కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది.

కాగా 2017లో జల్లికట్టును అనుమతిస్తూ చట్టం తమిళనాడు ప్రభుత్వం చట్టం చేసిన విషయం విదితమే. అయితే ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై గతేడాది విచారణ జరిపిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం, జల్లికట్టులో హింస ఉంటుందని, అంత మాత్రానా దాన్ని నెత్తుటి క్రీడ అనలేమని పేర్కొంది. అనంతరం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా సర్వోన్నత న్యాయస్థానం దీనిపై తీర్పు వెలువరించింది. జల్లికట్టుపై తమిళనాడు చేసిన చట్టాన్ని రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది.

# సైకో పాలనకు చరమగీతం!

## వైఎస్సార్సీ ఆగడాలపై చంద్రబాబు ధ్వజం



గురువారం ఎస్.కోట నియోజకవర్గంలో రోడ్‌షోలో పాల్గొన్న చంద్రబాబు

**విజయనగరం, మే18 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో సైకో పాలనకు చమరగీతం పాడే సమయం ఆసన్నమైందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఎస్.కోట నియోజకవర్గంలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన రోడ్డు షోల్లో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధోగతిపాలు చేసారని విమర్శించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ముఖ్యమంత్రి సైకో మాదిరిగా తయారయ్యారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం ఆగడాలపై ధ్వజమెత్తిన చంద్రబాబు వైఎస్సార్సీ పాలనలో ప్రతీ గ్రామంలోనూ సైకోలను తయారు చేసారని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో నాలుగేళ్ల జగన్ పాలనలో అన్నీ బాదుడే బాదుడు అని, రాష్ట్రంలో నిత్యవసర సరుకులను విపరీతంగా పెరగడానికి కేంద్రమే కారణమని ముఖ్యమంత్రి తప్పుడు మాటలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెట్రోల్ ధరలు పెరిగాయని, ఇంటి పన్నులు విపరీతంగా పెంచారని ఆరోపించారు.

జగన్ పాలన పట్ల అందరిలో అభద్రతా భావం నెలకొందని, ఈ ప్రభుత్వానికి అంతిమ గడియలు దగ్గరపడ్డాయని తీవ్రస్థాయిలో విమర్శించారు. జగన్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఇంటికి పంపకపోతే రాష్ట్రంలో మరింత అదోగతిపాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు పి.అశోక్ గజపతిరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, మాజీ ఎమ్మెల్యేలు కోళ్ల లలితకుమారి, మీసాల గీత, కె.ఎ.నాయుడు, బొబ్బిలి చిరంజీవులు, ఆర్.పి.భంజ్‌దేవ్, కోండ్రు మురళి, కిడారి శ్రవణ కుమార్‌తో పాటు జిల్లా పార్టీ నాయకులు కరణం శివరామకృష్ణ, ఐవిపి రాజు, టిడిని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.బి.ఎ.రాంప్రసాద్, అధిక సంఖ్యలో పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

19-5-2023 శుక్రవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక

అమావాస్య రా.08-31; భరణి ఉ.07-06

వర్జ్యం రా.07-17 ల 08-54

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. శ్రమ అధికం.

**వృషభం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. విశేష వార్తలు తెలుస్తాయి.

**మిథునం:** శుభకార్యాలకు అనుకూలం. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** అధికారుల వత్తిడి ఉంటుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**సింహం:** శుభ వార్తలు వింటారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కన్య:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**తుల:** వాహన యోగం. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** చోర భయం పొంచి వుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**ధనుస్సు:** స్వల్ప ధన లాభ సూచన. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.


**కుంభం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వ్యాపారులకు లాభం.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 29న శ్రీహరికోట నుంచి కొత్త నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగం

## స్వదేశీ మార్గదర్శి వ్యవస్థ రక్షణ రంగాలకు ఎంతో మేలు



అంతరిక్షం నుంచి నావిగేషన్ ఉపగ్రహాల పనితీరు

**శ్రీహరికోట (తడ), మే 18 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ పక్కా స్వదేశీ పరిజ్ఞానంతో నావిగేషన్ వ్యవస్థను అభివృద్ధి చేసుకుంటోంది. సమస్త భారతదేశం మరియు దేశ సరిహద్దుకు ఆవల వైపు 1500 కిలోమీటర్ల దాకా నావిక్ కవరేజి ఉండేవిధంగా నావిగేషన్ ఉపగ్రహాలను ప్రయోగించింది. ఇప్పటికి ఏడు ఉపగ్రహాల సమూహంతో భారత నావిగేషన్ వ్యవస్థ పటిష్టమైంది. అయితే ఈ సమూహంలో ఐఆర్ఎన్ఎస్ఎస్-1జి ఉపగ్రహ సేవలు నిలిచిపోయాయి. ఈ పాత నావిగేషన్ ఉపగ్రహం స్థానంలో కొత్త నావిగేషన్ ఉపగ్రహాన్ని ఈ నెల 29న శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. ఎన్విఎస్-01 పేరుతో ఈనావిగేషన్ శాటిలైట్‌ను ఇస్రో రూపొందించింది. ఎన్విఎస్-01 ఐఆర్ఎన్ఎస్ఎస్-1జి ఉపగ్రహం స్థానంలో పనిచేస్తుందని ఇప్పటికే ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. అధునాతన సాంకేతిక మరియు సామర్థ్యాలను కలిగి ఉన్న ఈ కొత్త ఉపగ్రహం అంతరిక్షంలోని కక్ష్యకు చేరితే 12 సంవత్సరాల పాటు పనిచేసేలా దీన్ని రూపొందించారు. ఇప్పటికే భారత్ ఐఆర్ఎన్ఎస్ఎస్-1ఎ, 1బి, 1సి, 1డి, 1ఇ మరియు 1ఎఫ్ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి ఉంది. ప్రస్తుతం ఈ ఏడో ఉపగ్రహం ఈ సమూహంలో చేరి దేశానికి దిక్సూచి సేవలను అందించనుంది.

**విదేశీ ఉపగ్రహ వ్యవస్థలపై ఆధారపడకుండా...**

నావిగేషన్ సేవ అవసరాల కోసం ప్రత్యేకించి వ్యూహాత్మక రంగాల కోసం విదేశీ ఉపగ్రహ వ్యవస్థలపై ఆధారపడకుండా ఈ నావిక్ స్వదేశీ వ్యవస్థ రూపొందించబడింది. అమెరికన్ జిపిఎస్, రష్యన్ గ్లావ్‌నాస్, యూరోప్ గెలిలియో, చైనా బీడౌ వంటి ఇతర గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టం (జిఎన్ఎస్ఎస్) సిగ్నల్‌లతో నావిక్ ఎస్‌పిఎస్ సిగ్నల్స్ పరస్పరం పనిచేసే అవకాశంఉంది.

అయితే జిపిఎస్ వంటి వ్యవస్థలపై ఆధారపడటం ఎల్లప్పుడూ నమ్మదగినది కాదని భారత శాస్త్రవేత్తలు గుర్తించారు. వారి వారి వ్యవస్థలు ఆయా దేశాల రక్షణ ఏజెన్సీలచే నిర్వహించబడుతున్న కారణంగా కీలక సమయంలో మన దేశ రక్షణ వ్యవస్థకు కొన్ని దేశాల ఆంక్షలవల్ల సేవలు నిలిచిపోతున్నాయి. ప్రత్యేకించి యుద్ధ సమయంలో జరిగిన వివిధ కారణాల వల్ల నావిగేషన్ సేవలు లేదా వాటి డేటా భారతదేశానికి అందే అవకాశం లేదని కూడా అంటున్నారు. రక్షణ రంగ పటిష్టత కోసం స్వదేశీ నావిగేషన్ ఆధారిత సేవలను అభివృద్ధి చేయడంలో నిమగ్నమై ఉన్నారు. దేశీయ పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం తన మంత్రిత్వ శాఖలను కూడా ప్రోత్సహించాలని అనుకుంటోంది. ఈ తరుణంలో ఈనెల 29న జిఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ ద్వారా శ్రీహరి కోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి కొత్త నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగం జరుగుతోంది.

2016న ప్రయోగించిన ఉపగ్రహం స్థానంలో ప్రస్తుత ఉపగ్రహం పనిచేసేలా తయారు చేయడంతో ఈ ఉపగ్రహ ప్రయోగ విజయం దేశ ప్రజలకు, ముఖ్యంగా నావిగేషన్ మరియు సమయ అవసరాలను తీర్చడానికి అత్యవసరంగా ఉంది. ఇదిలావుంటే ఈ ఏడు ఉపగ్రహాల సమూహం అహర్నిశలు పనిచేసే గ్రౌండ్‌స్టేషన్ల నెట్‌వర్క్‌తో నావిక వ్యవస్థ రూపొందించ బడింది. ఈ సమూహంలోని మూడు ఉపగ్రహాలు భూస్థిర కక్ష్యలోనూ, మరో నాలుగు ఉపగ్రహాలు వంపు తిరిగిన జియోసింక్రనస్ కక్ష్యలోఉండి దేశానికి సేవలు అందించనున్నాయి.



## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి,మే 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో ఈనెల 20వతేదీ నుండి 25వరకు బంగారుతాపడం విమానగోపురం మహాసంప్రోక్షణ జరగనున్న విషయం విదితమే. మహాసంప్రోక్షణ ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఇందులో భాగంగా గోవిందరాజస్వామి సన్నిధితో బాటు ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయాలకు, పూజాసామాగ్రి, గోడలు నీటితో శుద్ధిచేశారు. అనంతరం నామకోపు, గంధంపొడి, శ్రీచూర్ణం. కస్తూరి పసుపు, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిని పవిత్రజలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. తిరుపతికి చెందిన మణి ఆలయానికి పరదాలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఒ రవికుమార్, ప్రధాన అర్చకుడు శ్రీనివాసదీక్షితులు,సూపరింటెండెంట్ మోహన్‌రావు, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయులు, అర్చకులు పాల్గొన్నారు.



### శిలాతోరణం దాకా
## భక్తుల క్యూలైన్లు
### సర్వదర్శనానికి 30గంటలు

**తిరుమల, మే 18ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు..ఆపై వారాంతం కలసి రావడంతో గురువారం ఉదయానికి తిరుమలలో సామాన్యభక్తుల అదనపు క్యూలైన్లు ఆలయానికి మూడుకిలోమీటర్ల దూరం వరకు చేరాయి. క్యూలైన్లలో భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు సత్వరం అందలేకపోవడంతో వృద్ధులు, పిల్లలు, షుగర్‌వ్యాధి రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గురువారం ఉదయం 7గంటలకు ఈ వెలుపల క్యూలైన్‌లోకి చేరిన భక్తులకు ఉదయం 11.30గంటల వరకు కూడా అల్పాహారం, అన్నప్రసాదాలు అందలేకపోవడంతో భక్తులు అసహనం వ్యక్తం చేశారు. వేసవిసెలవులతో కలియుగవైకుంఠం తిరుమల కొండ లక్షలాదిమంది భక్తులతో కిటకిటలాడుతోంది. ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులుపోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వద్దకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఆరేడుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసిమధ్యాహ్నం నుంచి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా మజ్జిగ, పాలు, అన్నప్రసాదాలు సేవలందిస్తున్నారు.

### ముగిసిన హనుమత్ జయంతి వేడుకలు

**తిరుమల,మే 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల పుణ్యక్షేత్రంపై మరోదివ్యక్షేత్రమైన అంజనాద్రిలో హనుమత్‌జయంతి వేడుకల ముగింపులో అక్కడ వెలసిన బాల ఆంజనేయ స్వామికి భక్తితో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ ఉత్సవాల్లో చివరిరోజు తిరుమల ఆకాశగంగలోని అంజనాదేవి, బాల ఆంజనేయస్వామికి రెండవ ఏడాది పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం బాల ఆంజనేయునికి, అంజనాదేవికి విశేష అభిషేకం చేశారు.

# వివేకా హత్య కేసులో సిబిఐకి ఎటువంటి వాంగ్మూలం ఇవ్వలేదు

## సిఎం ముఖ్య సలహాదారు అజయ్‌కల్లం





**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ వివేకానందరెడ్డి కేసులో సిబిఐ తన వాంగ్మూలం తీసుకుందంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు అజయ్ కల్లం వ్యాఖ్యానించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సిబిఐ అధికారులు తన వద్దకు వచ్చి వివేకానంద హత్య కేసులో విచారించి, వాంగ్మూలం నమోదు చేసారంటూ కొన్ని సామాజిక మాధ్యమాలు, మీడియాలోవచ్చినకథనాలు ప్రచారం చేయడం పూర్తి అవాస్తవమన్నారు. ఊహాజనీతంగా ప్రచారంలోకి తీసుకుని వచ్చిన విషయాన్ని సిబిఐ ఖండించాలన్నారు. సిబిఐకి చెందిన ఒక ఎస్పీ ఇటీవల తన ఇంటికి వచ్చారన్నారు,.ఆయన ఇంటికి వచ్చే ముందు తనకు మెసేజ్‌చేసారన్నారు. వైఎస్ వివేకా హత్య కేసుకు సంబంధించి ఐదు నిమిషాలు పిచ్చాపాటి (చిట్‌చాట్) చేయాలని వస్తున్నట్లు అందులో ఆయన తెలిపారన్నారు. ఆయనను తమ ఇంట్లోకి ఆహ్వానించి, కాఫీ తాగుతూ మాట్లాడుకున్నామన్నారు. వివేకా మరణం జరిగిన రోజున సిఎం జగన్‌తో తాము సమావేశమయ్యామన్నారు.. "ఆ రోజు మీటింగ్‌కు నలుగురం హాజరయామన్నారు. దాదాపు గంట,గంటన్నరో నాకు సరిగా గుర్తులేదు, కొంత సమయం గడిచాక, వైఎస్ వివేకా ఈజ్ నో మోర్" అని సిఎం జగన్ ఎంతో బాధతో చెప్పారన్నారు. అదే విషయం సిబిఐ ఎస్పీకి తెలిపామన్నారు. సిఎం చెప్పిన సమాచారంతో తామంతా షాక్ అయ్యామన్నారు. అక్కడ నుంచి బాధతో వచ్చేసామన్నారు. అయితే వివేకా ఎలా చనిపోయాడు, కారణమేంటి,గుండెపోటా,మరొకటా అని సిబిఐ ఎస్పీ తనను అడగలేదన్నారు. తాను చెప్పలేదన్నారు. చిట్‌చాట్‌గా మాట్లాడే అంశాలను ఎవిడెన్స్‌గా పరిగణించరన్నారు. వాటికి ఆధారం ఉండదని వివరించారు. ఇలాంటి సంభాషణల ద్వారా ఏదైనా ఆధారం దొరకవచ్చనే ఉద్దేశంతోనే అధికారులు కలుస్తారని అజయ్ కల్లం చెప్పారన్నారు. సిబిఐ ఎస్పీతో తానుచేసిన చిట్‌చాట్‌ను ఓ మీడియా సంస్థ వాంగ్మూలం ఇచ్చారని ప్రచురించిందన్నారు. అదంతా ఊహాజనితమేనన్నారు. నిజానికి సిబిఐ అధికారితో మాట్లాడిన విషయం తప భార్యకే చెప్పలేదన్నారు. ఆ మీడియా కథనం ప్రచురించడంతో బయటకు వెల్లడించాల్సి వచ్చిందన్నారు. విశ్వసనీయ సమాచారమంటూ రాసే కథనాలపై సిబిఐ ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అజయ్ కల్లం చెప్పారు. ఇటువంటి రాతల వల్ల సిబిఐ క్రెడిబిలిటి పోతుందన్నారు. ఏ విచారణ సంస్థ అయినా సరే తాను సేకరించిన సమాచా రంగాని, తీసుకున్న వాంగ్మూలంపైగాని, విచారణలో బయటపడ్డ వివరాలుగాని కోర్టులకు తప్ప బయటకు వెల్లడించకూడదన్నారు.

# టిడిపి-జనసేనతో పొత్తు

## సిపిఐ రామకృష్ణ వెల్లడి

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-జనసేనతో పొత్తుపెట్టుకుని ముందుకు వెళ్లే దిశలో ఆలోచన చేస్తున్నామని సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి, మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ స్పష్టం చేసారు. జనసేన పవన్ కల్యాణ్‌తో బిజెపితో పొత్తు వద్దని నచ్చచెబుతామన్నారు. సిపిఐ రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ బిజెపితో పొత్తు పెట్టుకుని వెళ్తాడా? టిడిపితో కలిసి వెళ్తాడా ?తెలియవలసి వుందన్నారు. పవన్ బిజెపిని దూరం పెడితే, టిడిపి, జనసేనతో కలిసి తాము పొత్తులో ముందుకు వెళ్తామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతమైతే టిడిపి- జనసేన పార్టీలతో తాము కలిసి పనిచేస్తున్నామన్నారు. 2024 ఎన్నికల్లో తాము పొత్తులతో పనిచేస్తామన్నారు. బిజెపితో కలిసి పోటీ చేయవద్దని జనసేనతో తెల్చి చెబుతామన్నారు. గతంలో పాచిపోయిన లడ్డూలు, మంచి లడ్డూలు ఎలా అయ్యాయో చెప్పాలని పవన్ కల్యాణ్‌ను నిలదీస్తామన్నారు. పోలీసుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడేలా జీవో నెంబరు1 ఉందన్నారు. విజ్ఞత లేకుండా మరల జీవో ఇస్తామనడం పోలీసు రాజ్యం నడపాలనా? పోలీసు రాజ్యం నడపడానికి సిఎం అవసరమా? అన్నారు. పోలీసు రాజ్యం నడపాలంటే డిజిపిని సిఎం సీట్లో కూర్చోపెట్టాలన్నారు. కొత్త జీవోతెస్తే మేం ప్రత్యక్ష ఆందోళనకు సమాయత్తం అవుతామన్నారు.

ఇళ్ల స్థలాలు అంశం కంటే ముందు అమరావతి రాజధాని ఉందా లేదా చెప్పాలన్నారు. రాజధాని విశాఖపట్టణమా? అమరావతా? స్పష్టమైప ప్రకటన ఇవ్వాలన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలుగా సెంటు భూమి ఇస్తే ఏమీ సరిపోతుందన్నారు. ఇందిరాగాంధీ హయంలో అయదు సెంట్లు ఇచ్చారన్నారు. ఇప్పుడు సెంటు భూమి ఏం చేసుకోవాలన్నారు. కనీసం రెండు, మూడు సెంట్లు భూమి ఇవ్వాలన్నారు. ఇసుక, సిమెంట్ ఉచితంగా ఇచ్చి, ఒక్కొక్కరికి రూ.5లక్షలు ఇవ్వాలని కోరారు. సిఎం జగన్ పేదలను బిక్షగాళ్లగా చూస్తున్నారన్నారు. ఆయన పేదల పట్ల ప్రేమ లేదన్నారు. సంక్షేమ కార్యక్రమాలు పేదలకు సరిగ్గా అందటం లేదన్నారు.

# గురువుకు హోమాలు: అభిషేకాలు

## వేసవి సెలవులతో ఆలయం రద్దీ



**శ్రీకాళహస్తి,మే 18 ప్రభాతవార్త:** కర్ణాటక ఎన్నికలు పూర్తి అయి ఫలితాలు వెలువడటంతో ఆ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకులు ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనానికి పరుగులు తీస్తున్నారు. ఇక వేసవి సెలవులతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తెలుగు రాష్ట్రాల్లో పదవతరగతి, ఇంటర్ ఫలితాలు వెలువడటంతో భక్తి భావంతో వాయు లింగేశ్వరుని దర్శనానికి పరుగులు తీస్తున్నారు. దాంతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది.

**ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి . .**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రధాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:**

ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాజిల్లుతున్నారు. ఈ ఆలయంవద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయ దారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణా మూర్తి ఆలయంవద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, సూపరింటెండెంట్ నాగభూషణం ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

# తిరుమలలో భారీ వర్షం



**తిరుమల,మే 19 ప్రభాతవార్తప్రతినిధి:** అల్పపీడనం ప్రభావం, వాతావరణంలో మార్పులతో గురువారం మధ్యాహ్నం తిరుమలలోభారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీచి మధ్యాహ్నానికి వర్షం రూపంలో వేసవి వేడినుంచి ఉపశమనం కలిగించింది. ఉష్ణోగ్రత 40డిగ్రీలుతో ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు వారాలుగా తిరుమలలోనూ ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నాయి. ఈ సమయంలో వరుణదేవుడు పలకరింపుతో వచ్చాడు. గురువారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. తిరుమల వీధుల్లో వర్షపునీరు ప్రవహించింది. కాటేజీల ప్రాంతాల్లో, ఆలయ ముందు భాగంలో భారీ వర్షానికి నీటిమయంగా మారాయి.

ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరి అయిన భక్తులు సేద తీరారు. వానకు తడిసినా తిరుమలలో ఎండ నుంచి ఉపశమనం కలిగిందని ఆనందంతో వర్షంలోనూ తడుస్తూ కనిపించారు. సాయంత్రం కూడా చిరుజల్లులు పడుతూనే ఉన్నాయి. గురువారం ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి ఆలయం ప్రాంతం, పరిసరాలు జలమయంగా మారాయి. చలిగాలులు వీస్తున్నాయి.

# పోలవరం నిర్వాసితుల సమస్యలపై సిపిఎం మహాపాదయాత్రకు శ్రీకారం

### జూన్ 20న భద్రాచలం నుంచి ప్రారంభం
### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్





మీడియాతో మాట్లాడుతున్న శ్రీనివాస్

**చింతూరు మే 18 ప్రభాతవార్త :** పోలవరం నిర్వాశితులకు న్యాయం జరిగేలా జూన్ 20 నుంచి సిపిఎం మహాపాదయాత్ర ప్రారంభిస్తున్నట్టు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం చింతూరులో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ముంపు మండలాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, పునరావాసం ఊసేలేదని, కేంద్రం పోలవరం ముంపు మండలాల ప్రజలను ముంచటానికే చూస్తుందని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్ పోలవరం ముంపు మండలాల ప్రజలకు ఇచ్చిన మాటలు నీటిమీద రాతలుగానే మిగిలినాయి తప్ప ఒరిగింది ఏమిలేదని ఆయన అన్నారు. పోలవరం నిర్వాశితుల సమస్యలపై జూన్, జూలై నెలల్లో ఆందోళన తీవ్రతరం చేసి రాజధాని వరకు మహాపాదయాత్ర నిర్వహిస్తామని ఆయన అన్నారు. గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేస్తామని, రాష్ట్ర ప్రజల దృష్టి పోలవరం నిర్వాశితుల వైపు మళ్లేలా చేస్తామని, నష్టపరిహారం ఇవ్వకుండా సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని, అవి కూడా తూతూమంత్రంగానే జరుగుతున్నాయని, జూన్ 15 నాటికే వరద నివారణ చర్యలు చేట్టి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని గత ఏడాదిలా చేస్తే ఈ సారి ఆందోళన చేపడుతామని అన్నారు. ఉపాధిహామి దొడ్డిదారిన ఆపవేయటానికి కేంద్రం చూస్తుందని, గతంలోలా కాకుండా ఇప్పుడు రెండుపూటల పనిచేపిస్తూ వేతనాలు తగ్గించారని, చెల్లింపులు కూడా సరిగా లేవని, ఉపాధి హామి పని జరిగేచోట సౌకర్యాలు కల్పించాలని వాటి ఊసేలేదని ఆయన విమర్శించారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాల్సింది పోయి, ఉన్న భూములను ఆదాని, అంబానికిలకు కట్టబెట్టె ప్రయత్నం జరుగుతుందని ఆయన అన్నారు.

# స్పీడ్ అందుకున్న వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్ ఉత్పత్తులు

## జాతీయ స్థాయిలో విజయవంతమైన ప్రయోగం





రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్ స్టాల్

**గుంతకల్లు రైల్వే, మే 18 ప్రభాతవార్త:** స్వదేశీ స్వర కళాకారులు.. తమ స్వీయ స్వర ప్రావిణ్యంతో రూపొందించిన వాటిని సువిశాల భారతావనిలోని రాష్ట్రాల్లో.. ప్రాంతాల్లో తమ దైనందిన కార్యక్రమాలను ఓ పక్క చూసుకుంటూనే.. మరో పక్క జీవన పోరాటం సాగిస్తున్న నిత్య శ్రామికుల శ్రమను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం గత 2022-23 ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్‌లో ప్రకటించిన, 25/03/2022 నుంచి జాతీయ స్థాయిలో దేశ వ్యాప్తంగా వన్ స్టేషన్-వన్ ప్రోడక్ట్ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తోంది. హస్తకళా, వస్త్ర చేనేత, సంప్రదాయ వస్త్రాలతోపాటు ఇటీవల కాలంలో ప్రనజలు తమ తమ ఆరోగ్యంపట్ల కనబరుస్తున్న ప్రత్యేక శ్రద్ధను దృష్టిలో ఉంచుకుని వ్యాధి నిరోధక శక్తి పెంపొందించే తృణ ధాన్యాలు, సిరి ధాన్యాలు, చిరుధాన్యాల వ్యాపారాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో రైల్వే శాఖ తాజాగా రైల్వే స్టేషన్లలో వన్‌స్టేషన్-వన్‌ప్రోడక్ట్‌ల వ్యాపార సంస్థను పెంపొందించిన ఈ నూతన విధానంపై ప్రయాణికుల నుంచి సానుకూల స్పందన లభించడంతో ఈ విధానం వేగం పుంజుకుంది.

**స్పీడ్ అందుకున్న వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్ ఉత్పత్తులు :**

దక్షిణ మధ్య రైల్వేలో, వన్‌స్టేషన్ వన్‌ప్రోడక్ట్ కాన్సెప్ట్‌ను మొదట ఆరు రైల్వే స్టేషన్లలో 30 రోజులకుగాను ప్రవేశపెట్టారు. చివరికి, అద్భుతమైన స్పందన లభించడంతో, పైలెట్ ప్రాజెక్ట్ కింద జోన్‌లోని డెబ్బై రైల్వే స్టేషన్‌లలో అవుట్‌లెట్‌లు విస్తరించాయి. ప్రస్తుతం, దక్షిణ మధ్య రైల్వే అంతటా ఉన్న 72 రైల్వే స్టేషన్లు, 4 రాష్ట్రాలలో అంటే దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకలో స్థానిక ఉత్పత్తులకు అధిక ఆదరణ అందించే వన్ స్టేషన్ వన్‌ప్రోడక్ట్ యొక్క 77 అవుట్‌లెట్‌లతో కవర్ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, నెల్లూరు, రాజమండ్రి, ఏలూరు, ఒంగోలు, గుడివాడ మొదలైన వాటితో సహా ముప్పై-ఐదు రైల్వే స్టేషన్లు, ఒక స్టేషన్‌లో ఒక ఉత్పత్తి యొక్క 37 స్టాల్స్‌తో కవర్ చేయడం జరిగింది. తద్వారా స్థానిక చేతి వృత్తుల వారి జీవనోపాధి, సంక్షేమానికి ప్రధాన ప్రోత్సాహం లభిస్తోంది. కొన్ని ఉత్పత్తులలో సాంప్రదాయ కలంకారి చీరలు వంటి స్థానిక నేత కార్మికుల చేనేతలు ఉన్నాయి. జనపనార ఉత్పత్తులు, అనుకరణ ఆభరణాలు, చెక్క హస్త కళలు, గిరిజన ఉత్పత్తులు, ఊరగాయలు, మసాలా పొడులు, పాపడాలు వంటి స్థానిక వంటకాలు, షెల్ పెయింటింగ్స్, రైస్ ఆర్ట్ మొదలైనవి. ఆంధ్రప్రదేశ్‌లో చేతితో పెయింట్ చేయబడిన పత్తి వస్త్రాకు ప్రసిద్ధి చెందింది. దీనిని కలంకారి అని పిలుస్తారు. కలంకరి కళలో రెండు విలక్షణమైన శైలులు ఉన్నాయి. అవి శ్రీకాళహస్తి, శైలి, మచిలీపట్నం శైలి. ఈ కలంకారి ముద్రణల ఇతివృత్తం చాలా వరకు పౌరాణికమైన, ప్రక్రియలో పదిహేను దశలు ఉంటాయి. కలంకారి చీరలు, చేనేత వస్త్రాల కోసం ఎనిమిది అవుట్‌లెట్‌లు అంకితం చేయబడ్డాయి. ఇది స్థానిక నేత కార్మికులు చిల్లర వ్యాపారుల ఇబ్బందికి బదులు ప్రజలకు నేరుగా తమ ఉత్పత్తులను విక్రయించడానికి అనుమతిస్తుంది. ఈ అవుట్‌లెట్‌లు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి రైల్వే స్టేషన్‌లకు వచ్చే ప్రయాణికులలో అలంకారి కళను మరింత ప్రాచుర్యం పొందేందుకు సహాయపడుతాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుసంపన్నమైన, విభిన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉంది. ఇది వివిధ హస్తకళల పరిణామానికి బీజం వేసింది. చెక్కతో చెక్కడం అనేది రాష్ట్రంలోని పురాతన సాంప్రదాయ చేతిపనులలో ఒకటి. ఆంధ్రప్రదేశ్ చెక్క పనిలో గృహోపకరణాల నుంచి బొమ్మలు, ఇతర బొమ్మల వరకు వివిధ వస్తువులు ఉన్నాయి. వుడెన్ కట్లరీ, ఎటిపొక్క లక్కర్‌వేర్ బొమ్మలతో సహా స్థానిక కళాకారులచే చెక్క హస్త కళల అమ్మకం కోసం వన్‌స్టేషన్ వన్ ప్రోడక్ట్ యొక్క ఆరు అవుట్ లెట్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ పథకం స్థానిక కళాకారులకు తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు గొప్ప అవకాశం కల్పిస్తుందని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌తెలిపారు. ప్రయాణికులకు చుట్టు పక్కలప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు రైల్వేస్టేషన్లను సరిపడా స్థలమని అన్నారు.

**స్థానిక కళాకారులచే విజయ గాధలు :**

వెలగపూడి ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన కృష్ణ కుమారికి గుంటూరు రైల్వే స్టేషన్‌లో పర్యవరణ అనుకూలమైన జూట్ బ్యాగులను విక్రయించినందుకు గాను ఓఎస్ఓ అవుట్‌లెట్ లభించింది. తన అనుభవాన్ని పంచుకుంటూ కుమారి మాట్లాడుతూ.. ఇంతకు ముందు, మేము సరైన మార్కెటింగ్ ప్లాట్‌ఫాం కోసం కష్టపడ్డాము, అయితే మా ఓఎస్ఓపి స్టాల్‌ను వచ్చిన తర్వాత, వెలగపూడి ఎంటర్‌ప్రైజెస్ రోజువారీ అమ్మకం రూ.5వేలు, పండుగ సీజన్‌లో సుమారు 7వేలు వరకు క్రయ విక్రయాలు జరుగుతున్నాయి.

మేము మహిళలు, అణగారిన వర్గాలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నాము. ఇది మాకు అదనపు ఆదాయాన్ని సంపాదించడానికి ఒక మార్గంగా ఉంటుందని ఆమె చెప్పారు. గుడివాడకు చెందిన నేత కార్మికురాలు కలంకారి చీరల విక్రయం కోసం గుడివాడ రైల్వే స్టేషన్‌లో ఓఎస్ఓపి అవుట్‌లెట్‌ను కేటాయించిన సి.కనకరత్నం మాట్లాడుతూ.. కలంకారి చీరలు నేయడం వెనుక ఉన్న కృషి గుర్తించబడదు. ఎందుకంటే ఇది హోల్ సేల్‌కొనుగోలుదారులు, రిటైలర్ల నుంచి కనీస ఆదాయాన్ని పొందుతుంది. మేము మా ఉత్పత్తులను ప్రజలకు నేరుగా విక్రయించగలుగుతున్నందున ఇది ఇప్పుడు మారిపోయింది. ఇది మాకు మంచి కస్టమర్ మార్కెట్‌ను మాత్రమే కాకుండా మా స్థానిక ఉత్పత్తులకు ప్రాతినిధ్యం వహించే విశ్వాసం, సంతృప్తిని కూడా ఇస్తుంది.

# పాలకొల్లు ఎమ్మెల్యే నిరసన దీక్ష

**పాలకొల్లు - ప్రభాతవార్త :** కరెంటుకోతలపై పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద లాంతర్లతో రాత్రి నిద్ర చేస్తూ నిరసన వ్యక్తంచేసారు. గురువారం రాత్రి ఆయన ఈనిరసన చేపట్టారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో విద్యుత్ సరఫరా ఎంతో నాణ్యతతో ఎలాంటి కోతలు లేకుండా ఇచ్చామని చార్జీలను పెంచలేదని అయితే జగన్ ప్రభుత్వం కేవలం పెన్షన్‌లను రద్దుచేయడానికి చార్జీలను ఆరు నెలలు కూడా తిరక్కుండా పెంచుతున్నారన్నారు. ఇవాళ కరెంటు ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియని దుస్థితిలోవున్నామని ఇంట్లో పడుకుంటే ఉక్కపోత బయట పడుకుంటే దోమలమోత అన్నట్లుగా ఉందన్నారు. నాలుగు సంవత్సరాల జగన్ పాలనలో విద్యుత్ కార్పొరేషన్ ద్వారా రూ.25 వేల కోట్లు అప్పులు చేసారని ఏడు సార్లు చార్జీలు పెంచారని వినియోగదారులపై రూ.30 వేల కోట్ల భారం మొత్తం కలిపి రూ.55 వేల కోట్లు నెత్తిన పిడుగులా పడేసారన్నారు. స్మార్ట్ మీటర్ల కుంభకోణంలో 29 వేలకోట్లు కుంభకోణానికి తెరలేపారన్నారు. అడ్వాన్సుగా కరెంటు బిల్లులు చెల్లించే పద్ధతిని కూడా వారు ఆలోచిస్తున్నారు తప్ప వేసవిలో విద్యుత్‌కోత లేకుండా ప్రజలు కనీసం ఆ పార్టీ గుర్తు ఫ్యాను గాలి కూడా పీల్చుకోలేని అవకాశాన్ని కూడా దూరంచేసి తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.

వార్త

మంచి పనిని మించిన పూజలేదు.
మానవతను మించిన మతం లేదు.

-అంబేద్కర్

# ఆపన్నులను ఆదుకోవాలి!

వర్షంలో తలకడుక్కుందామని వెళ్లితే వడగండ్లు పడ్డట్లుగా ఉంది రైతుల పరిస్థితి. అకాల వర్షాలతో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఈదురు గాలులతో కూడిన వడగండ్ల అకాల వర్షాలను చూస్తే ప్రకృతి రైతులపై పగబట్టిందా? లేక పిచ్చిబట్టిందా? అన్నట్లుగా ఉంది. దేశవ్యాప్తంగా వ్యవసాయరంగంలో ఇదే పరిస్థితి కొనసాగుతున్నా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విపత్కర పరిస్థితులు మరింతగా అలముకుంటున్నాయి. గడచిన రెండు,మూడు నెలలుగా కురుస్తున్న అకాల వర్షాలతో లక్షలాది ఎకరాల్లోని అనేక పంటలు ధ్వంసమయ్యాయి. చేతికి అందివస్తుందనుకుంటున్న మొక్కజొన్న,వరి లాంటి పంటలు నీటిపాలయ్యాయి. ఈ వడగండ్ల వర్షాలు రైతుల నెత్తిన పిడుగుపాటుగా పరిణమించాయి. ఉద్యావన పంటల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. యేడాది పాటు కష్టపడి పెట్టుబడంతా పెట్టి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని సాగు చేసిన మామిడి పంట ఈ వడగండ్లవానతో తుడిచిపెట్టుకుపోయింది. ఇక పత్తి, మిర్చి, కూరగాయలు తదితర పంటలన్నీ నీటిపాలై రైతు లకు కష్టాలే మిగిల్చాయి. కోతలు కోసి కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షాలకు తడిచిపోయింది. చివరకు మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం కూడా నీటిపాలైందంటే ఎవరిని నిందించాలి.? రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే వేదికలెక్కి చెప్పుకునే పాలకులు మార్కెట్‌కు తెచ్చిన ధాన్యానికి కూడా రక్షణ కల్పించలేకపోవడం అత్యంత దురదృష్టకరం. ఎంతోకష్టపడి పండించిన ధాన్యం మార్కెట్ యార్డులకు తెచ్చిన తర్వాత నీటిపాలైందంటే ఏమనుకోవాలి?ధాన్యాన్ని వర్షం నుండి కాపాడాల్సిన బాధ్యత పాలకులపై లేదా? రైతులు మార్కెట్లో తమ ధాన్యాన్ని అమ్ముకున్నందుకు వివిధ పన్నుల రూపేణ చెల్లించిన డబ్బు వారికి కనీస వసతులు కల్పించడానికి వెచ్చించి ఉంటే ఈ పరిస్థితులు దాపురించేవి కాదు. ఆ నిధులు వెచ్చిస్తున్న తీరు చూస్తే ఆవేదన కలుగుతుంది. మార్కెట్ యార్డ్ నిర్వహణ ఒక మాయాజాలంగా మారింది. వ్యవసాయరంగంలో లోటుపాట్లు కష్టనష్టాలు తెలిసిన రైతుల ప్రతినిధులను పాలకమండళ్లలో నియమిస్తే కొంతలో కొంత రైతులకు మేలు జరిగేది. కానీ ఏనాడో ఎన్నికలకు స్వస్తి పలికారు. తమ తోకలుగానో, బాకాలుగానో ఉంటూ ఎన్నికల్లో పోటీచేయలేనివారిని , ప్రజలతో తిరస్కరించబడిన వారిని ఆ పాలకమండళ్లలో నియమిస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా వందలాది కోట్లరూపాయలు నిల్వఉన్నా రైతుల సమస్యలను పరిష్కరించేవైపు వెచ్చించలేకపోతున్నారు. పాలకమండళ్లకు ఎయిర్‌కండిషన్ రూమ్‌లు,వాహనాల కొనుగోలులో ఉన్న శ్రద్ధ రైతులకు కనీస వసతులు కల్పించడంలో చూపడం లేదు. మార్కెట్‌ను రైతులను వదిలేసి తమకు అన్నివిధాలుగా లాభసాటిగా ఉండే రోడ్లకో, మరే ఇతర పనులకో నిధులు వెచ్చిస్తున్నారు. ఇదేదో ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చిందికాదు. దశాబ్దాల తరబడి కొనసాగుతున్నది. చాలా ప్రాంతాల్లో మార్కెట్ కమిటీలు రైతుల సంక్షేమం కంటే దళారుల పక్షాన్నే పనిచేస్తున్నాయేమోననిపిస్తున్నది. పాలకులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులను ఇప్పటికైనా అధ్యయనం చేయించాలి.ప్రకృతిపరంగా జరుగుతున్న నష్టాలను ఎలాగూ నియంత్రించలేరు.కనీసం తమ పరిధిలో చర్యలుతీసుకొని నష్టాలను తగ్గించేప్రయత్నంచేయాలి. మార్కెట్ యార్డుకు వచ్చిన రైతుల ఉత్పత్తులకు పూర్తి రక్షణ కల్పించాలి. ఒకసారి మార్కెట్ యార్డుకు రైతులు తమ పంటలను చేర్చితే వాటికి ఇబ్బందులు ఉండవనే నమ్మకం రైతుల్లో కల్పించాలి.ఇక కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం వెచ్చిస్తున్న కోట్లాది రూపాయలు ఏమేరకు వాస్తవంగా వారికి చేరుతున్నాయో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి వ్యవసాయరంగంపై వెచ్చించిన లక్షలాది కోట్ల రూపాయల్లో పదోవంతు నిజమైన రైతులకు చేరి వుంటే భారతదేశంలో వ్యవసాయరంగం పరిస్థితి ఇలావుండేది కాదు. దీనికితోడు పాలకులు తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు వ్యవసాయరంగానికి శాపంగా పరిణమిస్తున్నాయి. గ్రామీణ ఉపాధి పథకం వాస్తవంగా పనిలేని సమయాల్లో నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతున్న మాటవాస్తవమే కావొచ్చు. కానీ వ్యవసాయరంగంపై తీవ్రప్రభావం చూపింది, చూపుతున్నది. కూలీల సమస్యతో లక్షలాది ఎకరాలు బీడు భూములుగా మారిపోతున్నాయి. కేంద్ర పెద్దలు పెంచిన డీజిల్ ధరలు వ్యవసాయరంగంపై కోలుకోలేని దెబ్బతీస్తున్నది. సాగు విషయంలో కానీ, రవాణా విషయంలో కానీ రైతులపై మోయలేని భారంపడింది. ఇక తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ధరణిపోర్టల్ చట్టం రికార్డు పరంగా ఎంతో ఉపయోగకరంగా కన్పిస్తున్నా క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఇప్పటికీ ఆ బాలారిష్టాల నుండి బయటపడడం లేదు.కొందరు సాంకేతిక సిబ్బంది, మరికొందరు అవినీతి అధికారుల చేతివాటానికి అదుపులేకుండాపోతున్నది. ఫలితంగా రైతులు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఇక ప్రకృతివైపరీత్యాలు చోటు చేసుకున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పలువిమర్శలకు దారిస్తున్నది.పరిస్థితి కళ్లకుకట్టినట్లు కన్పిస్తున్నా కేంద్రం చేయూతనందించకపోవడం దురదృష్టకరం. రబీసీజన్ దాదాపు ముగిసిపోయింది. ఈనెల 25న రోహిణికార్తె ఆరంభంతో ఖరీఫ్‌సాగు ప్రారంభమవుతుంది.అందుకు రైతులకు పెట్టుబడి అవసరం. చేసినకష్టం నీటిపాలైంది. ఇప్పుడు మళ్లీ పెట్టుబడి పెట్టాలంటే వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.సర్వేలు,ఆయ కమిటీలు,సమీక్షలు, నివేదికలంటూ కాలయాపనకు ఇదితరుణం కాదు. ఆపదలో ఉన్న అన్నదాతలను ఆదుకోవాల్సిన సమయమిది. రైతుల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతినడం సమాజానికి క్షేమం కాదు.

ప్రపంచాన్ని మార్చదలచినవాడు ముందుగా తనను తాను మార్చుకోవడం నేర్చుకోవాలి.



సోక్రటీస్

మార్పు అంటే ప్రపంచానికి గిట్టదు. కానీ మార్పువల్లనే అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.



శామ్యూల్ బట్లర్

# అమెరికాతో దౌత్యసంబంధాలు మెరుగుపడేనా?

**ఇండియాను అమెరికా భాగస్వామిగా పరిగణిస్తుండడంతో అమెరికా ప్రైవేట్‌పెట్టుబడులు అధికమయ్యాయి. ఇండియాలో సాంకేతిక రంగంలో చొచ్చుకొచ్చి అమెరికా ఇండియాను శాసించే స్థాయికి చేరకూడదు. పరిస్థితులను బట్టి వాణిజ్యం చేయాలి. ఇండియా అమెరికా, రష్యా, చైనాల తరువాత నాలుగో దేశంగా సాంకేతిక, రక్షణ రంగంలోకి చేరుకుంది. ఏదిఏమైనా ఇండో అమెరికా ఆర్థిక సంబంధాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తద్వారా భవిష్యత్‌లో ఇండియా తన నాలుగవ ఆర్థికదేశ హోదా నిలబెట్టుకొనుటకు ఇది మంచి అవకాశం.**

డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్

నేడు ప్రపంచ దేశాల మధ్య సంబంధాలు మానవ సంబంధాల తీరులో కొనసాగక కేవలం మెటీరియల్ లాభాల కోసమే జరుగుతున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలకంటే బహుళ ప్రయోజనిత సంబంధాలుగా మారాయి. 2020 తరువాత విశ్వంలో అనేక పరిణామాలు చేసుకొని దేశాలను మానవాళిని ఇబ్బందుల్లోకి నెట్టివేస్తున్నాయి. 2020లో ప్రపంచ దేశాలను ప్రభావితం చేసిన వాటిలో ఎఫిడమిక్-19 వలన మానవాళి బాగా నష్టపోయింది. పరిసరాలు,పర్యావరణంలో పలు మార్పులు చేసుకొన్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా గతంలోవలె ప్రపంచ దేశాలకు ఇచ్చే డైరెక్షన్‌లో మార్పులు వచ్చాయి. ఆ మార్పులు ఇండియా-అమెరికా ఆర్థిక దౌత్యసంబంధాలలో విపరీతమైన మార్పులు చోటు చేసుకున్నాయి.కొవిడ్-19 ఎఫడిమిక్ అనంతరం రష్యా తన కమ్యూనిస్టు కాన్ఫడరేషన్ దేశాలను నియంత్రించుకొని ఒక గ్రూపుగా మెయింటెన్ చేయాలనే ప్రయత్నంలో రష్యా మాట ఉక్రెయిన్ వినకపోవడంతో రష్యా-ఉక్రెయిన్ పై యుద్ధం ప్రకటించింది. దానితో ఉక్రెయిన్ తరపున పశ్చిమ దేశాలు, అమెరికాతోసహా మద్దతునిచ్చాయి. ఉక్రెయిన్ తరపున యుద్ధానికి మద్దతు నిచ్చాయి.నాటో దేశాలలో ఉక్రెయిన్ చేరాలని నిర్ణయించింది. ఈ అంశాలు ఇండియా-అమెరికా దౌత్యసంబంధాల మీద ప్రభావం చూపడమేకాక ఇండియా తటస్థ విధానాన్ని అవలంబించి అమెరికా హెచ్చరికలను ఖాతరు చేయకుండా వ్యవహరిస్తుంది. ఇందుకు కారణం ఇండియా గత 70 సంవత్సరాల నుండి రష్యాతో రక్షణ సామాగ్రి, రక్షణ ఉత్పత్తులు, పెట్రోలియం దిగుమతులు చేసుకొంటోంది. దానితో రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా ఉక్రెయిన్ తరపున మద్దతు నిస్తూ రష్యాపై అనేక ఆర్థిక, రక్షణ దిగుమతులపై ఆంక్షలు విధించి అన్ని దేశాలు రష్యాతో వాణిజ్యసంబంధాలను తెగతెంపులు చేసుకోవాలని సూచించింది. కాని ఇండియా అమెరికా ఆంక్షలు పాటించకుండా రష్యాతో రక్షణ ఉత్పత్తుల దిగుమతులు 92 శాతం ఆధారపడి ఉంది. అదేవిధంగా దిగుమతులను కొనసాగించుతూ అమెరికా హెచ్చరికలు పాటించడం లేదు. అదేవిధంగా ఇండియాపై చైనా సరిహద్దులలో దాడులు చేస్తే ఎవరు రక్షించుతారు? ఇండియా 1962లో ఉన్నట్లుగా లేదు. జవసత్వాలు కలిగి తనను తాను పరిరక్షించుకొనగలదు. ఇలాంటి ప్రతికూల వాతావరణంలో కూడాగత ఆర్థికసంవత్సరంలోభారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా మారింది. ఇండియా,



అమెరికా దేశాల మధ్య ఆర్థిక బంధం పెరగడం ఇందుకు కారణం. అమెరికా ఇండియాకు ఎమ్‌ఎఫ్‌ఎన్ మోస్ట్ పవర్డ్ నేషన్ హోదాను ఇచ్చింది. అంతేగాక ఇండియాను చైనాను నియంత్రించే క్రమంలో వాడుకొంటుంది. వాణిజ్య మంత్రిత్వశాఖ విడుదల చేసిన లెక్కల ప్రకారం భారత్ అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం7.65శాతం వృద్ధితో 12,855 కోట్ల డాలర్లకు చేరింది.అమెరికా ఇండియాను పొటెన్షియల్ మార్కెట్‌గా ఎంచుకుంది. దానితో అమెరికాకు ఎగుమతులు 2.81శాతం పెరిగి 7,831 కోట్ల డాలర్లకు చేరుకోగా దిగుమతులు 16శాతం పెరిగి 5,024 కోట్ల డాలర్లకు చేరుకొంది.అదే సమయంలో చైనాతో ద్వైపాక్షిక వాణిజ్యం 1.5శాతం క్షీణించి 11,542 కోట్ల డాలర్లకు తగ్గడంతో చైనా రెండోస్థానానికి దిగజారింది. ఢిల్లీ, వాషింగ్టన్‌ల మధ్య ఆర్థికబంధం మరింత పటిష్టమయింది. రాబోయే సంవత్సరాలలో కూడా ఇదే వాణిజ్య స్థితి కొనసాగుతుందని భావిద్దాం. అదే రీతిలో ఇండియాతో వాణిజ్య సంబంధాలలో భారత భాగస్వామ్య దేశాలుగా మూడోస్థానంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సౌదీఅరేబియా నాలుగోస్థానంలో సింగపూర్ఐదవ స్థానాల్లో ఉన్నాయి. కానీ రాజకీయ దౌత్యపరంగా అమెరికా ఆధీనంలో మెలగక తటస్థ విధానాన్ని అవలంబించుటవలన తిరిగి పాకిస్థాన్ వైపు అమెరికా కన్నువేసి పాకిస్థాన్ రక్షణ సహాయానికి రెండు బిలియన్ డాలర్లను పునరుద్ధరించింది. మరోవైపు రష్యాతోనున్న రక్షణ ఉత్పత్తుల సంబంధాలను తగ్గించుకొంటుంది. అమెరికా ప్రైవేట్ కేపిటల్ ఇండియాకు అధికంగా చేరుతుంది. 1950 నుండి అమెరికా ఇండియా ప్రభుత్వరంగంలో పెట్టుబడులు పెట్టకుండా ప్రైవేట్ వాణిజ్యానికి ప్రాధాన్యత నిచ్చింది. దానితో ఇండియాలో పర్యావరణం, క్లైమేట్ మార్పుల రంగంలో పెట్టుబడులు పెట్టింది. ప్రభుత్వరంగంలో ఇండియా అమెరికా నుండి యురేనియాన్ని దిగుమతి చేసుకొని విద్యుత్ ఉత్పత్తిరంగంలో ఉపయోగించుకొంది. ఇండో అమెరికా వాణిజ్యం కమ్యూనికేషన్స్, కంప్యూటర్ రంగంలో పెరిగాయి. ఇండియన్స్ అమెరికాలోని సిలికాన్ వ్యాలిలో పెట్టుబడులు పెట్టి ఇండియాకు అమెరికా డాలర్లు చేర్చుటకు పలు విధాలుగా కృషి చేస్తున్నారు. స్పేస్ రంగంలో ఇండియా అమెరికాతో జతకలిసింది. దానితో ఇండియా స్పేస్‌రంగం కూడా ప్రైవేటీకరణతో ప్రైవేట్ వ్యక్తులు రాకెట్ లాంచింగ్ కేంద్రాలను మెయింటన్ చేస్తున్నారు. ఒకవైపు ఇండియాను అమెరికా భాగస్వామిగా పరిగణిస్తుండడంతో అమెరికా ప్రైవేట్‌పెట్టుబడులు అధికమయ్యాయి. ఇండియాలో సాంకేతిక రంగంలోచొచ్చుకొచ్చి అమెరికా ఇండియాను శాసించే స్థాయికి చేరకూడదు. పరిస్థితులను బట్టి వాణిజ్యం చేయాలి. ఇండియా అమెరికా, రష్యా, చైనాల తరువాత నాలుగో దేశంగా సాంకేతిక, రక్షణ రంగంలోకి చేరుకుంది. ఏదిఏమైనా ఇండో అమెరికా ఆర్థిక సంబంధాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తద్వారా భవిష్యత్‌లో ఇండియా తన నాలుగవ ఆర్థికదేశ హోదా నిలబెట్టుకొనుటకు ఇది మంచి అవకాశం. ●

# కాంగ్రెస్ నేతలు గుణపాఠం నేర్చుకుంటారా?

డా.సంగని మల్లేశ్వర్

కాంగ్రెస్ వ్యూహం పన్నితే మోడీ దుర్నిరీక్షుడు కాదని నిరూపించింది. కర్ణాటక ప్రజల విశ్వాసం పొంది 2024 ఫైనల్ ఎన్నికలకు సిద్ధం అని చెప్పకనే చెప్పింది. ఎట్టకేలకు ఐక్యత రాగంతో దక్షిణాదిలో బిజెపి విస్తరణను అడ్డుకోగలిగింది. అయితే ఈ సంబురం ఎన్నాళ్లు? గెలవడం వేరు. ఆ గెలుపును నిరంతరం కాపాడుకోవడం వేరు. ఎందుకంటేమ్యాజిక్ ఫిగర్ దాటక అవకాశం కోసం మద్దతిచ్చి ప్రభుత్వాలను కూల్చడం అనే అపురూపమైన అలవాటున్న కాంగ్రెస్‌కు గొంతులో ఏలక్కాయపడ్డట్టు అయింది. అదే మెజార్టీ సీట్లు గెలిపించి తప్పు చేశామా? అనే భావనకు కన్నడీలు మల్లగుల్లాలు పడుతున్న తీరుకు నిదర్శనం. అసలే కాంగ్రెస్‌లో మితిమీరిన ప్రజాస్వామ్యం. మెజార్టీ ఉండి కూడా నిర్ణయం తీసుకోకుండా, నియంత్రణ చేయకుండా గ్రూపు రాజకీయాలు కొనసాగిస్తుందా? అంటే అవుననే అనిపిస్తున్నది. సిద్ధారామయ్య, డి.కె శివకుమార్‌లను సమన్వయం చేస్తుందా? ఐదేళ్లు బతకనిస్తుందా? అంటే అవుననే అనిపిస్తుంది. రాజస్థాన్ పిసిసి చీఫ్‌గా ఉన్న సచిన్ పైలట్ సారథ్యంలో మెజార్టీ సాధించిన తర్వాత అనుభవజ్ఞులని, యువకుడని, సమన్వయం చేయకుండా తత్సారం చేసే, పేలవమైన నిర్ణయాలతో తన్నుకొని చచ్చే పరిస్థితి అధిష్టానంతెచ్చింది. ఎనుకటికి ఒక సామెత ఉంది. పుర్రెకు పుట్టిన బుద్ధి పూడుకలతోనే పోతుందన్నట్లు నాన్చుడు ధోరణితో వాస్తవ పరిస్థితిని గ్రహించక, కర్ణాటకలో ప్రతిపక్షాలకు ఊతమిచ్చే విధంగా ఆస్ట్రోలాజి చెప్పుతున్నది. తొమ్మిది ఏళ్ల కాంగ్రెస్ పక్కన పెట్టినా ఇంకా బుద్ధిరాలేదా? 2024 పార్లమెంట్ ఎన్నికలకు ఏం సందేశం ఇస్తారు? తప్పుచేసి మళ్లీ గుణపాఠం నేర్చుకుంటారా? కోడలికి బుద్ధి చెప్పిన అత్తా తెడ్డు నాకినట్లు బిజెపియేతర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను కించపర్చి, విమర్శిస్తూ వచ్చిన మోడీ ఇప్పుడు సంక్షేమ పథకాలు కాకుండా అదే ఉచితాలతో కన్నడ అధికారం పీఠం కైవసం చేసుకునేందుకు ప్రధానమంత్రి స్థాయిలో 25 కిలోమీటర్ల రోడ్‌షో చేసింది. దక్షిణాదిన అడుగుపెట్టాలనుకున్న మోడీ-షాల పతనం అంచున నిలబడ్డారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి, అవినీతిపై పోరాటం మా నైజం అని చెప్పుకునే బిజెపి 40 శాతం కమిషన్ ప్రభుత్వం నిలబెట్టడం కోసం శాశ్వతంగా మైనార్టీలకు దూరమై, గెలవాలనే ఆరాటంతో పాల ప్యాకెట్లు, గ్లాసులు ఉచితం అంటూ అపఖ్యాతిని మూటగట్టుకుంది. ఇప్పటివరకు



ప్రధాని మోడీని ప్రశ్నించే అవకాశం విపక్షాలకు లభించలేదు. ఆయన కుళ్లతంత్రాలు, పసిగట్టి ప్రశ్నించడం మొదలెట్టింది కెసిఆర్ మాత్రమే. రాజకీయ చదరంగంలో ఎత్తుకుపైఎత్తులేసినట్టు కుస్తీ గోదలో పట్టుబట్టి పల్టీ కొట్టించినట్లు ట్వంటీ-20 మ్యాచ్‌లో సూపర్ ఓవర్ చివర్లో సిక్సర్ కొట్టినట్టు ఇలాగే ఉండాలి. రాజకీయం అంటే మునివేళ్ల మీద నిలబెట్టి తొడగొట్టి గెలవాలి. రాజకీయం అంటే దీటుగా, నాటుగా, చాటుమాటుగా కొంచెం మోటుగా పోటాపోటీగా వేటాడుతున్నట్లు కాటేస్తున్నట్లే ఉండాలి. రాజకీయం అంటే ఆటఒక్కడే ఆడుతుంటే ఆటబొమ్మలై బొమ్మలాట చూడడంలో ఆనందం ఏముంటుంది. కబడ్డీ ఆడుతుంటే ప్రత్యర్థి చెస్ ఆడుతుంటే ఏం మజా ఉంటుంది. వార్ వన్‌సైడ్ అయితే ఏముంటుంది మజా? కర్ణాటక రాజకీయాల్లో కాంగ్రెస్, బిజెపిల ప్రచారం పోరాటం నువ్వానేనా అన్నట్లుగా సాగిన కాలం చాలాచెడ్డది. మనం టైం బాగాలేకుంటే తట్టేపామై కరుస్తుంది. తొమ్మిదిఏళ్లుగా ఎదురులేని రాజకీయంలో ఎందరినో వేటాడి, ఆటాడుకున్న ఇద్దరు గుజరాతీలకు కర్ణాటకలో కొట్టిన దెబ్బకు గిలగిల కొట్టుకోకతప్పలేదు.కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ చెప్పినట్లుగానే కాంగ్రెస్‌కి 135 సీట్లు ఇచ్చి ప్రజలు పట్టం కట్టినారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తీరుణంలో అధికార పార్టీ బిజెపి, కాంగ్రెస్‌ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్ని తానై ప్రచారాన్ని నిర్వహించారు. అమిత్‌షా పరుష పదజాలంతో ప్రతిపక్షాలను నిందించడందాకపోయారు.యాడ్యూరప్పను పక్కనబెట్టి బలమైన సామాజిక వర్గాన్ని దూరం చేసుకున్నారనే విమర్శ ఉంది. దక్షిణాదిన విస్తరించాలంటే కర్ణాటక గెలుపు అవసరమని ప్రాధేయపడ్డారు. కాంగ్రెస్ తరపున రాహుల్ భుజస్కంధాలపై వేసుకొని సిద్ధరామయ్యను, డికె శివకుమార్ సమన్వయం చేసి రంగంలోకి దిగినారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్థానికుడు కావడం కాంగ్రెస్, బిజెపి హోరాహోరీగా సాగించిన పోరాటంలో జనతాదళ్(ఎస్) చతికలపడ్డది. మత విద్వేషాలను రగిలిస్తే ఎల్లకాలం చెల్లనేరదని రుజువు చేసింది. బిజెపి మైనార్టీల రిజర్వేషన్లపై లబ్ధి పొందాలని భావించింది. అవకాశం కోసం మాట్లాడిన బిజెపికి సెల్యూలరిస్టులు కర్రకాల్చి వాత పెట్టినారు. 2018 ఎన్నికల్లో జనతాదళ్ (ఎస్‌కు 37 సీట్లు, వస్తే 2023లో బిజెపి బిటీంగా నమ్మినందునే 19సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఉత్తరాదిన సన్నగిల్లిన మోడీ ప్రభావం దక్షిణాదిన ఊపిరిపోస్తుందని కలలుకన్నారు. 38 సంవత్సరాలలో అధికారంలో ఉన్న ఏ పార్టీకి పునరుద్ధరణ చేయలేదు.జనతాదళ్(ఎస్) అవసరం ఉండొద్దన్న భావంతో కాంగ్రెస్‌కు పట్టంకట్టినారు. కుక్కతోక వంకర అన్నట్లుగా 13న ఫలితాలు వస్తే సిఎం అభ్యర్థిని ఎంపిక చేయడానికే కాంగ్రెస్ అధిష్టానానికి ఐదు రోజులు పట్టిందంటే పార్టీలో పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.●

# ప్రజావాక్కు



## కాంగ్రెస్‌లో అంతేగా..అంతేగా

కర్ణాటక ఎన్నికలు ముగిసికాంగ్రెస్ గెలిచిమూడు రోజులైంది. అధికార పగ్గాలు ఎవరి చేతికివ్వాలో అన్నది తేలడం లేదు. పగ్గాలుచేబూనడానికి సిద్ధరామయ్య సంసిద్ధంగా ఉన్నానంటుండగా, వీల్లేదు అది నేనేనంటు శివకుమార్ శివాలెత్తుతున్నారు. ఇద్దరూ ముందుండి గెలుపులో ముఖ్య భూమిక పోషించిన వారే కనుక పేచీ తేల్చడానికి అధిష్ఠానం పెద్ద కసరత్తే చేస్తు వస్తోంది. ఒకప్పటిలా నా మాటే శాసనం అని చెప్పే పరిస్థితి దానికి లేదు.అలాచెప్తే పార్టీ నాశనం కొనితెచ్చినట్టే.పదవి దక్కని రెండోవాళ్లు ఈజీగా పార్టీ భవిష్యతుని రోడ్డు మధ్యదీపం చేయగలరు.పదవీకాలం రెండుగా విభజించి వయసుదృష్ట్యా సిద్ధరామయ్యకి మొదటిదఫా అవకాశం ఇచ్చి, తరువాత భాగం శివకుమార్‌కి ఇస్తామని ఒప్పించగలిగితే అధిష్టానం బాగా పర్మార్మెన్స్ చేసినట్టే చూడాలి మరి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## కన్నడ తీర్పు.. కలిగేనా కనువిప్పు!

కర్ణాటక ప్రజానికం కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మారథం పట్టారు. ఊబిలో ఇంకిపోతున్న కాంగ్రెస్ పార్టీకి ఈ కర్ణాటక ఫలితంచేయూత లాంటిది అనిచెప్పవచ్చు. స్పష్టమైన ఆధిక్యం ఇచ్చినప్పటికీ ముఖ్యమంత్రిని ఎంచుకోవడంలో మాత్రం తడబడుతుంది.ఇదివారికితరతరాలుగా వస్తున్న సాంప్రదాయంగా అనిపిస్తుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఇదేకొనసాగింది. యువకెరటాలు జ్యోతిరాధిత్యసింధియా, సచిన్ పైలట్‌లను కాదని కమల్‌నాథ్, అశోక్ గెహ్లాట్‌లను మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా నియమించారు.కానీ చివరకు మధ్యప్రదేశ్‌లో అధికారం కోల్పోవాల్సి వచ్చింది.కన్నడనాట సిద్ధరామయ్య,డి.కె శివకుమార్ ల మధ్యనాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎఐసిసి ఈసాంప్రదాయానికి ముగింపు పలకాలి.

-శ్రీకాంత్ చెర్వుగట్టు, హైదరాబాద్

## న్యాయస్థానాల తీర్పులు గౌరవించాలి

రాష్ట్రంలోఅమరావతి రాజధాని గ్రామాల్లో కోర్టుతీర్పులకు విరుద్ధంగా సి.ఆర్.డి.ఎ అధికారులు ఇళ్ల స్థలాల పనులను ప్రారంభించడం సబబుకాదు. ఈఅధికారులు న్యాయస్థానాల తీర్పులు గౌరవించకపోతే కోర్టుమెట్లు ఎక్కాల్సి ఉంటుందని గ్రహించాలి.ఈ విపత్కర పరిస్థితుల్లో రైతులను మరింత క్షోభకు గురిచేయడం పాలకుల రాక్షస సంస్కృతికి అద్దంపడుతున్నది. ఈ పోకడలుప్రజాస్వామ్యవ్యవస్థకుమంచిదికాదు. న్యాయ స్థానాల తీర్పులుఉల్లంఘిస్తే తగినమూల్యంచెల్లించుకోవాల్సి ఉంటుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ఇడుపులపాయ భూములు పంచండి!

అమరావతి రాజధానిలో మాస్టర్‌ప్లాన్ అమలు చేయాలని రాష్ట్ర హైకోర్టుఇప్పటికే మాండమస్ తీర్పుఇవ్వడం జరిగింది. అమరావతి రాజధాని విషయంలో సుప్రీంకోర్టులో భూముల వినియోగంతోసహా పలుఅంశాలు విచారణ దశలో ఉండగా ముఖ్యమంత్రిఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా ఆర్భాటంగా భూముల పంపిణీ చేయడం న్యాయవ్యవస్థను ధిక్కరించడమే అవుతుంది.న్యాయస్థానాలు ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించిచట్టఉల్లంఘనలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రిపై రాజ్యాంగ పరమైనచర్యలకు కేంద్రాన్ని ఆదేశించాలి. అలాగే ముఖ్యమంత్రి గారికి పేదలపై అంత ప్రేమ ఉంటే ముందు అక్రమంగా తమ ఆధీనంలో ఉన్న వెయ్యి ఎకరాల ఇడుపులపాయ భూములను పేదలకు పంచాలి. వెయ్యి ఎకరాలు ఆక్రమించి పెత్తందారుగా ఉంటూ పేదల పక్షాన పోరాడుతున్నాని చెప్పడం సిగ్గుచేటు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## వెకిలి వ్యాఖ్యలు తగదు!

చంద్రబాబుఅంటే గుర్తుకువచ్చేది వెన్నుపోటే అంటూ ముఖ్యమంత్రి అధికార వేదికలపై నుంచి వెకిలి వ్యాఖ్యలు చేయడం దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ! ఆరోజు ఎన్టీఆర్‌కు వ్యతిరేకంగా మెజారిటీ శాసనసభ్యుల ఒత్తిడి మేరకు చంద్రబాబు తప్పనిసరిపరిస్థితుల్లో తిరుగుబాటు చేశారు. ఆ తిరుగుబాటును శాసనసభస్పీకర్ రాష్ట్రగవర్నర్ కూడా ధృవీకరించారు. న్యాయస్థానం కూడా చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీనే అసలైన తెలుగుదేశం పార్టీగాతీర్పు ఇవ్వడం జరిగింది. ఇలా జరిగిన చరిత్రను వక్రీకరించి వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ వ్యవస్థలను అపహాస్యం చేయడమే అవుతుంది. ముఖ్యమంత్రి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేక ఇలాంటి చౌకబారు విమర్శలకు దిగడం సిగ్గుచేటు.నిజానికి జగన్‌మోహన్ రెడ్డి వారం రోజుల్లోసిపిఎస్ రద్దుచేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చి వెన్నుపోటు పొడిచారు. మద్య నిషేధమం అని మహిళలకు వెన్నుపోటు పొడిచారు.ప్రజలందరినీ వెన్నుపోటు పొడిచిన ముఖ్యమంత్రిగా జగన్ ఖ్యాతి గడించారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## ఇదేమి చోద్యం

ప్రజావ్యతిరేక నిర్ణయాల గురించి ప్రశ్నిస్తుంటే తిట్టడమనుకోకూడదు. కాని ప్రధాని మోడీ అలానే అనుకుంటున్నారు. తానేమీ చేసినా ఎవరూ అగడకూడదంటున్నారు. తననెవరూ ఏమీ అనకూడదంటున్నారు. అటుగుతుంటే తిడుతున్నారని వాపోతున్నారు.ఇదెక్కడిచోద్యం. మనం ఉన్నది ప్రజాస్వామ్య దేశంలోనేనా!

-రాశి, హైదరాబాద్

# ప్రజల హక్కులపై నియంత్రణ సమంజసమా?

చిమ్మె.జాన్ బర్నబాస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జి.ఓ.నెం 1/2023 జనవరి నెల 2వ తేదీన అమలులోనికి తీసుకొచ్చింది. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎవరైనా ర్యాలీలు, సభలు, సమావేశాలు పెట్టుకోవాలంటే 'అనుమతి'ని తప్పనిసరి చేస్తూ,రహదారులపై సభలు,సమావేశాలు నిర్వహించడంవల్ల అనారోగ్యంతో ఉన్నవారు, గర్భిణీలు, వృద్ధులు, ప్రమాదాల్లో గాయపడినవారు, సకాలంలో వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారనే నెపంతో వాటన్నింటికీ కొన్ని కొత్తనియమ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసింది. నిబంధనలను ఉల్లంఘిస్తే ర్యాలీని నిలిపివేయించి,సమావేశమైన వారిని అక్కడ నుంచి పంపించివేసే అధికారం పోలీసులకు ఉంటుంది. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేసే పరిస్థితి ఉంటుంది. 1861లో చేసిన పోలీసు చట్టంలోని నిబంధనలను ఇప్పుడు వర్తింపచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, భారత రాజ్యాంగం ప్రసాదించిన 'భావ ప్రకటనా స్వేచ్ఛ' అధికరణం 19(1) (డి)కు పూర్తిగా విరుద్ధం అంటూ 12మే నెల 2023న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పును వెలువరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ వేయగా, దానికి అనుబంధంగా మరికొంతమంది ప్రతిపక్షపార్టీలు కూడా ఇంప్లీడ్ అయ్యాయి.రహదారులపై ప్రజారవాణాకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నది ప్రభుత్వఉద్దేశ్యం అయినా దశాబ్దాలుగా ఈ దేశంలోని ఉన్నతన్యాయస్థానాలు రహదారులపై శాంతియుత వాతావరణంలో సభలు, సమావేశాలు, నిరసనలు తెలియచేయడాన్ని హక్కుగా గుర్తించాయి.రాజ్యాంగం అమలులోనికిరాకపూర్వం నుంచి రహదారులపై సభలు, సమావేశాలు, నిరసనలు తెలియచేయడం హక్కుగా ఉన్నవిషయాన్ని హిమ్మత్‌లాల్ కేసులో సుప్రీంకోర్టు గుర్తుచేసింది. శాంతియుత సమావేశాలు నిర్వహించుకోవడం పౌరుల ప్రాథమిక హక్కుగా రాజ్యాంగ రూపకర్తలు గుర్తించారని సుప్రీంకోర్టు తెలియచేసిందని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పులో స్పష్టపరిచారు. రహదారులపై ప్రయాణానికి అవరోధం కలిగిస్తే ఆ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా ఉంటుంది. కాబట్టి సభలు, సమావేశాలకు అనుమతులివ్వకపోవడం సబబని జి.ఓలో ప్రస్తావించారు. కేవలం అరుదైన, ప్రత్యేక సందర్భాల్లోనే అనుమతి ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని అందులో పేర్కొన్నారు. ఆ అరుదైన ప్రత్యేకసందర్భాలేమిటో వివరించడంలో ప్రభుత్వం విఫలమైంది. అనుమతులు నిరాకరించే విషయాలలో అధికారులకు ఏకపక్ష అధికారాలు కల్పించారు. ఈ ఉత్తర్వులు రహదారులు, వీధుల్లో అనుమతులు ఇవ్వకుండా ప్రత్యామ్నాయ ప్రదేశాలను సూచించాలని ఆదేశించినట్లున్నాయి. అధికారుల విచక్షణ మేరకు అనుమతిలివ్వాలని పోలీసు చట్టంలో తెలియచేశారు. జి.ఓ.నెం 1/2023 అందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. జి.ఓ.నెం 1ద్వారా చట్ట నిబంధనలను ఉల్లంఘించి, అధికారాలను నియంత్రణలోనికి తీసుకోవడమే అవుతుంది. సమావేశాలు, ఊరేగింపుల వల్ల రహదారులపై ట్రాఫిక్‌కు అవరోధం కలుగుతుందని స్థానిక అధికారి భావించినప్పుడు పోలీసు చట్టంసెక్షన్ 30(2) ప్రకారం ముందస్తు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి. ప్రతికేసునూ స్థానిక అధికారి సొంత విశ్లేషణ చేసినిర్ణయం తీసుకోవాలని చట్టం చెబుతోంది.ప్రజాశాంతికి విఘాతం కలుగుతుందని నిర్ణయానికి వచ్చాకే అనుమతి తీసుకోవాలని కోరవచ్చు. అధికారులు విచక్షణాధికారాన్ని వినియోగించుకునే అవకాశం, పరిస్థితి లేకుండా జి.ఓ.నెం.1 చేస్తోంది. కేవలం అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ వారికే ఉపయోగపడేలా జి.ఓ.నెం 1ను ఉపయోగించుకుంటున్నారు. ఆ విధంగా అధికారులను ఆదేశిస్తున్నారు. ఒక చోట జరిగిన ప్రమాదాన్ని సాకుగా చూపి ప్రతి చోటా సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించే హక్కును కాలరాయడం సమంజసం కాదు. జరిగిన ప్రమాదానికి కారణాలు ఏమిటో విశ్లేషించి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యతరాష్ట్ర ప్రభుత్వంపైన ఉంది. అంతేకానీ రహదారులపై సమావేశాలను అనుమతులపై స్థానిక అధికారుల విచక్షణను తీసేయడం సరికాదు. ప్రమాదాల నివారణ పేరుమీద పౌరులకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులపై ఆంక్షలు విధించేలా జి.ఓ.నెం1తీసుకొని రావడం విచారకరం.అది పౌర హక్కులను కాలరాయడమే అవుతుంది.వ్యక్తులు, రాజకీయ పార్టీలు నిర్వహించే సభలు, సమావేశాల విషయంలో జి.ఓ.నెం.1లో పేర్కొన్న ఆంక్షలు సహేతుకంగాలేవు. ఇందులో షరతులు చాలా తీవ్రంగా ఉన్నాయి. మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ కేసులో భారత సుప్రీంకోర్టు, రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను సమతౌల్యం చేస్తూ, సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలనీ, అనుమతులనిచ్చే సమయంలో సహేతుకమైన మార్గదర్శకాలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో సైతం పార్లమెంటు, ప్రధాన మంత్రి, రాష్ట్రపతి ఉన్నతాధికారులు వినియోగించే మార్గాలున్న ప్రాంతాలలో జరిగిన నిరసన ప్రదర్శనల విషయాలలోనూ సహేతుకమైన షరతుల మేరకు అనుమతులివ్వాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. చారిత్రకంగా సాంస్కృతికంగా, రాజకీయంగా రహదారులపై సభలు, సమావేశాలు, ఊరేగింపులు,నిర్వహించడాన్ని సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో ఉటంకించింది.సభలు, సమావేశాలు నిర్వహణకు సహేతుకమైన షరతులు విధించే అధికారమే ప్రభుత్వానికి ఉంటుంది. ఆ షరతులు సైతం మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ కేసులో భారత సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగానే ఉండాలి అంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా తీర్పు చెప్పారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులలో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛహక్కు ముందువరుసలో ఉంటుంది.ఇంతటి విలువైన హక్కును ఏఒక్కరూ హరించడానికి వీలులేదు.జి.ఓ.నెం1 ద్వారా కల్పించిన అధికారాలు ఏకపక్షంగానూ, అపరిమితంగానూ ఉన్నాయి. పౌరుల ప్రాణాలను కాపాడేందుకు ఈ జి.ఓ తెచ్చామని ప్రభుత్వంఅంటూ ఉన్నప్పటికినీ,ఆ జి.ఓ అంతిమ ఫలితంమాత్రం రాష్ట్రంలో రహదారులపై అన్నిరకాల సమావేశాలను నిషేధించేలా ఉందని రాష్ట్రహైకోర్టు ప్రధానన్యాయ మూర్తి అభిప్రాయపడ్డారు. జి.ఓ.నెం.1న్యాయపరీక్ష ముందు నిలువనందున దానిని కొట్టివేస్తున్నట్లు ప్రకటించారు.చట్ట నిబంధనలకు లోబడి ప్రభుత్వం భవిష్యతులో సరైన మార్గదర్శకాలు రూపొందించుకోవచ్చంటూ కూడా రాష్ట్రహైకోర్టు, రాష్ట్రప్రభుత్వాని కి సలహా ఇచ్చింది. అంతేకాకుండా రాజకీయ సమావేశాలు, రోడ్‌షోలకు రహదారులపై అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఒక వ్యక్తి వేసిన ప్రభుత్వానికి అనుకూలమైన వ్యాజ్యాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ చీఫ్ జస్టిస్‌కోర్టు కొట్టివేసింది. ప్రజాస్వామిక హక్కులను, రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ తెచ్చిన ఈ జి.ఓ.నెం1/2023కి వ్యతిరేకంగా అన్నివర్గాల ప్రజలు, ప్రజాసంఘాలు,ప్రతిపక్షపార్టీలు ముక్తకంఠంతో వ్యతిరేకించినా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. పైగా వైకాపాకు కూడా ఈ జి.ఓ.నెం1 వర్తిస్తుందని చెప్పిన ప్రభుత్వం తమ పార్టీ వారుఎన్ని ర్యాలీలు,ఊరేగింపులు నిర్వహించినా అడ్డు చెప్పలేదు ఏ పోలీసు అధికారి కూడాను.పైగా కొన్నివేల మందితో పెద్ద శబ్దాలతో బాణ సంచాకాలుస్తూ ఊరేగింపులు నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలుకూ,పింఛన్లపంపిణీకి కూడా బహిరంగ సభలు నిర్వహించారు. అదే సమయంలో ఏ ప్రతిపక్షపార్టీకానీ, ప్రజాసంఘం కానీ ర్యాలీనిర్వహించాలంటే దానిని అనుమతించలేదు సరికదా దానికి అడ్డంకులు కల్పించారు. ప్రతిపక్ష పార్టీలను, ప్రజల వద్దకు వెళ్లనీ యకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా జి.ఓ.నెం1 తీసుకొచ్చి దానిని మూర్ఖంగా అమలు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ తీర్పు చెంపపెట్టు లాంటిది. 'బ్రిటిష్ ప్రభుత్వం ఇలాంటి జి.ఓ. తెచ్చి ఉంటే భారత స్వాతంత్ర్యోద్యమం జరిగేదా? 75 సంవత్స రాల్లో ఎవరూ రహదారులపై సభలుపెట్టలేదా? మనం ఏరోజుల్లో ఉన్నామో, ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నామో అర్థంకావడంలేదు. అంటూ విచారణ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ వ్యాఖ్యానించారు. ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొని ఉంది. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితికి అద్దంపడుతున్నాయి. ●

(రచయిత: అడ్వకేట్ ఎపి హైకోర్టు అమరావతి)

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రోడ్డుపై నిలిచిపోయిన ట్రక్కులు వాటిల్లో రూ.1,070 కోట్ల కరెన్సీ



**చెన్నై, మే 18:** తమిళనాడులో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. ఆర్‌బిఐ నుంచి బ్యాంకులకు వెళుతున్న కరెన్సీ ట్రక్కులు ఉన్నట్టుండి నిలిచిపోయాయి. దీంతో అధికారులు ఉలిక్కిపడ్డారు. ఆర్‌బిఐ చెన్నై శాఖ రెండు ట్రక్కుల్లో రూ.1,070 కోట్లను విల్లుపురానికి పంపించింది. రెండు ట్రక్కులు ఈ కరెన్సీ కట్టలతో విల్లుపురానికి బయల్దేరాయి. అక్కడి నుంచి జిల్లాలోని బ్యాంకులకు కరెన్సీ పంపిణీ జరగాల్సి ఉంది. ఓ ట్రక్కులో సాంకేతిక సమస్య ఏర్పడడంతో తాంబరం వద్ద రెండు ట్రక్కులు ఆగిపోయాయి. జాతీయ రహదారిపై వెళుతున్న వీటికి 17 మంది పోలీసులు కాపలాగా ఉన్నారు. రూ.535కోట్ల కరెన్సీని తరలిస్తున్న ఓ ట్రక్కు నిలిచిపోయినట్టు క్రోమ్ పేట్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు మరింత భద్రతను కల్పించారు. తాంబరంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిద్ధ ప్రాంగణానికి ట్రక్కులను తరలించారు. తాంబరం అసిస్టెంట్ పోలీసు కమిషనర్ శ్రీనివాసన్ అక్కడకు చేరుకుని భద్రతను పర్యవేక్షించారు. సమస్యలేని ట్రక్‌ను భద్రత మధ్య అక్కడి నుంచి పంపించారు. ఓ ట్రక్‌లో సమస్యను మెకానిక్‌లు సరిచేయలేకపోవడంతో దాన్ని తిరిగి చెన్నైలోని ఆర్‌బిఐకి పంపించే ఏర్పాట్లు చేశారు.

# మెక్సికోలో వాణిజ్య బస్సు నుంచి 50 మంది వలసదారుల అపహరణ

**మెక్సికో, మే 18:** ఓ వాణిజ్య బస్సునుంచి 50 మంది వలసదారులు అపహరణకు గురయ్యారని, వారి ఆచూకీ కోసం మెక్సికన్ భద్రతా బలగాలు గాలిసున్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. సాన్‌లూయిస్ పోటోసిలో వలసదారులు కిడ్నాప్‌నకు గురయ్యారని అటార్నీ జనరల్ కార్యాలయం తెలిపింది. అయితే వలసదారుల కిడ్నాప్‌లో భాగంగా సదరు బస్సుకు చెందిన ఇద్దరు డ్రైవర్లు కూడా కనిపించడం లేదని, బస్సును మాత్రం మంగళవారం న్యూయివో లియాన్ ఉత్తర సరిహద్దులో కనుగొన్నా రని, వలసదారుల కిడ్నాప్ ఎప్పుడు జరిగిందో తెలియరాలేదని అటార్నీ జనరల్ కార్యాలయం పేర్కొన్నది. కిడ్నాప్‌నకు గురైన వలసదారులను కనుగొనేందుకు నేషనల్ గార్డ్ బలగాలను నియోగించినట్లు మెక్సికో ప్రెసిడెంట్ ఆండ్రెస్ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రడార్ మీడియాకు తెలిపారు. ఇదిలా ఉండగా 9 మంది వలసదారులను హొండు రాస్, వెనుజుయెలా నుంచి రక్షించినట్లు మంగళవారం న్యూయివో లియాన్‌కు చెందిన సెక్యూరిటీ ఏజెన్సీ ట్వీట్ చేసింది.



# కేసులవల్లనే డికెకు చేజారిన సిఎం పదవి!

**బెంగళూరు,మే 18:** కర్నాటక ముఖ్యమంత్రి పదవిపై ఇద్దరునేతలమధ్య సుదీర్ఘంగా కొనసాగిన పోటీ చివరకు సోనియా జోక్యంతో సద్దుమణిగిన సంగతి తెలిసిందే. సోనియా బుజ్జగింపుతో తగ్గడంతోపాటు మరి అంత మొండిపట్టుతో ఉండటం వల్ల పార్టీకి 2024 పార్లమెంటు ఎన్నికల్లోనూ నష్టం కలిగే అవకాశం ఉందని, వ్యక్తిగత ప్రయోజనాలకంటే పార్టీప్రయోజనాలే తనకు ముఖ్యమని చెప్పి డికెశివకుమార్ హైకమాండ్ ఆదేశాలను శిరసావహించారు. ఇందుకు ముఖ్యంగా మూడు కారణాలు కూడా లేకపోలేదు. పార్టీ విజయంకోసం ఆయన అవిరళ కృషిచేయడంతోపాటు విస్తారంగా వనరులు కూడా సమకూర్చారు. అందులో అధిష్టానం కూడా వ్యతిరేకించడం లేదు. అయితే శివకుమార్ ప్రస్తుతం ఆదాయపుపన్నుశాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కేసులు ఎదుర్కొంటున్నారు. అధికారికంగా నియమనిబంధనల ప్రకారం ఉన్న ఆస్తులకంటే ఎక్కువ వనరులు సమీకరించారని ఐటిశాఖ, ఇడి రెండూ కేసులునమోదుచేసాయి. ఇపుడు కేంద్ర ప్రభుత్వం ఈ రెండుకేసులను విస్తృత స్థాయిలో పరిశీలనచేసే అవకాశం కూడా లేకపోలేదు. ఈకేసులవల్ల ఇపుడు సీఎం పోస్టుకు డికెను ఎంపికచేస్తే వచ్చే 2024 ఎన్నికల్లో సమస్యలు ఎదురవుతాయని హైకమాండ్ భావించింది. దీనికితోడు 40శాతం కమిషన్ సర్కార్ అంటూ చేసిన ప్రచారంతోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో భారీ విజయాలను పోగుచేసింది. కొంతలో కొంత సుప్రీంకోర్టు ఆదేశాలు ఊరటనిచ్చాయి. సిబిఐ ఆయనకు ఇచ్చినస్టే ఉత్తర్వులను సవాల్‌చేసినా సుప్రీం తిరస్కరించింది. భవిష్యత్తులో డికె శివకుమార్‌కు ఇది ఎంతోకొంతప్రతికూలం అవుతుంది. దీనికితోడు సిబిఐ తదుపరి డైరెక్టర్‌గా కర్ణాటక డిజిపియే రానున్నారు. ఈ నిర్ణయంసైతం డికెఎస్‌కు కొంతమేర వ్యతిరేకం అవుతుందని అంచనా ఉంది. ఇక సిద్దరామయ్యపరంగా మాస్ ఫాలోయింగ్ ఎక్కువ ఉన్న నాయకుడు. సీనియర్ నాయకులందరి మద్దతు ఉంది. అన్ని ప్రాంతాల నాయకులతో మంచి సంబందాలున్నాయి. ఆయన హుందాతనం అనుబవంతోనే పూర్తిస్థాయి ముఖ్యమంత్రిగా పనిచేసారు. మచ్చలేని నాయకుడుగాపేరున్నందువల్లనే ఆయన పేరు సీఎం రేసులో ముందు నిలిచింది. అనేక మంది మాజీ మంత్రులుసైతం ఆయనకే మద్దతు తెలిపారు. ఇక శివకుమార్‌పరంగాచూస్తే ఒబిసి వొక్కలిగ కులానికి చెందిన వ్యక్తి. ముఖ్యమంత్రిగా ఆయనపేరును ప్రకటించిన పక్షంలో ఇతర కులాలను నిర్లక్ష్యంచేసినట్లవుతుందని హైకమాండ్ భావించింది. అన్ని సామాజిక వర్గాల సమీకరణలతోనే పార్టీకి 42శాతం ఓట్లు లభించాయి. అందువల్ల ఇతరకులాల ఓట్లను చేజార్చుకునేందుకు పార్టీ సిద్ధంగా లేకపోవడం కూడా డికెకు కొంత ప్రతికూలత ఏర్పడింది. సిద్ధరామయ్యను సిఎంగాచేయడంవల్ల వొక్కలిగ కులస్తులను నిర్లక్ష్యం చేసారన్న భావనను కొట్టివేసేందుకు డిప్యూటీసిఎం, కెపిసిసిచీఫ్‌పదవితోపాటు కేబినెట్‌లో ఆయనతోపాటు ఆయనవర్గానికి ప్రాధాన్యత స్థానాలు ఇవ్వడం వంటివికూడా చేపట్టే ఆ అభిప్రాయం పోగొట్టు కుంటోంది. డికెశివకుమార్‌కు పార్టీచీఫ్, డిప్యూటీ సిఎం, ప్రాధాన్యతకలిగిన మంత్రిపదవి కోరుకోవడం ద్వారా పార్టీహైకమాండ్ వన్‌మాన్ వన్‌పోస్టు అన్న సిద్ధాంతాన్ని కూడా పక్కనపెట్టింది.

సిద్ధరామయ్య హయాంలో డికెకు కేబినెట్ పదవి ఇవ్వడానికిసైతం నిరాకరించారు. ఆతర్వాత మళ్లీ ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకున్నారు. అనేకమార్లు వెళ్లిన శివకుమార్‌కు కొందరు సీనియర్ నాయకులు పార్టీలో ఆయన్ను నియంత్రించాలన్న కసరత్తులు కూడా ఎదురయ్యాయి. సీనియర్లకు సిఎంరేసులో నెగ్గుకు రాగలడని, అడ్డంకిగా తమకు ఇబ్బంది అన్న భావనతో ఆయనపై ఇప్పటివరకూ సిఎంపోస్టుకాకుండా అడ్డుకో గలిగారని పార్టీ కేడర్ చెబుతోంది. అయితే దీనిపై పార్టీ హైకమాండ్ మాత్రం శివకుమార్ పార్టీలోను, కేబినెట్‌లోను కీలక వ్యక్తి, క్లిష్టసమయాల్లో అన్న నాయకుడని గుర్తించింది. అందువల్లనే నేరుగా సోనియా జోక్యంతో శివకుమార్ వెనక్కు తగ్గాల్సి వచ్చిందని పార్టీ ప్రతినిధులు చెపుతున్నారు. ఎంతైనా పార్టీముఖ్యం పార్టీకి ద్రోహం చేయనని చెపుతూ వచ్చిన శివకుమార్ కాంగ్రెస్‌కు విధేయుడైన సైనికుడని చెప్పకతప్పదు.

# అజ్మేర్‌సమావేశంలో పైలట్ గెహ్లోత్ వర్గాల ఘర్షణ

## పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగిన ఉద్రిక్తతలు

**జైపూర్, మే 18:** రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్; సచిన్‌పైలట్ వర్గాలమధ్య పోరు మరింత తీవ్రస్థాయికి చేరుతోంది. అజ్మేర్‌లో నిర్వహించిన పార్టీ సమావేశంలోనే పైలట్, గెహ్లోత్ వర్గాల నాయకులు వాగ్వాదాలకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఇరువర్గాల సీనియర్ నాయకుల జోక్యంతో సదుమణిగింది. నగరంలోని వైశాలినగర్ ప్రాంతంలో ఈసమావేశం నిర్వహించారు. ఎఐసిసి రాజస్థాన్ సహ ఇన్‌ఛార్జి అమృతాధావన్ అధ్యక్షతన ఈ సమావేశం జరగాల్సి ఉంది. కాగా సమావేశంలో ఇరువర్గాల నేతలు వాదులాడుకోవడంతో తీవ్రస్థాయి ఘర్షణకు దారితీసిందని క్రిస్టియన్‌గంజ్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ కరణ్‌సింగ్ తెలిపారు. సీట్ల కేటాయింపుపరంగా వాగ్వాదం జరిగిందని తెలుస్తోంది. అజ్మేర్‌సరస్ డైయిరీ ఛైర్మన్ రామచంద్ర చౌదరి, ఆర్‌టిడిసి ఛైర్మన్ ధర్మేంద్ర రాథోర్‌లకు చెందిన ఇరువర్గాల కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. ఒకరికి మద్దతుగా ఒకరు నినాదాలుచేసుకోవడం ప్రారంభించారు.ఇక అక్కడి నుంచి ఘర్షణ ప్రారంభం అయిందని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు విజయ్‌జైన్ తెలిపారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలను శాంతింపచేసినట్లు క్రిస్టియన్‌గంజ్ ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. బిజెపి ప్రభుత్వంలోజరిగిన అవినీతిపై విచారణజరిపించాలని, రాజస్థాన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌ను రద్దుచేసి పునర్నిర్మాణంచేపట్టాలని, ప్రభుత్వ పరీక్షలునిర్వహించి నియాకాలపరంగా నష్టపోయినవారికి పరిహారం చెల్లించాలని, పేపర్‌లీక్‌ల ద్వారా నష్టపోయిన అభ్యర్థులను ఆదుకోవాలని పైలట్ కాంగ్రెస్ ప్రభుత్వంపైనే యుద్ధంప్రకటించారు. తన డిమాండ్లు నెరవేరనిపక్షంలో రాష్ట్రస్థాయిలో ఉద్యమానికిసైతం వెనుకాడనని పైలట్‌ప్రకటించారు.

# రైతు కుటుంబలో పుట్టి స్వయం కృషితో రెండు సార్లు సిఎంగా ఎదిగిన నేత

**బెంగళూరు, మే 18:** కర్ణాటకలో అఖండ విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సిఎం అభ్యర్థిని ఖరారు చేసింది. రాష్ట్రంలో పాపులర్ నేతగా ఉన్న సిద్ధరామయ్య వైపే అధిష్ఠానం మొగ్గుచూపింది. దీంతో మరోసారి సిద్ధరామయ్య కన్నడ సిఎం పీఠంపై కూర్చోనున్నారు. ఈ మేరకు సిద్ధూ తన కొత్త జట్టుతో కలిసి మే 20న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన సిద్ధరామయ్య స్వయం కృషితో ఎదిగారు. మైసూరు సమీపంలోని సిద్ధరామనహుండిలో 1948 ఆగస్టు 12న జన్మించారు. తల్లిదండ్రులు నిరక్షరాస్యులు. రాష్ట్రంలో మూడో అతిపెద్ద సామాజిక వర్గమైనో కురుబ' ఒబిసి)కి చెందిన నేత. ఉన్నత చదువులు అభ్యసించిన సిద్ధరామయ్య మైసూరులో న్యాయవాదిగా, న్యాయశాస్త్ర ఉపన్యాసకునిగా పనిచేశారు. మరోవైపు రైతు ఉద్యమాల్లో పాలుపంచుకుంటూ ప్రముఖ రైతు నాయకుడు నంజుండస్వామి ప్రియ శిష్యుడిగా పేరుగాంచారు. ఆయన స్ఫూర్తితోనే 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా ఎన్నికై తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి రాజకీయ కృషీవలుడిగా అంచెలంచెలుగా ఎదిగారు.

**తొలి పోటీలోనే సంచలన విజయం**

1963లో చాముండేశ్వరి అసెంబ్లీ స్థానం నుంచి భారతీయ లోక్‌దళ్ అభ్యర్థిగా పోటీ చేసి సంచలన విజయం సాధించిన సిద్ధూ, ఆ తర్వాత జనతా పార్టీలో చేరారు. అప్పటి సిఎం రామకృష్ణ హెగ్డే మాతృభాష పరిరక్షణ కోసం స్థాపించినో కన్నడ కావలు సమితి' తొలి అధ్యక్షుడిగా సమర్థంగా పనిచేశారు. 1985 ఎన్నికల్లో గెలిచి హెగ్డే ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 1989 ఎన్నికల్లో ఓడిపోయారు. 1992లో జనతాదళ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1994 ఎన్నికల్లో గెలిచి దేవేగౌడ నాయకత్వంలోని జనతాదళ్ ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేశారు. దేవేగౌడ ప్రధాని పదవిని చేపట్టడంతో 1996లో జెహెచ్ పటేల్ సిఎం అయ్యారు. అనంతరం సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. జనతాదళ్ జెడిఎస్, జెడియూగా చీలిపోవడంతో సిద్ధరామయ్య దేవెగౌడ నాయత్వంలోని జెడిఎస్‌లో చేరి రాష్ట్ర అధ్యక్షుడయ్యారు. 1999 విధాన సభ ఎన్నికల్లో ఓడిపోయారు. 2004లో ఏర్పడిన కాంగ్రెస్, జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వంలో డిప్యూటీ సిఎంగా, ఆర్థిక మంత్రిగా సమర్థంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే దేవెగౌడ తన తనయుడు కుమారస్వామిని ముందుకు తెచ్చేందుకు 2006లో పార్టీ నుంచి సిద్ధరామయ్యను సస్పెండ్ చేశారు. దీంతో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. 2008 ఎన్నికల్లో గెలిచి సిఎల్పీ నేతగా ఎన్నికయ్యారు. 1983 నుంచి ఇప్పటి వరకు సిద్ధ్ధ మొత్తం 9 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

**13 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన అనుభవం..**

సిద్ధరామయ్య రాష్ట్ర రాజకీయాల్లో అశేష అభిమానుల్ని సొంతం చేసుకున్నారు. దేవరాజ్ అరసు తర్వాత ఐదేళ్ల పాటు సిఎంగా పనిచేసింది ఈయనే కావడం విశేషం. అహింద సముదాయానికి ప్రతినిధిగా ఉండేందుకు ఇష్టపడే సిద్ధూ జనతా పరివార్ నుంచి 2006లో కాంగ్రెస్‌లోకి వచ్చినా పార్టీ భావజాలాన్ని సులువుగానే ఆకళింపు చేసుకున్నారు.



జనతాదళ్‌లోనూ డిప్యూటీ సిఎంగా, ఆర్థికమంత్రిగా పనిచేసి ఇప్పటివరకూ 13 సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత కూడా ఆయనదే. మాట కఠినంగా ఉన్నా అభిమానుల మనసులు గెలిచిన సిద్ధూపై అవినీతి ఆరోపణలు కూడా పెద్దగా ఏమీ లేవు. 2013లో కాంగ్రెస్ 122 సీట్లతో విజయాన్ని అందించడంలో ఆయన పాత్రను విస్మరించని అధిష్టానం సిఎంగా ఆయనకే అవకాశం ఇచ్చింది. అధిష్టానం విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ఐదేళ్లపాటు రాష్ట్రంలో ఏ పార్టీ అమలు చేయనని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలపైనా ఆయనకు పట్టు ఉంది. అపారమైన రాజకీయ అనుభవం, పార్టీని, ప్రభుత్వాన్ని ఒంటిచేత్తో నడిపించే శక్తి ఆయనకు ఉంది. అధిష్టానం కూడా తన నిర్ణయాన్ని కాదనలేని వాతావరణాన్ని ఆయన సృష్టించుకున్నారు. ఈ ఎన్నికల్లోనూ డికె శివకుమార్‌తో సిఎం విషయంలో పోటీ ఉన్నా, ఐక్యంగా పనిచేసి పార్టీని గెలిపించడంలో రికార్డు విజయాన్ని సాధించ డంలోనూ సిద్ధూ కీలక పాత్ర పోషించారు. దీంతో సిద్ధూనే సిఎం పీఠం వరించింది.

# టాటాగ్రూప్‌చైర్మన్‌కు ఫ్రాన్స్ 'లెజియన్‌డి ఆనర్' పురస్కారం



**న్యూఢిల్లీ, మే 18:** టాటాగ్రూప్ ఛైర్మన్ నటరాజన్‌చంద్రశేఖరన్‌కు ప్రతిష్టాత్మక ఫ్రాన్స్ పురస్కారం లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారం లెజియన్ డి ఆనర్ పురస్కారం అందుకున్నారు. ఫ్రాన్స్‌లోని యూరోప్, విదేశీ వ్యవహారాల మంత్రి కేథరైన్ కోలోన్నా చేతులమీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. 59 ఏళ్ల చంద్ర శేఖర్ భారత్‌ఫ్రాన్స్‌లమధ్య వాణిజ్యం బలోపేతం కావడానికి విశేష కృషిచేసారు. వాణిజ్య పరంగాను, ఇతర బిజినెస్‌గ్రూపులను సమిష్టిగ ఏకీకృతంచేయడంలో చంద్రశేఖరన్ విశేషకృషిచేసినట్లు ఫ్రాన్స్ మంత్రి అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరన్ భార్య లలిత, కుమారుడుప్రణవ్‌లు కూడా పాల్గొన్నారు. ఫ్రాన్స్ భారత్ భాగస్వామ్యంలో టాటాగ్రూప్‌ఎంతో కీలకంగాపనిచేస్తోందని, చంద్రశేఖరన్ ఫ్రాన్స్‌కు నిజమైన స్నేహితుడని మంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. మొత్తం 150 మంది సిఇఒలు, బిజినెస్ లీడర్లు ఈసదస్సులో పాల్గొన్నారు. వీరిలో ఇండోఫ్రెంచ్‌కంపెనీలు విభిన్న రంగాల్లో ఉన్న ప్రతినిధులు ఎక్కువ మంది హాజరయ్యారు. ఏరోస్పేస్; రక్షణరంగం, మొబిలిటీ, ఇంధనం, వినియోగరంగ ఉత్పత్తులు, అగ్రో పారిశ్రామికరంగం, లగ్జరీ విభాగాలకు చెందిన పలువురుప్రతినిధులు పాల్గొన్న సమావేశంలో చంద్రశేఖరన్‌కు ఈ పురస్కారం ప్రధానంచేసారు.

# కాంగ్రెస్‌కు భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు!

## డిప్యూటిసిఎం ఇవ్వకపోవడంపై మాజీ డిప్యూటి పరమేశ్వర

**బెంగళూరు,మే 18:** కర్ణాటకలో ఒక దళితనేతకు డిప్యూటిసిఎం పదవి కేటాయించనిపక్షంలో భవిష్యత్తులో పార్టీకి ఇబ్బందులు ఎదురవుతాయని, ఆపరిణామాలను హైకమాండ్ ఎదుర్కోనాల్సి ఉంటుందని మాజీ డిప్యూటిసిఎం సీనియర్ నాయకుడు జిపరమేశ్వర పేర్కొన్నారు. 71 ఏళ్ల జి పరమేశ్వర కర్ణాటకలోజెడిఎస్, కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వంలో డిప్యూటి సిఎంగా పనిచేసారు. అంతేకాకుండా కర్ణాటక కాంగ్రెస్ కమిటీకి సుదీర్ఘకాలం పాటు అంటే ఎనిమిదేళ్ల పాటు అధ్యక్షుడిగాకూడా పనిచేసారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, డిప్యూటి సిఎంగా డికెశివకుమార్‌ఒక్కరినే ప్రకటిం చడం పట్ల ఆయన అలకవహించారు. అంతేకాకుండా కర్ణాటక డిప్యూటిసిఎంగా తాను ఒక్కడిని మాత్రమే ఉండాలన్న షరతును కూడాపెట్టడంతో ఒకే ఒక్క డిప్యూటిసిఎం పదవిని కేటాయించారు. దీనిపై మాజీ డిసిఎం పరమేశ్వర మాట్లాడుతూ శివకుమార్‌పరంగా ఆయన చెప్పింది సబబేనని హైకమాండ్ పరిధిలో చూస్తే దళితులకు సైతం సముచిత స్థానం కేటాయించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. కర్ణాటకలో దళితులు తమ సామాజిక వర్గానికి హైకమాండ్ ప్రాధాన్యత ఇస్తుందన్న నమ్మకంతో ఉన్నారని చెపుతూ హైకమాండ్‌కు భవిష్యత్తులో చిక్కుసమస్యలనే తెస్తుందన్నారు. ఈపరిస్థితుల్లో హైకమాండ్ ఒక నిర్ణయానికి రాకపోతే సహజంగానే ప్రతిస్పందనలు ఉంటాయని, ఈ సమస్యను సర్దుబాటుచేయడం మంచిదవుతుందని ఆయన హెచ్చరిక ధోరణిలో పేర్కొన్నారు. లేనిపక్షంలో పార్టీకి చిక్కులు తెస్తుందని, హైకమాండ్ అర్థంచేసుకుని పరిష్కరించాలనిసూచించారు. కర్ణాటక సిఎం, డిప్యూటిసిఎం రెండింటికీ తానుసైతం రేసులో కొనసాగానని వాస్తవమేనని అన్నారు. అయితే ఇపుడు హై కమాండ్ నిర్ణయాన్ని ఆమోదించి పాటించాల్సిందేనన్నారు. రానున్న రోజుల్లో దళితులకు ఎంతమేర ప్రాధాన్యత ఇస్తారో చూడాలని ఆయనఅ న్నారు.




ఇప్పటికిప్పుడు ఇద్దరితోనే ప్రకటించారని, కేబినెట్ విస్తరణలో ఏ ా ం ు ం న్యాయంచేస్తారనే భావిస్తున్నట్లు తెలిపారు. పరమేశ్వర కర్ణాటకలోని తుమకూరుజిల్లాలోని కో ంా ట ేగ ేం స్థానంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కెపిసిసి అధ్యక్షుడిగా ఉన్నపుడే 2013 ఎన్నికల్లో ఓటమి చవిచూసారు. అప్పుడు కూడా సిఎం పదవిరేసులోకి వచ్చారు. అయితే ఓటమి పాలవడంతో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. సిద్దరామయ్య ప్రభుత్వంలో మంత్రిగాపనిచేసారు. దళితకోటాలో తాము ప్రాధాన్యత ఇవ్వాలని కోరామనని అయితే హై కమాండ్ భవిష్యత్తు నిర్ణయాలు ఏమిటన్నది వేచి చూడాల్సిందేనన్నారు. ఒక్కరేపదవిలో ఉండాలని, మరెవ్వరూ ఉండకూడదన్న వాదన సరికాదని డికెశివకుమార్‌పై పరోక్షంగా విమర్శలు చేసారు. పార్టీకోసం అందరూ పనిచేసినవారేనని, అధికారంలోకి రావడానికి అందరికృషి ఉందన్నారు. దళితులు, లింగాయత్‌లు, మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి నిలిచారని, కాంగ్రెస్ పార్టీ 51 దళిత ఎమ్మెల్యేల్లో 35స్థానాలు గెలిచిందని గుర్తుచేసారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 899, మృతులు 13

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,84,058

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 899 కేసులు నమోదయ్యాయి. మృతి 13 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,84,058కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,42,065మంది కోలుకోగా 10,179మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,814చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,584కి చేరగా,80,19,402మంది వరకు కోలుకున్నారు.1,48,547మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,04,252కి చేరింది.అందులో 68,29,124మంది కోలుకున్నారు. 71,909 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,933కి చేరింది. అందులో 40,47,312మంది కోలుకున్నారు. 40,353మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,352కి చేరింది. అందులో 35,72,022మంది కోలుకున్నారు.



# అమెజాన్ అడవుల్లో కూలిన విమానం

## 17 రోజుల తర్వాత సురక్షితంగా నలుగురు పిల్లలు

**న్యూయార్క్, మే18:** భూమి మీద నూకలుంటే ఎంత పెద్ద ప్రమాదం నుంచైనా బతికి బట్టకట్టవచ్చు. ఇది మన పెద్దలు చెప్పే సామెత. అచ్చం అలాంటి సంఘటనే కొలంబియాలో జరిగింది. విమానంలో వెళుతుండగా అది అమెజాన్ అటవీ ప్రాంతంలో కూలడంతో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 11 నెలల చిన్నారి సహా మరో ముగ్గురు పిల్లలు ప్రాణాలతో బయటపడ్డారు. సహాయక చర్యలు చేపట్టిన కొలంబియా సైన్యం వారిని 17 రోజుల తర్వాత సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు. విమానంలో మొత్తం ఏడుగురు ప్రయాణిస్తుండగా ప్రమాదంలో ముగ్గురు మరణించారు. ఇందులో మిగిలిన నలుగురు చిన్న పిల్లలే కావడం గమనార్హం. వీరిలో 13 ఏళ్లు, 9 ఏళ్లు, 4 ఏళ్ల పిల్లలతో పాటు 11 నెలల చిన్నారి ఉంది. విమాన ప్రమాదంలో ఈ చిన్నారులు ప్రాణాలతో బయట పడటం అందర్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది. అయితే వీరు ప్రమాదం నుంచి బయటపడినట్లు విమాన పైలట్ సైన్యానికి చెప్పి తుది శ్వాస విడిచినట్లు విమాన యజమాని తెలిపారు. నలుగురు పిల్లలు సురక్షితంగా ఉన్నారని వారు పడవ ద్వారా నది ఆవలి ఒడ్డుకు వెళ్లినట్లు చెప్పాడని చెప్పారు. అయితే ఆ నలుగురు చిన్నారులను గుర్తించినట్లు సైన్యం అధికారిక ప్రకటన విడుదల చేయలేదని స్థానిక మీడియా వెల్లడించింది. విమానం కూలిన ఘటనపై కొలంబియన్ ప్రభుత్వం సహాయక చర్యలకు ఆదేశించింది. రంగంలోకి దిగిన మూడు సైనిక హెలికాప్టర్లు అమెజాన్ అడవుల్లో శోధన చేశాయి. దీంతో 100 మందికిపైగా సైనికులు, స్నిఫ్ఫర్ డాగ్స్ సహాయంతో అమెజాన్ అడవుల్లో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. సైన్యం మూడు మృతదేహాలను కనుగొంది. ఇందులో ఒకరు విమాన పైలట్ కాగా మరో ఇద్దరు ప్రయాణికులు ఉన్నారు. మృతుల్లో ఉన్న ఒక మహిళ ప్రస్తుతం దొరికిన నలుగురు పిల్లలకు తల్లి అని గుర్తించారు. గాలింపు చర్యలకు సంబంధించి భద్రతా బలగాలు మే 17న కొన్ని పొటోలు విడుదల చేశాయి. ఇందులో చెట్లపైన ఉన్న కొమ్మల మధ్యలో తలకు కట్టుకునే వస్త్రం లభించింది. చిన్నపిల్ల పాలడబ్బా, ఫ్రూట్స్ లభ్యమయ్యాయని తెలిపారు. ఈ ఘటనపై కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ట్విటర్ వేదికగా స్పందించారు. సైన్యం చేపట్టిన ముమ్మర గాలింపు తర్వాత నలుగురు చిన్నారులను సురక్షితంగా వెలికి తీశామని తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 68.85 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు

## 68.76 లక్షలకు చేరుకున్న వైరస్ మరణాలు

**జెనీవా, మే 18:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. వైరస్‌కు తోడు ఇన్‌ఫ్లుయేంజాకేసులు కూడాపెరుగుతుండటంతో పలురకాలుగా ఉప వేరియంట్లు వెలుగులోకి రావడంతోప్రజల్లో కంగారు పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 68.85 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.76 లక్షలమంది చనిపోయారు. మరో 38,578 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 20.57 లక్షలమందిచనిపోయారు. మరో 5905 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51 కోట్లకుపైగా ఉంటే మరో 19.91 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.64 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 16.31 లక్షలమందిచనిపోయారు. మరో 6310 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.22 కోట్లకపైగా నమోదుకాగా మరో 25.49 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.72 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,603 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమంది చనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8.57 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో బాధపడుతున్నారు.

# ఇమ్రాన్‌ను 31 దాకా అరెస్టు చేయొద్దు:కోర్టు



**ఇస్లామాబాద్, మే 18:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై మే 9 తర్వాత దాఖలైన ఏ కేసులోనూ మే 31 వరకు అరెస్ట్ చేయొద్దని పాకిస్తాన్ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ చీఫ్ ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వం తనను మళ్లీ అరెస్టు చేయబోతుందనే అనుమానంతో కోర్టును ఆశ్రయించారు. ఇమ్రాన్ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఇమ్రాన్‌ఖాన్, ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాదనలు విన్న జస్టిస్ మియాంగుల్ హాసన్ ఔరంగజేబ్ ఖాన్ ఇమ్రాన్ విజ్ఞప్తిని అంగీకరించారు. ఈ వాదనల సమయంలో ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు హాజరు కాలేదు. ఆయన తరఫున గోహర్ ఖాన్ వాదనలు వినిపించారు. ఇమ్రాన్‌ఖాన్‌పై నమోదైన అన్ని కేసుల వివరాలను కోరుతూ పిటిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారిస్తోంది. పిటిఐ చీఫ్‌పై దేశవ్యాప్తంగా 100కు పైగా కేసులు నమోదయ్యాయని ఖాన్ పార్టీ చెబుతోంది. అల్ ఖాదిర్ ట్రస్ట్ అవినీతి కేసులో ఇమ్రాన్ ఖాన్‌కు ఇస్లామాబాద్ హైకోర్టు గత శుక్రవారం రెండు వారాల పాటు ప్రొటెక్టివ్ బెయిల్ మంజూరు చేసింది. మే 17 వరకు దేశంలో ఎక్కడా నమోదైన కేసులోనూ ఆయన్ను అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇచ్చింది. ఇస్లామాబాద్ హైకోర్టు కూడా అలాంటి కేసులకు సంబంధించిన అన్ని వివరాలను అందించాలని ఆదేశించింది. దీంతో ఇమ్రాన్ ఖాన్‌కు కొంత ఊరట లభించింది. మే 9న ఇస్లామాబాద్ హైకోర్టు ప్రాంగణంలో ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టు చేశారు. అయితే ఆయన్ను అరెస్టు చేయడం చట్టవిరుద్ధం అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 10వ తేదీన కోర్టు తీర్పు వెల్లడించింది. అప్పుడు ఆయనకు బెయిల్ లభించినా మళ్లీ అరెస్ట్ చేస్తారన్న భయంతో గంటల తరబడి హైకోర్టు ఆవరణలోనే ఉన్నారు. శనివారం లాహోర్ ఇంటికి వెళ్లినట్లు అక్కడి మీడియా సంస్థలు ప్రసారం చేశాయి.

# జ్ఞానవాపి శివలింగం కార్బన్ డేటింగ్ మసీదు కమిటీ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ



**న్యూఢిల్లీ, మే 18:** ఉత్తరప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో కనిపించిన శివలింగం వయసును నిర్ధారించేందుకు కార్బన్‌డేటింగ్ నిర్వహించాలని అలహాబాద్ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను జ్ఞానవాపి మసీదు నిర్వహణ కమిటీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. గత ఏడాది నిర్వహించిన వీడియోగ్రాఫిక్ సర్వేలో ఈ శివలింగం బయటపడిన సంగతి తెలిసిందే. అయితే ఇది శివలింగంకాదని, ఫౌంటెన్ అని ముస్లిం పక్షం వాదిస్తోంది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారించాలని జ్ఞానవాపి మసీదు నిర్వహణ కమిటీ తరఫున సీనియర్ అడ్వకేట్ హుజెఫా అహ్మది భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనాన్ని కోరారు. అపీలు పెండింగ్‌లో ఉండగా అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, తీర్పు రిజర్వు అయి, పెండింగ్‌లో ఉన్నప్పుడు కార్బన్ డేటింగ్ కోసం మరో దరఖాస్తు దాఖలు చేశారని చెప్పారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపేందుకు సిజెఐ మొగ్గు చూపారు. కానీ అదే రోజు సైంటిఫిక్ సర్వే ప్రారంభమవుతుందని హుజెఫా చెప్పడంతో, దీనిపై మే 19న విచారణ జరుపుతామని చెప్పారు. అంతకుముందు హిందూ పక్షం కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అలహాబాద్ హైకోర్టు తీర్పుపై కెవియట్ దాఖలు చేసింది. హైకోర్టు మే 12న ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలయ్యే పిటిషన్లపై వాదన వినకుండా ఆదేశాలను జారీ చేయరాదని కోరింది.

# రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, వైన్, మైనింగ్ దోపిడీ కొనసాగుతోంది

## ఏవరో రాయి వేస్తే దానిపై టెంకాయకొట్టే జగన్‌రెడ్డి అభివృద్ధి ఎక్కడ?

## శిలాఫలకాలను పేర్లు మార్చినంత మాత్రాన అభివృద్ధి అంటారా?

## రాయలసీమ ప్రాజెక్టులను సంరక్షిస్తాం

## యువగళం పాదయాత్రలో నారా లోకేష్

**నంద్యాల, మే 18, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో యువగళం పాదయాత్ర రసవత్తరంగా ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. గురువారం నంద్యాల నియోజకవర్గ పరిధిలోని కానాల, రైతునగరం, జూలేపల్లె, పసురపాడు గ్రామాల మీదుగా తెల్లపురి రాయపాడు గ్రామాల్లో నారా లోకేష్ టిడిపి కార్యకర్తలు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆత్మీయ ప్రజానీకం స్వాగత దోరణి పలికి రోడ్ల వెంబడి పూలవర్షం కురిపించారు. కానాల గ్రామంలో టిడిపి ప్రభుత్వంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రూ.5 కోట్ల రూపాయలతో ఈప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన శిలాఫలకాల వద్ద నిలబడి రోడ్ల దృశ్య ఫలను సెల్ఫీ రూపంలో చూపించి జగన్‌రెడ్డికి సెల్ఫీ సవాలు విసిరారు. అభివృద్ధి అంటే ఇలా ఉండాలి కానీ ఒకరు చేసిన అభివృద్ధిని శిలాఫలకాలు మార్చి పేరుమార్చుకున్నంత మాత్రాన దాన్ని అభివృద్ధి అనరు జగన్‌రెడ్డి అంటూ విమర్శించారు. కానాల గ్రామంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 3 వేల మంది రైతులు కానాల, గోస్పాడు, ఎం కృష్ణాపురం, జిల్లెల, జూలేపల్లె తదితర గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రశ్నలు సంధించారు. లోకేష్ సమాధానాలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వల్ల ఈప్రాంతంలో భూమి నిస్సారవంతమయిపోతుందని సేంద్రియ వ్యవసాయంపై ఈ ప్రభుత్వం వస్తే ఏమిచేస్తుందని రైతు ప్రశ్నించారు. అనంతరం రాయలసీమలో ఉన్న ప్రాజెక్ట్‌ల గురించి ఎం కృష్ణాపురం గ్రామానికి చెందిన ఉప్పలపాటి బాలీశ్వర్‌రెడ్డి సుదీర్ఘంగా సమస్యను వివరించారు. సార్ ఈప్రాంతంలో సిద్దేశ్వరం అలుగు నిర్మాణం వద్ద బ్రిడ్జి కడితే ఈప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుందని రాయలసీమలో జరుగుతున్న నీటి పారుదల ప్రాజెక్ట్‌లపై సుదీర్ఘంగా వివరించారు. నారా లోకేష్ మాట్లాడుతూ మీరు సార్ అని అనవద్దని మనమదా అను లేదా లోకేష్ అని పిలువు అని చెప్పడంతో ఆప్రాంతమంతా నవ్వుల వర్షం కురిసింది. రాయలసీమ ప్రాంతాన్ని టిడిపి ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం ఈప్రాంత సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నంద్యాల్లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ నంద్యాల ఎమ్మెల్యే శిల్పాపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూడువేల ఎకరాల్లో పారిశ్రామిక జోన్‌గా చేసి సెజ్ రైతుల పొలాలను నాశనం చేశారని ఎమ్మెల్యే, ఎంపీ పొలాలు సేఫ్ జోన్‌లో ఉండేవిధంగా చేసుకోవడం వారి అంతర్యమేమిటని ప్రశ్నించారు. రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో రైతులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. లక్షలాది ప్రజాధనాన్ని దిగమింగిన అవినీతి అనకుండా తాను ఓక పేదవాడిని అని అంటున్నారంటూ జగన్‌రెడ్డి పై సెటైర్లు వేశారు. జగన్‌రెడ్డి నీ గుగుల్‌మ్యాప్ చెప్పు నీవు అధికారంలోకి వచ్చిన 2019 వరకు నీ తాడేపల్లి ప్యాలెస్ వద్ద అమరారెడ్డి కాలనీ అని ఒకకాలనీ ఉండేది సుమారు 1000 పేద కుటుంబాలు అక్కడ నివసించేవి నువ్వు అధికారంలోకి రాగానే నీ తాడేపల్లి ప్యాలెస్‌కు రాజమార్గం కావాలని చెప్పి ఆ పేద కాలనీని రాత్రికి రాత్రే మాయం చేసింది నిజం కాదా చెప్పు జగన్‌రెడ్డి అని ప్రశ్నించారు. నువ్వు అబద్దం చెబుతావని తాజా గుగుల్‌మ్యాప్ కూడ చూపిస్తున్నాను ఆ కాలనీ ఏమైందో నువ్వు చెప్పగలవా అంటూ నీవు పేద గురించి మాట్లాడటానికి నీకు అర్హత ఉందా అంటూ నిప్పులు చెరిగారు. యాతం ఫంక్షన్‌హాల్ నుంచి 103వ రోజు యువగళం పాదయాత్ర పూర్తిచేసుకున్న 1300 కిలోమీటర్ల మైలురాయి చేరుకున్న నారా లోకేష్ మజిలికి గుర్తుగా శంకుస్థాపన రాయిని ప్రారంభించారు.



# విశాఖపై మత్తు పడగ!

## ఖరగ్పూర్ నుంచి విశాఖకు మత్తు ఇంజెక్షన్లు - పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాలతో రంగంలోకి ఎస్ఈబి, టాస్క్‌ఫోర్స్ - డ్రగ్స్ రవాణా, విక్రయాలపై నిఘా - సీతమ్మధార, పిఎంపాలెం, అల్లిపురం ప్రాంతాల్లో దాడులు - 8 మంది డ్రగ్ పెడ్లర్స్ అరెస్ట్- 7 వేల పెంటజోసిన్, లాక్టేట్ ఇంజక్షన్లు, 42 కేజీల గంజాయి, 8 సెల్‌పోన్లు, రూ. 7వేలు స్వాధీనం



**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త):** భవిష్యత్‌కు పునాది వేసుకోవాల్సిన యువత అసాంఘిక కార్యకలాపాల వైపు మొగ్గు చూపుతూ జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారు. మత్తుకు బానిసవుతూ చెడుమార్గం వైపు వెళ్తున్నారు. ఆ తరహా యువత అవసరాన్ని ఆసరా చేసుకొని కొందరు మాత్రలు, ఇంజక్షన్ల రూపాల్లో డ్రగ్స్ విక్రయాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. విశాఖ నగరంలో డ్రగ్స్ అమ్మకాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీసులు మత్తు ఇంజక్షన్లు విక్రయిస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేశారు. గురువారం విశాఖ సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ త్రివిక్రమ వర్మ డిసీపీలు ఆనందరెడ్డి, విద్యాసాగర్ నాయుడు, నాగన్నలతో కలిసి వివరాలను వెల్లడించారు. రైల్వే క్వార్టర్స్‌లో ముగ్గురు అరెస్ట్ వెస్ట్‌బెంగాల్, ఒడిశా ప్రాంతాల్లో మత్తు ఇంజెక్షన్లు తక్కువ ధరకు కొనుగోలు చేసే విశాఖ నగరంలోని యువతకు అమ్ముతున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసలు అల్లిపురం ప్రాంతంలో నిఘా వేశారు. ఈమేరకు అల్లిపురం రైల్వే క్వార్టర్స్ ప్రాంతంలో మత్తు ఇంజెక్షన్లు విక్రయిస్తున్న కల్లా హరి పద్మ రాఘవరావు అలియాస్ భీమిలి హరి, పబ్బితి రవి, కాటా చిరంజీవి అనే డ్రాగ్ పెడ్లర్స్‌ను అదుపులోకి తీసుకొన్నారు. వారి నుంచి 2100 పెంటజోసిస్ లాక్టేట్ ఇంజెక్షన్లు, 21 కేజీల గంజాయి, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసులో ప్రమేయమున్న పితాని అప్పలరాజు అలియాస్ చిన్ని, పితాని రవి, శ్యామ్, వానపల్లి జగదీష్‌లను అరెస్ట్ చేయాల్సి ఉంది. బీమ్లా కందేవాల అనే వ్యక్తి నుంచి ఒక ఇంజెక్షన్ బాక్స్‌ను రూ. 2500లకు కొని ఒక్కో ఇంజక్షన్‌ను రూ. 250 నుంచి రూ. 300 వరకు విక్రయిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. అల్లిపురంలో ముగ్గురు అరెస్ట్ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి అల్లిపురం ప్రాంతంలో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్టు సమాచారం అందుకొన్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం నిఘా వేసి సాయి సరస్వతి లాడ్జి దగ్గర, అల్లిపురం ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఈమేరకు డ్రగ్స్ విక్రయిస్తున్న బోద శ్రీను అలియాస్ లారా, బోధ లక్ష్మి, గొల్ల వెంకటసాయిలను అదుపులోకి తీసుకొని వారి నుంచి 2050 పెంటజోసిన్ లాక్టేట్ ఇంజక్షన్లు, 21 కేజీల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు, రూ. 7 వేలు స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసులో ఖరగ్పూర్‌కి చెందిన దుర్గప్రసాద్‌ను అరెస్ట్ చేయాల్సి ఉంది. సీతమ్మధార, పిఎంపాలెంలో ఇద్దరు అరెస్ట్ ఆస్పత్రుల్లో శస్త్రచికిత్సలు చేసే సమయంలో రోగులకు నొప్పి తగ్గడానికి ఇచ్చే ఇంజక్షన్లను అనధికారికంగా కొందరు డ్రగ్స్ పెడ్లర్స్ విక్రయాలు జరుపుతున్నట్టు సమాచారం అందుకొన్న స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు సీతమ్మధార పెందుర్తి ఎస్ఈబి పోలీస్ స్టేషన్ల పరిధిలో నిఘా పెట్టారు. ఈమేరకు కనకపు వీధి, సీతమ్మధారలో మత్తు ఇంజెక్షన్లు విక్రయిస్తున్న పాత నేరస్తుడు వెస్ట్ బెంగాల్, ఖరగ్పూర్‌కు చెందిన గుంటు ఉమా మహేష్‌ను అదుపులోకి తీసుకొని 3000 పెంటజోసిన్ లాక్టేట్ ఇంజక్షన్లను స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసులో ప్రమేయమున్న ఖరగ్పూర్‌కు చెందిన బిమల్‌ను అరెస్ట్ చేయాల్సి ఉంది. పిఎంపాలెం, మధురవాడ ప్రాంతంలో మత్తు ఇంజెక్షన్లు విక్రయిస్తున్న బెవర వెంకటేష్‌ను అరెస్ట్ చేసి అతని నుంచి 100 పెంటజోసిన్ లాక్టేట్ ఇంజక్షన్లను స్వాధీనం చేసుకొన్నారు. నిందితులు ఖరగ్పూర్ నుంచి తక్కువ ధరకు ఇంజెక్షన్లను కొనుగోలు చేసుకొని ఒక్కో ఇంజెక్షన్ రూ. 300లకు విక్రయిస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు. అలాగే డ్రగ్స్‌కు అలవాటుకు పడిన 15 మందికి మార్పు కార్యక్రమం ద్వారా కౌన్సెలింగ్ చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.

శస్త్రచికిత్సలు చేసే సమయంలో ఉపయోగించే డ్రగ్‌మత్తు పదార్థాలకు మనిషి ఒక్కసారి అలవాటు పడితే ఆ అలవాటు నుంచి దూరం కావడం అసాధ్యం. ఆ మత్తుకు బానిస కావాల్సిందే. కేవలం మత్తును ఆస్వాధించడం కోసం ఆస్పత్రుల్లో శస్త్రచికిత్సలు చేసే సమయంలో రోగులకు నొప్పి తగ్గడానికి ఇచ్చే కొన్ని రకాల ఇంజక్షన్లను అధికారికంగా ఉపయోగిస్తునట్టు పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ పేర్కొన్నారు. ఆ విధమైన డ్రగ్స్‌కి అలవాటు పడిన యులత అవసరాలను ఆసరాగా తీసుకుని డ్రగ్ పెడలర్స్ అనధికారికంగా ఖరగ్పూర్ నుంచి మత్తు ఇంజెక్షన్లను రవాణా జరిపి విశాఖలో యువతకు విక్రయిస్తున్నట్టు తెలిపారు. ఈ విధమైన మత్తు అలవాటు ప్రమాదకరమని అన్నారు.

డోసు ఎక్కువైతే ప్రాణాలు పోయే అవకాశం ఉన్నాదని అలాగే లేని పోనీ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. కావున మత్తు ఇంజెక్షన్లకు అలవాటు పడొద్దని సూచించారు.

# మత్స్యకార సంఘ నేతలతో చంద్రబాబు భేటీ

**విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త** విశాఖలో మత స్యకారులు, మత్స్యకారులు సంఘం నాయకులతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు గురువారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం తిక్కవారిపాలెం ఎంపిటీసీ, వైసీపీ నేతలు చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ అన్ని వర్గాలను దెబ్బతీసిన వ్యక్తి సైకో ముఖ్యమంత్రి అని అన్నారు. సముద్రంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారులకు డెత్ సర్టిఫికేట్ సకాలంలో అందిస్తామని తెలిపారు. మత్స్యకారుడిని అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వం టీడీపీ అని తెలిపారు. ఈ ప్రభుత్వ హయాంలో మత స్యకారులకు రూ. 10,000 తప్ప ఏదైనా ఇచ్చారా అని ప్రశ్నించారు.

ముద్దులు పెట్టి తల నిమిరిన జగన్ ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారని చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపును సహించలేని చంద్రబాబు : మంత్రి మేరుగ నాగార్జున



**విజయవాడ, మే18,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో పేదలకు ఇళ్ళ స్దలాల కేటాయింపును విపక్షనేత చంద్రబాబు ఏ మాత్రం తట్టు కోలేక పోతున్నారని రా ష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగు నాగార్జున వ్యాఖ్యానించారు. పేదలకు ఇచ్చిన స్దలాల్లో సమాధులు కట్టుకోవాలంటూ అత్యంత హీనభావంతో మాట్లాడారన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ళ స్దలాలు ఇస్తే సమాజిక సమతుల్యత దెబ్బతింటుందని చంద్రబాబు అనుచరణగణంతో మాట్లాడించేరానన్నారు. ఎస్సీ. ఎస్టీ, బీసీ, అగ్రవర్ణ పేదలకు ఇచ్చే స్దలాలు. ఇళ్ళు సమాధులా అని ప్రశ్నించారు. టీడీపీ హయంలో పేదలకు రెండు సెంట్ల ఇళ్ళ స్దలము ఇచ్చామని కోతులు కోస్తున్నాడన్నారు. ఆయన తన హయంలో ఎంతమంది పేదలకు ఇళ్ళు కట్టించి ఇచ్చాడన్నారు. చంద్రబాబు, ఫ్యూథల్ భావజాలంలో మార్పు రాలేదన్నారు. సీఎం జగన్ నేతృత్వంలోని తమ ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. ఈ విషయాన్ని తాము ధైర్యంగా చెప్పగలమన్నారు. చంద్రబాబు దమ్ముకు, ధైర్యం ఉంటే, సిగ్గుంటే తాను ఫ్యూడల్ వ్యవస్దకు, పెత్తందారులకు బానిస అన్నారు. చంద్రబాబు పార్టీని వచ్చే ఎన్నికల్లో సమాధి చేయాలన్నారు. చంద్రబాబు మాటలు నమ్మితే ఎటువంటి పరిస్దితులను గతంలో ఎదుర్కొన్నారో ఎస్సీ. ఎస్టీ. బీసీ, మైనార్టీ నాయకులకు తెలుసునన్నారు. సీఎం సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే వాటిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాడన్నారు. టీడీపీ అభివృద్ధి నిరోధక పార్టీ అన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సిగ్గుమాలిన తనంతో మాటా్లడుతున్నాడన్నారు. ఈ పెత్తందారులకు పేదలకు గట్టిగా బుద్ది చెబుతారన్నారు. ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టులో పేదలకు అనుకూలరీతిలో తీర్పు రావడాన్ని చంద్రబాబు తట్టుకోలేక పోయాడన్నారు. ఈ నిజాన్ని రాయడానికి మనస్సు ఇచ్చగించని చంద్రబాబు అనుకూల మీడియా డొంక తిరుగుడురాతలు రాసిందన్నారు.

# సిద్దేశ్వరం అలుగుతో సీమకు వెలుగు

## బొజ్జా దశరథరామిరెడ్డి - రాయలసీమ సాగునీటి సాధన సమితి

**అనంతపురం, మే 18 ప్రభాతవార్త బ్యూరో** సిద్దేశ్వరం ఆలుగు నిర్మాణంతో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు శాశ్వత నీటి పరిష్కారం లభిస్తుందని సీమ జలసమస్యల సమాలోచనలో ముఖ్య అతిథిగా పాల్గొన్నరాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. కృష్ణానది నుంచి వృథాగా సముద్రం పాలవుతున్న జలాలను ఎల్లవేళలా సీమ అవసరాల వినియోగానికి సిద్దేశ్వరం అలుగు అండగా నిలుస్తుందన్నారు. మే 31న సిద్దేశ్వరం జల జాగరణ దీక్షను జయప్రదం చేయాలని కోరారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో గురువారం వేమన అధ్యక్షతన, అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి అధ్యక్షతన కొనసాగిన ఈ సమావేశంలో మాట్లాడుతూ.. కర్ణాటకలో అప్ తుంగ ప్రాజెక్ట స్ఫూర్తితో తుంగభద్ర నదీ జలాలను పూర్తి స్థాయిలో కరువు ప్రాంతాల వినియోగానికి ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. కర్నూలులో కృష్ణా బోర్డుఏర్పాటు , హంద్రీనీవా ఆయకట్టు సాగునీరు, చెరువుల అభివృద్ధి వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ అమరనాథరెడ్డి, రాయలసీమ విద్యా వంతుల వేదిక రాజశేఖర్‌రెడ్డి, అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి కెవి. రమణ, అనంత హక్కుల పోరాట సమితి రాహుల్, రైతు సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, బయపురెడ్డి, నిరుద్యోగ పోరాట నాయకులు రామన్నకవులు షేక్ కంబదూరు నబీ రసూల్, రియాజ్ అహ్మద్, నాగశేషారెడ్డి, లోకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందిన పరిమళ

## - బాధ్యులపై కఠిన చర్యలు డిఆర్ఎం కె. వెంకటరమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, మే 18 ప్రభాతవార్త** స్థానిక రైల్వే ఆసుపత్రి వైద్యుల, నిర్వాకం, నిర్లక్ష్యంలతోనే పరిమళ మృతి చెందినట్లు విచారణలో తేలితే, సదరు వైద్యసిబ్బందిపై చట్టపరంగా కఠిన చర్యలు, క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని డిఆర్ఎం కె. వెంకటరమణారెడ్డి అన్నారు. గుంతకల్లు నియోజకవర్గం, పామిడి మండలం దేవరపల్లిగ్రామానికి చెందిన యన్. శివకుమార్, తన భార్య పరిమళ గుంతకల్లు రైల్వే డివిజనల్ ఆసుపత్రి వైద్యుల నిర్వాకం, నిర్లక్ష్యంలతోనే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ విఫలమై మృతి చెందినట్లు అతను గురువారం తన బంధువులు, ఇద్దరు చిన్నారులైన నిరుపం కుమార్, గీతికలతో కలిసి వచిచ డిఆర్ఎం రమణారెడ్డిని కలిసి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తన భార్య పరిమళకు స్థానిక రైల్వే ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించాలనే నిర్ణయంతో ఈ నెల 8న స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో అడ్మిట్ చేయించగా, 09న మంగళవారం ఉదయం 8:30 గంటలకు ఆపరేషన్ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసి థియేటర్‌లో తీసుకెళ్లి అయితే 10:30 గంటల ప్రాంతంలో మత్తు మందు వైద్యుడు అనెస్థిషిస్ట్ డాక్టర్, నాగరాజు తన భార్య పరిమళ గుండె నిలిచిపోయిందని (పనిచేయడం లేదని) చెప్పారని ఆయన డిఆర్ఎంకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. అనంతరం మధ్యాహ్నాం 1:30 గంటల ప్రాంతంలో ఐసియుకు తరలించి సాయంత్రం 7:30 గంటలకు మెరుగైన వైద్యం కోసం, అనంతపురం, కరూ ్నలులో ఎక్కడైనా రెఫర్ చేస్తాం తీసుకెళ్లమని వైద్యులు చెప్పడంతో తాము కర్నూలు మెడికోవర్ ఆసుపత్రికి రెఫర్ చేయమని సూచించామని, అంబులెన్స్‌లో తీసుకెళ్తున్న సమయంలో తన భార్య పరిమళకు ఊపిరి ఆడక పోవడాన్ని గమనించిన వైద్య బృందం 05 నిమిషాల వ్యవధిలో అంబులెన్స్‌ను రైల్వే ఆసుపత్రికి వెనక్కి మళ్లించి తన భార్య పరిమళకు తీవ్ర స్థాయిలో వచ్చిన గుండెపోటు కారణం మృతి చెందినట్లు వెల్లడించి మృతదేహాన్ని అప్పగించారని బాధితుడు డిఆర్ఎంకు వివరించారు. తన భార్య పరిమళ కేవలం ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలోపం, నిర్లక్ష్యంతోనే మృతి చెందినట్లు బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కావున తన భార్య పరిమళ మృతిపై సమగ్ర విచారణ జరిపి, పోస్ట్‌మార్టం నిర్వహించి బాధ్యులపై తగు కఠిన, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిఆర్ఎం రమణారెడ్డిని విజ్ఞప్తి చేశారు.

# అమరావతిలో 26న పేదలకు ఇళ్లస్థలాల పట్టాలను పంపిణీ చేయనున్న సిఎం జగన్

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం వైఎస్ జగన్ ఈ నెల 26న పర్యటించనున్నారు. ఆర్-5 జోన్ పరిధిలో పేదలకు కేటాయించిన ఇళ్ళ స్దలాలను ఆయన పంపిణీ చేయనున్నారు. అధికార వర్గాల నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి 26న అమరావతి పరిధిలోని గ్రామాల్లో సీఎం జగన్ పర్యటిస్తారు. అక్కడ జరిగే బహిరంగ సభలో పేదలకు ఇళ్ళ స్దలాల పట్టాల పంపిణీ చేస్తారు. ఆ సభలో ఆయన ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి జగన్ పాల్గొనే సభా ప్రాంగణాన్ని ఆయన కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్ ఇప్పటికే పరిశీలించారు. సభ ఏర్పాట్లుకు సంబంధించి ఆయన ప్రత్యేకంగా పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. వెంకటపాలెం సీడ యాక్సెస్ రోడ్డు పక్కన వెంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా సుమారు 20 ఎకరాల ఖాళీ ప్రదేశాన్ని రఘురామ్ పరిశీలించారు. తొలుత ఎర్రబాలెంలో పట్టాలకు సంబంధించిన స్దలాన్ని పరిశీలించినా, అనువుగా లేకపోవడంతో ఈ ప్రాంతాన్ని ఖరారు చేసారు. ఈ సభా వేదికా ముఖ్యమంత్రి జగన్ అమరావతిలో పేదలకు ఇంటి స్దలాలను పంపిణీ చేయనున్నారు. బహిరంగ సభలో అనేక కీలకాంశాలపై సీఎం జగన్ ప్రసంగిస్తారు. అమరావతి అభివృద్ధికి తాను ఎటువంటి ప్రణాళికలు. అక క్కడకు వస్తున్న ప్రాజెక్ట్ ్టల గురించి వివరిస్తారు, అమరావతిలో ఆర్-5జోన్ పరిధిలో ఇళ్ళ స్దలాలను కేటాయించడానికి ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. పేదలకు ఇళ్ళ స్దలాల ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ అమరావతి ఉద్యమకారులు కొందరు ఉభయకోర్టుల్లోను స్టే కోసం వెళ్ళి భంగపడ్డారు. ప్రభుత్వం పేదలకు ఇళ్ళ స్దలాలు ఇస్తామంటే, వద్దని ఎలా చెబుతామని న్యాయస్దానాలు ప్రశ్నించాయి. ఈ క్రమంలో పేదలకు ఇళ్ళ స్దలాల పంపిణీ ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. వాస్తవానికి ఇళ్ళ స్దలాల పంపిణీ తొలుత నేడు నిర్వహించాలని భావించినా, అనంతర పరిణామాల్లో ఈ నెల 26నే చేయాలని నిర్ణయించారు.

నేడు విజయవాడకు సీఎం జగన్

సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందజేయడంలో కీలకపాత్రను నిర్వహిస్తున్న గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్లను ఏపీ ప్రభుత్వం సత్కరిస్తోంది. అందులో భాగంగా ఈ నెల19న విజయవాడలో రాష్ట్ర స్దాయిలో ఎంపిక చేసిన గ్రామ/వార్డు సచివాలయా వాలంటీర్ల సత్కరిస్తోంది. సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ఇస్తోంది., ఇందుకుగానూ "వాలంటీర్లకు వందనం" పేరిట నగరంలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పాల్గొంటారు. ఈ కార్యక్రమం నగరంలోని ఎవన్ కన్వెన్షన్ హాలులో జరుగుతుంది. తాడేపల్లిలోని తన నివాస గృహం నుంచి ఉదయమే సీఎం జగన్ బయలు దేరి కన్వన్షెన్ హాలుకు చేరుకుంటారు. వాలంటీర్లుకు అవార్డులు అందించిన తరువాత తిరిగి తాడేపల్లి వెళ్తారు

ఫైల్డ్‌బై:ఘంటా విజయకుమార్, ప్రభాతవార్తప్రతినిధి, వార్త, విజయవాడ

# రాష్ట్ర హైకోర్టులో స్వల్పఅగ్నిప్రమాదం

**హైదరాబాద్ (చార్మినార్), మే 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన గురువారం సాయంత్రం చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ కథనం ప్రకారం.....గురువారం సాయంత్రం హైకోర్టు ఉద్యోగులు, సిబ్బంది విధులు ముగించుకుని కార్యాలయానికి తాళాలు వేసి ఇంటికి వెళ్లి పోయారు.

రాత్రి సమయంలో షార్ట్ సర్క్యూట్ వల్ల హైకోర్టు భవనంలోని రెండవ అంతస్థులో స్వల్ప అగ్ని ప్రమాదం జరగటంతో హైకోర్టు సెక్యూరిటీ సిబ్బంది అగ్నిమాపక శాఖ అధికారులుకు ఈ విషయాన్ని తెలియజేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది భవనంలోని రెండవ అంతస్తులో చెల రేగిన మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ అగ్ని ప్రమాదంలో ఒక సిస్టంతో పాటు కొన్ని ఫైళ్లు కాలి పోయాయి. కాగా స్వల్ప అగ్ని ప్రమాదం జరగటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్, ఇన్స్పెక్టర్ గురునాయుడు సంఘటన స్థలానికి చేరుకుని అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు.

# వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో 20 వేల మందికి ఉద్యోగాలు

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** సమీప భవిష్యత్తులో వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో దాదాపు 20వేల మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించే అవకాశాలున్నాయని, అందులో కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న రెండు వేల మంది మందికి తక్షణమే జీవోనపాధులు లభించనున్నాయని, వీటిని దశల వారీగా ఈ యేడాది అక్టోబరులోగా అందే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ తెలిపారు. సచివాలయంలోని తన చాంబర్‌లో సంబంధిత అధికారులు, టెక్స్‌టైల్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమీక్షించారు. కొత్తగా వరంగల్‌లో ఏర్పాటు చేసిన మెగా టెక్స్‌టైల్ పార్కులో అనేక కంపెనీలు వచ్చాయని, ఆయా కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రారంభించాయన్నారు. ఇప్పటికే ఆయా కంపెనీలు ప్రాథమిక స్థాయిలో తమకు అవసరమైన ఉద్యోగులను నియమించుకున్నాయి, మరికొంత మందికి ఉపాధి కల్పించాయన్నారు. అయితే కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న వారికి మంచి అవకాశాలు ఉన్నాయని తెలిసి, పాలకుర్తి నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ఇప్పటికే రెండు విడుతలుగా వెయ్యిమందికి శిక్షణ పూర్తిచేసి, మరో రెండు వేల మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సెపెన్టంబరు నాటికల్లా ఈ శిక్షణ పూర్తిచేస్తామన్నారు. అక్టోబరు నెలకల్లా కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న వాళ్లలో అర్హులైన వాళ్లకు వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో దశల వారీగా ఉద్యోగావకాశాలు లభించే విధంగా చేస్తామన్నారు.

కాగా కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న వారికి ప్రభుత్వ పరంగా ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గురుకుల పాఠశాలలు, హాస్టల్స్ విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్స్ వంటి ఆర్డర్లు కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు అప్పగించేందుకు ఆయా ప్రభుత్వ శాఖలకు లేఖలు రాస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో టిఎస్ఐఐసి ఎండి ఈవి నర్సింహారెడ్డి, టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ మిహిద్ టెక్స్‌టైల్ అదనపు డైరక్టర్ వెంకటేశం, వరంగల్‌లోని టెక్స్ కంపెనీ ప్రతినిధి మనోకుమార్ యంగ్‌వన్ కంపెనీ ప్రతినిధి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే కొడకండ్ల మినీ టెక్సటైల్ పార్కుకు శంకుస్థాపన

సిఎం కెసిఆర్ ఇచ్చిన హామి మేరకు మంత్రి కెటిఆర్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గంలో కొడకండ్ల ఏర్పాటు చేయనున్న మినీ టెక్స్‌టైల్ పార్కుకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. సిరిసిల్లా మోడల్‌లో గ్రౌండింగ్‌కు ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికా రులను ఆదేశించారు. ఈమేరకు టిఎస్ఐఐసి ఎండి ఈవి నర్సింహారెడ్డి, టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ డైరక్టర్ మిహిద్, టెక్స్‌టైల్ అదనపు డైరక్టర్ వెంకటేష్, కొడకండ్ల సర్పంచ్ పసునూరి మధుసూధన్, సిందే రామోజీలతో సమీక్షించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ కొడకండ్ల చుట్టూ ప్రాంతాలలో అధికంగా ఉండి, ముంబై, భీవడి, సూరత్ వంటి ప్రాతాలకు వలస పోతున్నారన్నారు.

# 50 శాతం తగ్గిన ఎల్ఐసి న్యూబిజినెస్

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ ఆఫ్ ఇండియా న్యూ బిజినెస్ 50 శాతానికి తగ్గింది. ఏప్రిల్ 2023లో అంతకు ముందు ఏడాది అదే నెలతో న్యూ బిజినెస్ ప్రీమియంను పోలిస్తే 50.41 శాతం తగ్గిపోయి 5,810.10 కోట్ల రూపాయలకు చేరింది. గ్రూప్ సింగిల్ ప్రీమియం భారీగా తగ్గిపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. అంతకు ముందు ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్ నెలలో మొత్తం జీవిత బీమా రంగం పొందిన న్యూ బిజినెస్ ప్రీమియం 30 శాతం తగ్గిపోయింది. అయితే ఇదే సమయంలో ప్రైవేటు రంగంలోని జీవిత బీమా కంపెనీలు మాత్రం 8.5 శాతం గ్రోత్ రేటును రికార్డు చేయడం విశేషం. 2023-24 కేంద్ర వార్షిక బడ్జెట్‌లో 5 లక్షల రూపాయలకు మించిన ఇన్స్యూరెన్స్ ప్రీమియంపై పన్ను విధించే నిర్ణయం తీసుకోవడం జీవిత బీమా రంగంపై పెద్ద ఎత్తున ప్రభావం చూపిస్తోందని బీమా రంగ పరిశీలకులు భావిస్తున్నారు.

# 25 క్వింటాళ్లే కొంటాం

## మొక్కజొన్న కొనుగోళ్లకు కండిషన్

## 50 లక్షల క్వింటాలపై అయోమయం

## ఆందోళనలో రైతాంగం

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త :** అమ్మబోతే అడవి, కొనబోతే కొరివిలా తయారయింది మొక్కజొన్న రైతుల పరిస్థితి. అకాల వర్షాల దెబ్బకు తట్టుకుని అధిక దిగుబడులే సాధించమే రైతులకు శాపమవుతోంది. కొనుగోలు కేంద్రాల వద్ద మొక్కజొన్న పంటను అమ్ముకునేందుకు రోజుల తరబడి ఎదురు చూడాల్సి పరిస్థితితో కొట్టుమిట్టాడుతున్న రైతులకు అధికారుల నిబంధనలు పెద్ద సమస్యను తెచ్చిపెడుతున్నాయి. మొక్కజొన్నను కొనుగోలు చేసేందుకు అధికారులు పెడుతున్న నిబంధనలతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎంత పండించినా 25 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని అధికారులు నిబంధనలు పెడుతుండటంతో మిగిలిన మొక్కజొన్నను ఏం చేయాలనేదానిపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రైవేటు వ్యాపారులకు అమ్మితే ఇష్టానుసారంగా ధరలు పెట్టి రైతులను దోపిడీ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే నిబంధనల పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

మరోపక్క కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై రోజులు గడుస్తున్నా వాటి నిర్వహణ లోపాలు మాత్రం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సీజనులో 6,48,446 ఎకరాల్లో రైతులు మొక్కజొన్నను సాగు చేశారు. ఇది గత ఏడాది కంటే దాదాపు లక్ష ఎకరాలు ఎక్కువ. గత ఏడాది యాసంగి సీజనులో 5,49,334 ఎకరాల్లో సాగైంది. ఎకరానికి దాదాపు 40 క్వింటాళ్లకు పైగా రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల క్వింటాళ్ల మేర మొక్కజొన్న దిగుబడి వచ్చింది. అయితే అధికారులు పెడుతున్న నిబంధనల ప్రకారం దాదాపు 50 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్న రైతుల వద్ద మిగిలిపోనుంది. దీంతో మిగిలిన మొక్కజొన్న పరిస్థితి ఏమి చేయాలనే దానిపై వారిలో అయోమయం నెలకొంది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 90,709 ఎకరాల్లో మొక్కజొన్నను సాగైంది. అలాగే నిర్మల్ జిల్లాలో 86,393 ఎకరాలు, వరంగల్ రూరల్ జిల్లాలో 80,933 ఎకరాలు, వరంగల్ అర్బన్ జల్లాలో 45,220 ఎకరాలు, మహబూబాబాద్ జిల్లాలో 44,751 ఎకరాలు, గద్వాల్ జిల్లాలో 32,504 ఎకరాలు, కామారెడ్డి జిల్లాలో 34,581 ఎకరాలో మొక్కజొన్నను అధికంగా రైతులు సాగు చేశారు. ఇక హన్మకొండ జిల్లా పరకాల డివిజన్ వ్యాప్తంగా ఎక్కువ మొత్తంలో మొక్కజొన్న పంటను సాగు చేశారు. అకాల వర్షాల దెబ్బకు పోను మిగిలిన పంట దిగుబడి కొంత ఆశాజనకంగా ఉన్నప్పటికీ అమ్ముకోవాలంటే 26 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని కొనుగోలు కేంద్రాల్లో నిర్వహకులు తేల్చిచెబుతున్నారని రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన పంటకు తమకు సంబంధం లేదని, ప్రభుత్వం నుండి మాకు 26 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని ఆదేశాలు వచ్చాయని చెప్పడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# వరకట్నం తీసుకుంటే డిగ్రీ పట్టా రద్దు!

## అమలుచేసే దిశగా తెలంగాణ సర్కార్

## ఇప్పటికే దీనిపై అధికారుల అధ్యయనం

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** ఆడపిల్లలల వివాహ విషయంలో త్వరలో తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకోబోతోంది. పెళ్లి చేసుకునేందుకు పెండ్లికుమార్తె తల్లిదండ్రుల వద్ద వరకట్నం తీసుకుంటే సంబంధిత వరుడి డిగ్రీ పట్టాను రద్దు చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. దీనికి సంబంధించిన ప్రతిపాదలు, మార్గదర్శకాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. చట్ట ప్రకారం వరకట్నం తీసుకోవడం నేరం అయినా, ఆడపిల్ల తల్లిదండ్రులు వివాహ సమయంలో అల్లుడికి వరకట్నం ఇవ్వడం ఎప్పటి నుంచో ఆచారం కొనసాగుతోంది. తమ తాహతుకు లోబడి కొందరు అయితే, అంతకుమించి మరికొందరు పెళ్లికుమార్తె వద్ద వరకట్నం మాట్లాడుకున్న తర్వాతే వివాహం కుదుర్చుకుంటున్నారు. అయితే ఇటీవల హైకోర్టు విడాకుల విషయంలో సంచలన తీర్పునివ్వడం చర్చనీయాంశమైంది.

ఇక కేరళ ప్రభుత్వం వరకట్నం తీసుకునేవారి డిగ్రీ పట్టా రద్దు చేసే విధానాన్ని అమలు చేస్తోంది. రెండేళ్ల క్రితం కేరళలో వరకట్న వ్యతిరేక విధానం అమల్లోకి తీసుకొచ్చినప్పటి నుండి యువత, వారి తల్లిదండ్రుల వైఖరిలో వరకట్నం పట్ల మార్పు వచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా ఈవిధానాన్ని అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నట్లు సమాచారం. ఈ విషయమై ఇప్పటికే తెలంగాణ అధికారులు కేరళ ప్రభుత్వం అమలు చేస్తున్న వరకట్న వ్యతిరేక విధానాన్ని అధ్యయనం కూడా చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో ఇదే విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్‌కు ప్రతిపాదనలు కూడా అందాయి. ఈ విషయమై ఉన్నత విద్యా మండలితో పాటు, మహిళా శిశు సంక్షేమ శాఖతో సమావేశం నిర్వహించి వరకట్న వ్యతిరేక విధానాన్ని అధికారికంగా ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఇదే సమయంలో కట్నం తీసుకుంటే అటువంటి వారి డిగ్రీ పట్టాను రద్దు చేసేందుకు కూడా తెలంగాణ సర్కార్ సిద్ధమవుతున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

# తెలంగాణలో ఆక్యుజెన్ సంస్థ

## పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు సానుకూలం

## మంత్రి కెటిఆర్‌తో సంస్థ చైర్మన్ శంకర్ ముసునూరి సమావేశం

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** అమెరికాలోని పెన్సిల్వేనియా కేంద్రంగా పనిచేస్తున్న బయోటెక్నాలజీ కంపెనీ ఆక్యుజెన్ హైదరాబాద్‌లో తన రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. జీన్ థెరపి, రీజనరేటీవ్ సెల్ థెరిపి వ్యాక్సిన్ల తయారీకి సహకారం అందించడం వంటి ముఖ్యమైన కార్యకలాపాలను ఈ కేంద్రం నుంచి నిర్వహించనుందని అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కె.తారకరామారావుతో కంపెనీ చైర్మన్ శంకర్ ముసునూరి, సిఈఓ అరుణ్ ఉపాధ్యాయ తదితరులు సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే పరిశోధన, అభివృద్ధి కేంద్రంతో తన కంపెనీ ఒక గ్లోబల్ సంస్తగా ఆవిర్భవిస్తుందని, భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ఇదో అద్భుత అవకాశం అని ఆక్యుజెన్ చైర్మన్ అండ్ సిఈఓ శంకర్ ముసునూరి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన తెలంగాణ ప్రభుత్వానికి దన్యవాదాలు తెలిపారు.

ఆక్యుజెన్ కంపెనీని హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానిస్తున్నామని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో అద్భుతమైన బయోటెక్ పరిశ్రమలు, ఆ రంగానికి అవసరమైన నైపుణ్యాలు రాష్ట్రంలో ఉన్నందున దేశీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెద్ద ఎత్తున రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు. సెల్, జీన్ థెరపి కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహించనున్న ఆక్యుజెన్ సంస్థ ఆర్ అండ్ డి సెంటర్ ద్వారా హైదరాబాద్ నగరంలో లైఫ్ సైన్సెస్ రంగం పూర్తిగా బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేసిన మంత్రి 2030 నాటికి తెలంగాణ బయోటెక్ ఈకో సిస్టం 250 మిలియన్ డాలర్ల స్థాయికి చేరుతుందన్న విశాస్వాన్ని వ్యక్తం చేశారు. తమ పరిశోదన అభివృద్ధి కేంద్రాన్ని తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు సంపూర్ణం సహకారం అందించిన తెలంగాణ ప్రభుత్వానికి దన్యవాదాలు తెలుపుతున్నామని కంపెనీ ఇండియా ప్రతినిధి అజయ్ పోట్లూరి తెలిపారు.



అవార్డును అందజేస్తున్న ప్రతినిధులు

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు 'గోల్డ్' పురస్కారం

**శంషాబాద్, మే 18, ప్రభాతవార్త:** శంషాబాద్ జీఎంఆర్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ గ్రీన్ ఎయిర్‌పోర్ట్స్ రికగ్నిషన్ -2023 కార్యక్రమంలో గోల్డ్ పురస్కారాన్ని గెలుచుకుంది. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని 15-35 మిలియన్ ప్రయాణికుల ఎంపిపి ఏ విభాగంలో ఈ అవార్డును గెలుచుకుంది. జీఎంఆర్, హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం 2018 నుండి ఈ అవార్డును గెలుచుకోవడం ఇది వరుసగా ఆరోసారి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను దశలవారీగా నిర్మూలించడానికి కట్టుబడిన కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, ఉద్యోగులు, భాగస్వాములు, సర్వీస్ ప్రొవైడర్లతో కలిసి సింగిల్-యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కోసం విస్తృతంగా పనిచేసింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణ ప్రభావంపై అనేక అవగాహన సెషన్‌లను నిర్వహించి, సుస్థిరమైన విధానాలను అనుసరించేవిధంగా వారిని ప్రోత్సహించింది. రిటైలర్లు బయోడిగ్రేడబుల్ బాక్స్‌లు, కవర్‌లను ఉపయోగించడం ప్రారంభించారు. ఇది కాకుండా, హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ద్వారా జూట్ బ్యాగులు వంటి పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగాన్ని కూడా ప్రోత్సహించింది. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్ట్ సిఇఒ జిఆర్ కిషోర్ మాట్లాడుతూ.. పర్యవరణాన్ని పరిరక్షించడానికి మేం చేపట్టే ప్రతి కార్యక్రమం గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని, వాతావరణ మార్పులను తగ్గించడానికి సహాయపడుతుందని అన్నారు.

# కుటుంబకలహాలతో దంపతుల ఆత్మహత్య

**పాపన్నపేట, మే 18, ప్రభాతవార్త:** కుటుంబకలహాలతో దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని నార్సింగిలో గురువారం జరిగింది. ఎస్ఐ విజయనారాయణ్ కుమార్ కథనం ప్రకారం... నార్సింగి గ్రామానికి చెందిన దంపతులు దారబోయిన నగేష్ (36), స్వరూప (32) వ్యవసాయ కూలీలుగా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొన్ని నెలలుగా ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో ఓ భూస్వామి వద్ద భార్యాభర్తలు నెలవారీజీతంపై పనికి కుదిరారు. అయితే రెండు రోజులుగా వారి మధ్య గొడవ జరిగినట్లు తెలుస్తోంది. బుధవారం సాయంత్రం పాడిఆవులను మేపుతూ మరో మారు గొడవపడి క్షణికావేశంలో అక్కడే ఉన్న వ్యవసాయ బావిలో స్వరూప దూకింది. దాంతో భార్యను కాపాడేందుకు భర్త కూడా దూకాడు. కానీ ప్రాణ భయంతో ఉన్న భార్య స్వరూప భర్తను గట్టిగా పట్టుకోవడంతో ఇరువురు నీటమునిగి మరణించారు. రాత్రికి భార్యాభర్తలు ఇంటికి రాకపోవడంతో గురువారం ఉదయం అటుగా వెళ్లి చూడగా బావిలో దంపతుల మృతదేహాలు నీటిపై తేలియాడుతున్నాయి. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. ఆ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

# 14 రంగాల్లో పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు

- తెలంగాణలో నూతన ఆవిష్కరణలకు అనువైన వాతావరణం
- న్యూయార్క్‌లో ఇన్వెస్టర్ రౌండ్‌టేబుల్ సమావేశంలో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** ఇండియాలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి తెలంగాణాలోనే ఏకైక గమ్యస్థానం అని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. ప్రగతిశీల పారిశ్రామిక విధానాలతో పాటు నూతన ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కలిగిన తెలంగాణలో 14 రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా, అమెరికా-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం సంయుక్తంగా న్యూయార్క్‌లో నిర్వహించిన ఇన్వెస్టర్ రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి కెటిఆర్ సమావేశం అయ్యారు. న్యూయర్ నగరంతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ గుర్తుచేసుకున్నారు. తాను ఇక్కడే చదవుకున్నానన్న కెటిఆర్ కొంత కాలం ఉద్యోగం చేశానన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో న్యూయార్క్‌లోని భారత కాన్సుల్ జనరల్ రణధీర్ జైస్వాల్, అంతర్జాతీయ దిగ్గజ సంస్థల వ్యాపార విస్తరణ ప్రణాళికల లిస్టులో తెలంగాణే టాప్‌గా ఉందన్నారు. డైనమిజంలో తెలంగాణ కోసం కెటిఆర్ పనిచేస్తున్నారంటూ ప్రశంసించారు. అద్భుతమైన హైదరాబాద్ సంస్కృతి, ఆహ్లాదకర వాతావరణం ఎవరినైనా ఆకర్షిస్తుందని రణధీర్ జైస్వాల్ అన్నారు.

**వింగ్ ష్యూర్‌తో సమావేశం**

మంత్రి కెటిఆర్‌తో వింగ్ ష్యూర్ కంపెనీ వ్యవస్థాపకులు అవిబసు న్యూయార్స్‌లో సమావేశం అయ్యారు. వ్యవసాయం, అనుబంధ రంగాల భీమా, ఆర్థిక రంగాల్ల ఉన్న వ్యాపార అవకాశాలపై చర్చించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సన్నకారు రైతులు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల భీమా సంబంధిత సాంకేతిక సేవలను మరింత మెరుగుపరిచే అంశాల్లో వింగ్ ష్యూర్ పనిచేస్తుంది. అదేవిధంగా ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ ఆరోన్ క్యాపిటల్ చైర్మన్ డేవిడ్ వోల్ఫ్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం మంత్రి కెటిఆర్‌తో సమావేశం అయింది. తెలంగాణలోని పెట్టుబడుల అనుకూల వాతావవరణం, వినూత్న ఆవిష్కరణలకు ఊతమిచ్చే వ్యవస్త, అత్యాధునిక మౌలిక వసతులు, మంచి నైపుణ్యం కల మానవ వనరుల గురించి కెటిఆర్ వివరించారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం ఏర్పరుచుకోవడానికి ఈ సమావేశం నాంది పలికిందన్నారు.

విలీనాలు, క్యాపిటల్ ఫార్మేషన్స్, ఫైనాన్సింగ్, అడ్వైజరరీ సర్వీసుల రంగాల్లోని ఆరోన్ క్యాపిటల్ అగ్రగామి సంస్థ మీడియా, హెల్త్ కేర్, లైఫ్ లైన్సెస్, కంజ్యూమర్ ఉత్పత్తులను, ఫుడ్ బేవరేజెస్, పారిశ్రామిక సాంకేతిక, రియల్ ఎస్టేట్ రంగాలకు చెందిన ఎన్నో కంపెనీలు ఈ సంస్థకు క్లైయింట్స్‌గా ఉన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్, ఎన్ఆర్ఐ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, తెలంగాణ లైఫ్ సైన్సెస్ చీఫ్ ఎం.నాగప్పన్, తెలంగాణ డిజిటల్ మీడియా వింగ్ కొణతం దిలీప్ పాటు చీఫ్ రిలేషన్ అధికారి అమరనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



# దశాబ్ది ఉత్సవాలను ప్రజలు బహిష్కరించాలి

## ప్రజలను మరోసారి మోసం చేస్తోన్న సిఎం

## మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలను దశాబ్ది ఉత్సవాల పేరుతో సిఎం కెసిఆర్ మోసం చేయడానికి బయలు దేరుతున్నారని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మండిపడ్డారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాలు కాదు, ఈ పది సంవత్సరాలలో తెలంగాణ ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. తెలంగాణ కోసం 1200 మంది బలిదానాలు చేశారని అన్నారు. సిఎం కెసిఆర్ ఏం తీసుకుని వచ్చారని దశాబ్ది ఉత్సవాలు జరుపుతారంటూ ప్రశ్నించారు.

రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తీసుకొచ్చారా? దళిత ముఖ్యమంత్రి ఇచ్చారా? నిరుద్యోగ భృతి ఇచ్చావా? రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చావా అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, ఎక్కడ చూసినా అవినీతి అన్నారు. కర్ణాటకలో 40శాతం కమిషన్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు.

తెలంగాణలో 500శాతం అవినీతేనని, ఇక్కడ ప్రజలు ప్రభుత్వానికి బుద్ధి చెప్తారన్నారు. గిరిజన యూనివర్సిటీ తీసుకు రాలేకపోయారని, పోడు భూములకు పట్టాలు ఇవ్వ లేదన్నారు. ప్రజలను డైవర్ట్ చేసేందుకు దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారన్నారు. గిరిజనులకి, మైనార్టీలకు రిజర్వేషన్లు పెంచినందుకు దశాబ్ది ఉత్సవాలు అంటూ ప్రశ్నించారు. కర్ణాటకలో మంత్రులు ఏవిధంగా ఓడిపోయారో ఇక్కడ కూడా అదేవిధంగా ఓడిపోయారు. దశాబ్ది ఉత్సవాను బహిష్కరించాలన్నారు.

# దోస్త్‌కు 14,259 దరఖాస్తులు

## జూన్ 10 వరకు కొనసాగనున్న రిజిస్ట్రేషన్స్

## 20 నుంచి వెబ్‌ఆప్షన్లు ప్రారంభం

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023కు గురువారం సాయంత్రం 7 గంటల వరకు 14,259 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. మొదటి విడత రిజిస్ట్రేషన్‌లను జూన్ 10 వరకు అవకాశం కల్పించారు. రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారు రేపటి(శనివారం) నుంచి జూన్ 11 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఈ యేడాది దోస్త్ ద్వారా మూడు విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 1,054 డిగ్రీ కాలేజీల్లో 3,86,544 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 16న చేపట్టనున్నారు. జూన్ 16 నుంచి 25 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. రెండో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జూన్ 16 నుంచి 26 వరకు చేపట్టనున్నారు.

# వేసవి దృష్ట్యా పారిశుధ్య కార్మికుల పనివేళలు మార్పు

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య కార్మికులకు పనివేళలు మార్చినట్లు జిహెచ్ఎంసి ఒక ప్రకటనలో తెలిపింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులు ప్రతి రోజు ఉదయం 4గంటల నుంచి 5గంటలలోపు బయోమెట్రిక్ హాజరై మధ్యాహ్నం 12గంటల వరకు విధులు నిర్వహించాలని జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్ కుమార్ తెలిపారు. ఈ పనివేళలు వేసవికాలం ముగిసే వరకు కొనసాగుతాయని తెలిపారు.

# డీజిల్ ట్యాంకర్ ఎత్తుకెళ్లిన నిందితుల అరెస్టు

- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్, మే 18, ప్రభాతవార్త:** డీజిల్ ట్యాంకర్‌ను దారి కాసి డ్రైవర్‌పై దాడి చేసి అట్టి ట్యాంకర్‌ను దొంగిలించిన దుండగులను పట్టుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ, సత్యనారాయణ, టాస్క్‌ఫోర్సు సీఐ వెంకటేశంలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఈ నెల 14వ తేదీ రాత్రి కోహీర్ నుంచి పటాన్‌చెరువు వెళ్తున్న 1000 లీటర్ల గల డీజిల్ ట్యాంకర్‌ను మర్పల్లి మండలం మొగిలిగుండ్ల చౌరస్తా వద్ద నలుగురు వ్యక్తులు నల్లటి కారులో వచ్చి డీజిల్ ట్యాంకర్‌కు అడ్డుపెట్టి డ్రైవర్‌పై దాడీ చేసి ట్యాంకర్‌ను ఎత్తుకెళ్లారు. దీంతో తెల్లవారుజామున ఇస్నాపూర్ గ్రామానికి చెందిన సంగల క్రిష్ణాకుమార్‌రెడ్డి మర్పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఈ విషయమై ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు డీఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో 3 బృంధాలుగా ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం నింధితులు పరిగి లో సంచరిస్తున్నట్లు మోమిన్‌పేట్ సీఐ వెంకటేశంకు విశ్వసనీయ సమాచారం అందింది. పరిగి సమీపంలోని కోడంగల్ చౌరస్తా వద్ద దాడి చేసిన వారిలో ఎ 1 నింధితుడు మహ్మద్ హాఫీజ్, ఎ 4 నింధితుడు నడిమిదొడ్డి రాజు లను పోలీసులు పట్టుకున్నారు. ఎ 2 నింధితుడు మహ్మద్ ఫయాజ్, ఎ 3 నింధితుడు విడగొట్టి బాబు లతో కలిసి నేరాన్ని చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో ఏ 1 నింధితుడి వద్ద నుంచి టీఎస్29ఎ 2606 నెంబరు గల డీజిల్ ట్యాంకర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు నింధితులు వినియోగించిన టీఎస్15ఎఫ్‌సీ 4773 నెంబరు గల వర్న కారును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత నేరస్తులైన ఏ2, ఎ 3 నింధితులు పరారీలో ఉన్నారని, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృంధాలు దర్యాప్తు కొనసాగిస్తున్నాయని ఎస్పీ తెలిపారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

# పార్టీలోకి ఎవరైనా రావొచ్చు.. రాగానే పదవులు ఇవ్వొద్దు!

## కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలోకి ఎవరైనా రావోచ్చునని, కానీ పార్టీలోకి రాగానే పదవులు ఇవ్వవద్దని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజీవ్‌గాంధీ నన్నున్న ముఖ్యమంత్రి చేయాలని అనుకున్నారని, కానీ నా బ్యాడ్‌లక్ వల్ల ముఖ్యమంత్రి కాలేకపోయానన్నారు. హవా ఎక్కడుంటే అక్కడికి పొలిటిషన్స్ రావాలనుకుంటారని, ఇప్పుడు కాంగ్రెస్ హవా నడుస్తుందన్నారు. కాంగ్రెస్‌లోకి రావాలని చాలామంది అనుకుంటున్నారన్నారు. ఒరిజినల్ కాంగ్రెస్ వాళ్లకు అవకాశాలు ఇవ్వాలని హైకమాండ్‌కి, రేవంత్‌రెడ్డి చెప్తానన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యలో సాధారణ బదలీలు చేపట్టాలి

- మంత్రులకు ఇంటర్ విద్య పరిరక్షణ సమితి విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి సాధారణ బదలీలను చేపట్టాలని ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి మంత్రులకు విజ్ఞప్తి చేశారు. గత 5 ఏళ్లుగా ఇంటర్మీడియట్ విద్యలో ఉద్యోగులకు సాధారణ బదలీలు చేపట్టలేదని కాబట్టి వెంటనే సాధారణ బదలీలను చేపట్టాలని కోరుతూ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, ప్లానింగ్ బోర్డు వైస్‌చైర్మన్ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చినట్టు పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్లు మాచర్ల రామకృష్ణ గౌడ్, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తెలిపారు. మంత్రులను కలిసిన వారిలో సంఘం నాయకులు రమణారెడ్డి, మనోహర్, శైలజారెడ్డి, శోభన్ బాబు, శ్రీనివాస్, సంగీత, మంజు నాయక్, ఉదయశ్రీ తదితరులు ఉన్నారు. క్రమబద్ధీకరణకు సహకరించినందుకు మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గత 5 ఏళ్లుగా ఇంటర్మీడియట్ విద్యలో సాధారణ బదలీలు లేకపోవడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని నాయకులు తెలిపారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణలో కొన్ని సమస్యలతో మిగిలిన ఒకేషనల్, పాస్ డివిజన్, డిగ్రీ కళాశాల అడిషనల్ క్వాలిఫికేసన్ కాంట్రాక్ట్ లెక్చరర్స్, 58 సంవత్సరాలు దాటిన కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను కొనసాగించడం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరినట్టు నాయకులు తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రులు ఎవరూ కూడా అధైర్య పడవద్దని.. అందరికీ న్యాయం జరుగుతుందని త్వరలోనే ఉద్యోగుల సాధారణ బదలీలు చేపడతామని, కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి నాయకులు తెలిపారు.



# వానకాలంలో వరి 1001 సాగు చేయొద్దు

## రైతులకు కలెక్టర్ ఆదేశాలు

**హైదరాబాద్ మే 18, ప్రభాతవార్త:** రానున్న వానాకాలం సీజనులో వరి సాగుపై నఆంక్షలు ప్రారంభమయ్యాయి. ఏ రకాన్ని సాగు చేయాలో అనే స్వేచ్ఛ రైతులకు లేకుండా పోయింది. ఈ నిర్ణయం ముఖ్యంగా సన్న, చిన్న, మధ్యతరగతి, కౌలు రైతుల పట్ల శాపంగా పరిణమించింది. వానాకాలంలో వరి పంటకు సంబంధించి 1001 రకాన్ని సాగు చేయెద్దని మహబూబాబాద్ జిల్లా కలెక్టరు జిల్లా వ్యవసాయ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలియవచ్చింది. 1001 వరి రకం దొడ్డు ధాన్యం కావడం వల్ల రా రైస్ క్వింటాలుకు 70 శాతం కూడా రావడం లేదని జిల్లాలోని రైస్ మిల్లర్లు కలెక్టరు దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఇందువల్ల తాము తీవ్రంగా నష్టాలపాలవుతున్నామని, దీన్ని సాగు చేయకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో జిల్లా కలెక్టరు 1001 వరి రకాన్ని సాగు చేయవద్దని ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లాలో 1001 వరి రకాన్ని సాగు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు స్పష్టం చేశారు. విత్తనాల షాపుల్లో కూడా 1001 వరి రకం విత్తనాలు అమ్మకాలు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా తెలంగాణలో 1001 వరి రకం పైనే రైతులు ఎక్కువ మక్కువ చూపడం సర్వసాధారణంగా జరుగుతోంది. ప్రధానంగా సన్న, చిన్న, మధ్య తరగతి వర్గాలకు చెందిన రైతులు సన్న రకం వరి రకాలను సాగు చేయడం అంటే తలకు మించిన భారంగా పరిణమిస్తోంది. దొడ్డు రకాలకన్నా సన్న రకాలకు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి రావడవమే కాకుండా, తక్కువ దిగుబడి, పంట కాలం ఎక్కువ రోజులు కావడం తదితర కారణాలతో చిన్న రైతులు, కౌలు రైతులు 1001 రకం వరినే సాగు చేస్తున్నారు.

# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌లకు 2,716 మంది ఎంపిక

## 93 శాతం ఎంపికైన విద్యార్థులు

## ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నుంచి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు 2,716 మంది ఎంపికైనట్టు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ఏ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన వారి లిస్టును డీఎస్ఈ.తెలంగాణ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో ఎంపికైన విద్యార్థుల వివరాలను అప్‌లోడ్ చేసినట్టు తెలిపారు. రాష్ట్రానికి కేటాయించిన 2921 మందికి గానూ 2716 మంది ఎంపికైనట్టు తెలిపారు. పరీక్షకు 31807 మంది హాజరయ్యారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎంపికైన విద్యార్థుల సంఖ్య పెరిగిందని తెలిపారు. గత ఏడాది 2441 మంది ఎంపిక కాగా.. ఈ ఏడాది 2716 మంది ఎంపికయ్యారు. గత ఏడాది రాష్ట్ర కోటాలో 84 శాతం మంది ఎంపిక కాగా.. ఈ ఏడాది 93 శాతం మంది ఎంపికయ్యారని కృష్ణారావు తెలిపారు.

**ఎస్ఎస్‌సీ రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు**

**25 వరకు అవకాశం: కృష్ణారావు**

ఏప్రిల్ 4 నుంచి 13 వరకు జరిగిన ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షల్లో మార్కుల రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాచేస్తు చేసుకోవాలనుకునే వారికి గడువును ఈ నెల 25 వరకు అవకాశం కల్పించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రీవెరిఫికేషన్‌కు సబ్జెక్టుకు రూ. 1000 చెల్లించాలని.. రీకౌంటింగ్‌కు రూ. 500 చొప్పున ఒక్కో సబ్జెక్టుకు చెల్లించాలని సూచించారు.

# బిసిల డిమాండ్లు, సమస్యలను పరిష్కరించండి

## సిఎం కెసిఆర్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నెలకొన్ని బిసిల డిమాండ్లు, సమస్యలను పరిశీలించి అవి నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం 12డిమాండ్లతో కూడిన లేఖను సిఎం కెసిఆర్‌కు రాశారు. ముఖ్యంగా గత 9ఏళ్లుగా బిసి కార్పొరేషన్ ద్వారా ఎలాంటి రుణాలు అందడం లేదన్నారు. 2017 ఎన్నికల ముందు రుణాలు ఇస్తామని 5లక్షల 77వేల దరఖాస్తులు తీసుకున్నారని ఇప్పటివరకు ఎలాంటి రుణాలు అందజేయలేదన్నారు. అలాగే ప్రభుత్వం 271 గురుకులాలు మంజూరు చేసినప్పటికీ ఒక్కదానికీ సొంతభవనం నిర్మించలేదని వాటన్నింటికి సొంతభవనాలు నిర్మించాలన్నారు. ఇంజనీరింగ్ మెడిసిన్, పిజి, కోర్సుల్లో చదివే విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఎస్సీ, ఎస్టీల్లాగానే బిసిలకు పూర్తిగా ఫీజులు చెల్లించాలన్నారు. అలాగే పక్క రాష్ట్రంలో 11మంది బిసి మంత్రులు ఉంటే తెలంగాణలో ముగ్గురు మాత్రమే బిసిలున్నారని వారి సంఖ్యను మరింత పెంచాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బిసి కమిషన్, బిసి కార్పొరేషన్ ఎండి పోస్టులను భర్తీ చేయాలని అలాగే రాష్ట్రంలో బిసిబంధు పెట్టి ప్రతి కుటుంబానికి 10లక్షలు ఇవ్వాలని సిఎంకు రాసిన లేఖలో కృష్ణయ్య పేర్కొన్నారు.

వార్త శుక్రవారం 19, మే 2023

# ప్రేక్షకులకు థాంక్స్: 'వ్యవస్థ' సక్సెస్‌మీట్‌లో సందీప్ కిషన్

ప్రముఖ తెలుగు ఓటిటి జీ5 తాజాగా స్ట్రీమింగ్ లైబ్రరీలో చేరిన ఒరిజినల్ సిరీస్ 'వ్యవస్థ'.. ఈ థ్రిల్లింగ్ కోర్టు రూమ్ డ్రామా ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ దూసుకెళ్తోంది.. ఆనంద్ రంగ దర్శకత్వం వహించటంతోపాటు పట్టాభి చిలుకూరితో కలిసి రూపొందించారు. ఇప్పటికే 150 మిలియన్ మినిట్స్‌ను సాధించిదూసుకుపోతోంది... ఈసందర్భంగా వ్యవస్థ టీమ్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. హీరోసందీప్ కిషన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఆయన




మాట్లాడారు.. వ్యవస్థలో వర్క్‌చేసిన వారందరూ చాలా కావాల్సినవారే అన్నారు. సంపత్‌గారితోకలిసి సినిమా చేయాలని ఎదురు చూస్తున్నానని అన్నారు. అలాగే కామ్నా జెఠ్మలానీతో నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పటి నుంచి పరిచయం ఉందనానరు.. హెబ్బాపటేల్‌కు కంగ్రాట్స్ అన్నారు.. కార్తీక్ రత్నం అంటే చాలా ఇష్టమని, తను వ్యవస్థలో పోషించిన తీరు అద్భుతం అన్నారు.. దర్శకుడు ఆనంద్ రంగగారితో డీకె బోస్ చిత్రం నుంచి పరిచయం ఉందన్నారు.. వ్యవస్థ సినిమాను ఎలా తెరకెక్కించారా అని వెయిట్ చేసి చూశానని అన్నారు. ఎంటైర్ టీమ్‌కు కంగ్రాట్స్ అన్నారు.. 150 మిలియన్ వ్యూయింగ్ మినిట్స్‌తో ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు.. ఈ టీం రాబోయే రోజుల్లోమరిన్ని సక్సెస్‌లు అందుకోవాలని అన్నారు.

# 'డెడ్ ఫిక్సెల్' నాకెంతో ప్రత్యేకం: నిహారిక

నిహారిక కొణిదెల, వైవాహర్ష, అక్షయ్, సాయి రోనక్, భావన నటించిన వెబ్‌సిరీస్ డెడ్ ఫిక్సెల్.. అక్షయ్ పూల్ల అందించిన కథతో ఆదిత్య మండల ఈ ప్రాజెక్టును రూపొందించారు.. బిబిసి స్టూడియోస్ ఇండియన్ ప్రై.లి. తమడా మీడియా ప్రై.లి. బ్యానర్లపై సమీర్ గోగటి, సాయిదేవ్ రెడ్డి బొర్ర, రాహుల్ తమడా సంయుక్తంగా ఈ వెబ్‌సిరీస్‌ను నిర్మించారు.. డిస్నీ ప్లస్‌హాట్ స్టార్‌లోఈ వెబ్‌సిరీస్ మే 19 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ క్రమంలోనే ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. దర్శకుడు ఆదిత్య మాట్లాడుతూ, ఇది యువతకు ఎక్కువగా కనెక్ట్ అయ్యే వెబ్‌సిరీస్ అన్నా



రు. జీవితంలోని ఒక్కో దశకు ఒక్కో పాత్ర ప్రతీకగా ఉంటుందన్నారు. ఈ షోను ఇంతలా తీసేందుకు సహకరించిన తమడా మీడియాకు థాంక్స్ అనానరు. ఈప్రాజెక్టు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ అన్నారు. నిహారిక మాట్లాడుతూ, నాలుగేళ్ల తర్వాత మళ్లీ ఓ వెబ్‌సిరీస్ చేస్తున్నానని అన్నారు.ఇది నాకు ఎంతో ప్రత్యేకం అన్నారు. మా దర్శకుడు ఆదిత్య నన్నునమ్మి నాకు ఈ పాత్రను ఇచ్చారన్నారు..భావనతోకలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు.. ఈ వెబ్‌సిరీస్‌కు పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రోనక్, అక్షయ్, వైవా హర్ష,కెమెరామెన్ ఫహద్ తదితరులుమాట్లాడారు.







# 'పుష్ప-2' కీలక షెడ్యూల్

ప్రపంచ వ్యాప్తంగా సినీప్రేమికులు ఎదురచూస్తున్న పుష్ప సీక్వెల్ పుష్ప 2 ది రూల్ గురించి ఇపుడు హాట్‌టాపిక్‌గా మారింది..ఈచిత్రానికి సంబంధించి ఇటీవల అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన వేర్ ఈజ్ పుష్ప హంట్ ఫర్ పుష్ప కాన్సెప్ట్ వీడియోకు, ఐకాన్‌స్టార్



లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగాపుష్ప 2 గురించి మరో లేటెస్ట్ అప్‌డేట్‌ను విడుదల చేసింది యూనిట్.. పుష్ప చిత్రంలో మలయాళ నటుడు ఫహద్‌ఫాజిల్ పోషించిన పోలీస్ ఆఫీసర్ భన్వర్‌సింగ్ షెకావత్ పాత్ర అందరినీ ఎంతగానో అలరించింది. పార్టీ లేదా పుష్ప అంటూ ఆయన చెప్పిన డైలాగ్ చాలా పాపుల్ అయ్యింది.. పుష్ప2లో కూడ ఫహద్ పాత్ర కీలకంగా ఉండబోతున్న సంగతి విదితతమే.. కొన్నిరోజులుగా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఫహద్ ఫాజిల్‌తో దర్శకుడు సుకుమార్ కన్పిస్తున్న ఈస్టిల్ ఇపుడు వైరల్‌గా మారింది.. ఆయనకు సంబంధించిన ఓస్టిల్‌ను విడుదల చేశారు.. ఫాజిల్‌కు తాలూకూ ముఖ్య సన్నివేశాల చిత్రీకరణ పూర్తయింది.. ఈ సారి ఆయన ప్రతీకారం తీర్చుకోవటానికి రాబోతున్నారు. అంటూ క్యాప్షన్‌ను జత చేశారు.. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్‌సంగీతం అందిస్తున్నారు.. మైత్రీమూవీ మేకర్స్ ఆసోసి యేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్‌ఐ కలయికలో ఈచిత్ర నిర్మాణం జరుగుతోంది.. పాన్‌వరల్డ్ స్థాయిలోఅత్యంత ప్రతిష్టాత్మకంగా ఈచిత్రం రూపొందుతోంది.

# అన్నపూర్ణ ఫొటో స్టూడియో.. థర్డ్‌సాంగ్

బిగ్‌బెన్ సినిమాస్ బ్యానర్‌లోవస్తున్న 6వ చిత్రం అన్నపూర్ణ ఫొటోస్టూడియో, చెందు ముద్దు దర్శకత్వంలో 30వెడ్స్ 21 ఫేమ్ చైతన్యరావు లావణ్య జంటగా నటించిన సినిమా.. గతంలో విడుదలైన ఈ మూవీ మోషన్ పోస్టర్‌తోపాటు రెండు పాటలకు అద్భుతమైనస్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి నటుడు సు



హాస్‌చే మరోపాటను విడుదలచేశారు.. ఈసందర్భంగా సుహాస్‌మాట్లాడారు.. తక్కువ బడ్జెట్ అయినా హైక్వాలిటీ విజువల్స్ ఉన్నాయన్నారు. హీరో చైతన్య, చెందు ముద్దుతో పాటు టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు..దర్శకుడు చెందు ముద్దు, హీరో చైతన్యరావు,హీరోయిన్ లావణ్య , సంగీత దర్శకుడు ప్రిన్స్ హెన్రీ, లిరిసిస్ట్ శ్రీనివాస మౌళి, సినిమాటోగ్రాఫర్ పంకజ్ తదితరులు మాట్లాడారు.. ఈచిత్రం ఈవేసవిలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'రుద్రాక్షపురం' టీజర్


దీక్షిక సమర్పణలో మ్యాక్‌వుడ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మణి సాయితేజ, వైడూర్య, పవన్ వర్మ రేఖ తారాగణంగా ఆర్కే గాంధీ దర్శకత్వంలోకొండ్రాపి ఉపేందర్ నిర్మిస్తున్న చిత్రం రుద్రాక్షపురం.. 3కి.మీ. పక్కా యాక్షన్ థ్రిల్లర్ ఓరియెంటెడ్ చిత్రంగా రూపొందుతున్న ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ముగించుకుని విడుదలకుసిద్ధమైంది.. ప్రమోషన్లలో భాగంగా మేకర్స్ తాజాగా టీజర్‌ను విడుదల చేశారు.. ప్రముఖ నటుడు వెంకట్ ఈచిత్రం టీజర్‌ను ఆవిష్కరించారు.. టీజర్‌లో ఏదోసాధించాలని వెళ్తున్నారు.. అనుకోకుండా చావు ఎదురైంది.. భయంతో పరుగులు తీస్తే అది వెంట పడింది. యాక్షన్‌థ్రిల్లర్‌కు కావాల్సిన కంటెంట్ ఇందు లో పుష్కలంగా ఉందనేలా టీజర్‌న కట్ చేశారు.. టీజర్ విడుదలచేసిన అనంతరం హీరో వెంకట్ మాట్లాడారు.. చిత్రంలో హీరోలుగా నటించిన మణిసాయితేజకు, పవన్ వర్మకు దర్శకుడికి మీడియా సూపర్ హీరోస్ సురేష్ కొండేటి, వీరబాబు, అప్పాజీగార్లకు ఇంకా యూనిట్ మొత్తానికి నా శుభాకాంక్షలు టీజర్‌ను చూశాను. చాలా బాగుంది., మంచి యాక్షన్‌తో కూడిన థ్రిల్లర్ ఇదని అన్పించిందన్నారు.




# మరింత హైప్‌ను పెంచేసిన ఫస్ట్‌లుక్

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్, సాయి ధరమ్‌తేజ్ తొలిసారిగా కలిసి నటిస్తున్న చిత్రం షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది.. కేతికాశర్మ, తనికెళ్ళ భరణి, రాజా చెంబోలు, బ్రహ్మానందం, ప్రియా ప్రకాష్ వారియర్, రోహిణి మొల్లేటి, సుబ్బరాజు





తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నారు.. సముద్రఖని తెరకెక్కిస్తున్న ఈ మూవీ తమిళ, సూపర్‌హిట్ వినోదయ సిత్తంకి రీమేక్‌గా రూపొందు తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, జీ స్టూడియోస్ సంయు క్తంగా నిర్మిస్తున్నాయి..కాగా అందరి అంచనాలను శుక్రవారం రిలీజ్ చేయనున్న ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ తప్పకుండా అందుకుంటుందంటూ థమన్ డ్రమ్స్ కొడుతున్న జిఫ్‌ను తాజాగా తమ సోషల్‌మీడియా అకౌంట్స్‌లో పోస్ట్‌చేశారు మేకర్స్. దీంతో ఒక్కసారిగా పికెఎస్‌డిటి ఫస్ట్‌లుక్‌పై పవన్‌ఫ్యాన్స్‌లో విపరీతంగా అంచనాలు పెరిగాయి.. అన్ని కార్యక్రమాలు ముగించుకుని ఈచిత్రం జూలై 28న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# భగీరధ నాగలాదేవి ..ఆవిష్కరణ

విజయనగర సామ్రాజ్య పాలకుడు శ్రీకృష్ణదేవరాయల ప్రేమకథను జర్నలిస్టు, రచయిత భగీరథ ఎన్నో ఏళ్ల పరిశోధనచేసిన నాగలాదేవి పేరుతో పుస్తకంగా వెలవరించారని, అతని ప్రయత్నాన్ని తాను అభినందిస్తున్నానని తెదేపా అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. జర్నలిస్టు భగీరథ రాసిన నాగలాదేవి పుస్తకాన్ని చంద్రబాబు ఆయన నివాసంలో ఆవిష్కరించారు.. ఈసందర్భంగా



చంద్రబాబు మాట్లాడుతూ, 44 ఏళ్లుగా భగీరథ తనకుతెలుసునని, ఇప్పటికే 15 పుస్తకాలను రచించారని, ఇది 16వ పుస్తకం అని అన్నారు. కార్యక్రమంలో నటుడు, నిర్మాతమురళీమోహన్, నిర్మాత డివికె రాజు, తెదేపా నేతలు జనార్ధన్, రావుల చంద్రశేఖరరెడ్డి తదితరులు భగీరథను అభినందించారు.

# ఫన్ ఎంటర్‌టైన్‌మెంట్: మేం ఫేమస్...

లహరి ఫిలింస్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ సంస్థలపై అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర, చంద్రు కలిసి నిర్మించిన రెండో సినిమా మేం ఫేమస్..ఈసినిమాకు సుమత్ ప్రభాస్ దర్శకత్వం వహించారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈసినిమాలో సుమంత్ ప్రభాస్, మణి ఏగుర్ల, మౌర్యచౌదరి, సార్య, సిరి రాశి, నరేంద్ర రవి, మురళీధర్‌గౌడ , కిరణ్ మచ్చ, అంజిమామ, శివనందన్ సహా మొత్తం 35 మంది నూతన నటీనటులు నటించారు.. ఈసినిమా ఇప్పటికే అలరించే ప్రమోషనల్ కంటెంట్ తో



ఆడియెన్స్‌లో మంచి బజ్ క్రియేట్ చేసింది.. ఈసినిమాకు శ్యామ్ దూపాటి సినిమాటోగ్రాఫర్ గా పనిచేస్తు న్నారు..తాజాగా ఈచిత్రం ట్రైలర్‌నుసంధ్య థియేటర్‌లోవిడుదల చేశారు. బుచ్చిబాబు సనా, శ్రీకాంత్ ఓదెల ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. గ్రామీణ నేపథ్యంలో ముగ్గురు స్నేహితుల చుట్టూ తిరిగేకథగా ఈ మూవీ సాగుతుందని ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది. ముగ్గురు స్నేహితులు తమ ఊళ్లో ఏ పని లేకుండా తిరుగుతుండటంతో వారి తల్లిదండ్రులుచీవాట్లు పెడుతుంటారు. ఇక ఈ ముగ్గురికీ కూడ ఎవరి ప్రేమకథలు వారికి ఉంటాయి.కానీ వీరి ప్రవర్తన వలన పిల్లను ఇవ్వటానికి అమ్మాయిల పేరెంట్స్ ఇష్టపడరు.. అనంతరం తమని తాము నిరూపించుకుని ఫేమస అవటానికి ఈ కుర్రాల్లు ఏం చేశారనేది మిగతా కథ అని తెలుస్తోంది.. ట్రైలర్‌లో ఎంటర్‌టైన్ మెంట్, ఫన్నీఅంశాలు ఆకట్టుకున్నాయి..ట్రైలర్ యూట్యూబ్‌లో అదరగొడుతోంది.. ఈనెల 26న ఈసినిమా థియేటర్లలోవిడులకానుంది.. అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయనుంది.

# కిచెన్‌లో ఈ టిప్స్ పాటిస్తున్నారా?

ఇంటి వద్ద మనం ఎక్కువగా శ్రమించేది వంటగది లోనే. ఈ క్రమంలో తరచుగా కొన్ని రకాల ఇబ్బందులను ఎదుర్కొంటుంటాం. ఈ క్రమంలో వంటగదిలో ఉపయోగపడే కొన్ని చిట్కాల గురించి తెలుసుకుందాము.



**గుడ్డు పెంకు సులభంగా రావాలంటే..** సాధారణంగా కోడి గుడ్లను నేరుగా చల్లటి నీళ్లలో వేసి ఉడకబెడుతుంటాం. కానీ, ఇలా చేయడం వల్ల ఆ తర్వాత పెంకు తీయడం కష్టమవుతుంది. దీనికి బదులు నీళ్లు కొద్దిగా వేడయ్యాక వాటిలో గుడ్లు వేసి ఉడకబెట్టడం వల్ల పెంకులు సులభంగా వస్తాయి. అయితే ఇందులో వెనిగర్ లేదా బేకింగ్ సోడా కలిపితే మంచి ఫలితం ఉంటుంది.

**ఆకుకూరలు తాజాగా ఉండాలంటే...** ఆకుకూరలు తాజాగా ఉంటేనే రుచిగా ఉంటాయి.



వీటిని గది ఉష్ణోగ్రతలో ఉంచితే ఒక్కరోజులోనే వాడిపోతుంటాయి. ప్రత్యేకించి వేసవిలో కొన్ని ఆకుకూరలు ఫ్రిజ్‌లో పెట్టినా తాజాదనం కోల్పోతుంటాయి. ఈ క్రమంలో ఆకుకూరలను కట్ చేసి ఐస్‌క్యూబ్ ట్రేలో వేసి నీళ్లు పోసి ఫ్రిజ్‌లో పెట్టాలి. ఇలా చేయడం వల్ల అవి తాజాగా ఉండడంతోపాటు అందులోని పోషకాలు అలాగే ఉంటాయి.



**నట్స్..** నట్స్‌లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. అందుకే వీటిని ఆహారంలో భాగం చేసుకుంటాం. అయితే కొన్ని రకాల నట్స్‌పై పెంకు లాంటి పదార్థం ఉంటుంది. అవి ఉన్నప్పుడు అందులోని పోషకాలు అలాగే ఉంటాయి. కానీ, మార్కెట్‌కి వచ్చేటప్పుడు చాలావరకు పైభాగాన్ని తొలగించి అమ్ముతుంటారు. నట్స్ గట్టిగా ఉండడంతో చాలామంది వాటిని గది ఉష్ణోగ్రత వద్దే ఉంచుతారు. దాంతో అందులోని పోషకాలు బయటకు పోతుంటాయి. దీనికి బదులుగా వాటిని ఫ్రిజ్‌లో స్టోర్ చేస్తే ఎక్కువ రోజులు ఉండడంతో పాటు అందులోని పోషకాలు కూడా భద్రంగా ఉంటాయి.

**ఉల్లిగడ్డను కోయండిలా...** ఉల్లిగడ్డలు కట్ చేయాలంటే కన్నీరు పెట్టాల్సిందే కళ్లల్లో నీళ్లు రాకుండా ఉండేందుకు కొంతమంది రకరకాల పద్ధతులు పాటిస్తుంటారు. అయితే దీనికి ఒక సులభమైన చిట్కా ఉంది. ఉల్లిగడ్డలు కోయడానికి అరగంట ముందు వాటిని ఫ్రిజ్‌లో పెట్టాలి. ఆ తర్వాత వాటిని కోస్తే కన్నీళ్లు రావు. ఎందుకంటే చల్లగా ఉండే ఉల్లిగడ్డల్లో కన్నీళ్లకు కారణమయ్యే ఎంజైమ్‌లు నెమ్మదిగా విడుదలవుతుంటాయి.

**వంటపాత్రలు తళతళలాడాలంటే....** కొన్ని పాత్రలు ఎంత శుభ్రం చేసినా అలానే ఉంటుంటాయి.



ఇలాంటప్పుడు ఒక టబ్‌లో నీళ్లు పోసి అందులో కొంచెం వెనిగర్ కలపాలి. వాటిలో వంట పాత్రలను రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే శుభ్రం చేస్తే పాత్రలు తళతళ మెరుస్తుంటాయి.

**ఇవి కూడా..** 1. చెక్కతో చేసిన చాపింగ్ బోర్డ్ కొన్ని సందర్భాల్లో వాసన వస్తుంటుంది. ఇలాంటప్పుడు బోర్డ్‌పై రాక్ సాల్ట్ వేసి పదిహేను నిమిషాల పాటు ఉంచాలి. ఆ తర్వాత అర చెక్క నిమ్మకాయతో రుద్ది కడగాలి. వాసన పోతుంది.

2. చెక్కతో తయారు చేసిన స్పూన్లను చాలా సులభంగా శుభ్రం చేయొచ్చు. ఇందుకోసం వాటిని కొద్దిసేపు వేడి నీళ్లలో మరిగించి ఎండలో అరబెడితే చాలు. ❑

# భూగర్భ జలాల్ని పెంచడమే లక్ష్యంగా..

'దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాల'న్నారు పెద్దలు. కానీ 'చేతులు కాలాక ఆకులు పట్టుకునే వారే మనలో చాలా మంది! ఏ విషయమో ఎందుకు.. నీటి వినియోగాన్నే తీసుకుందాం.. నీటిని వృథా చేయడం,జలవనరుల్ని కలుషితం చేయడం.. ఇలా మనం రోజూ చేసే కొన్ని పనుల వల్ల భూగర్భ జలాలు అడుగుంటి పోతున్నాయి. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన నీరు దొరకడం.. కష్టమే! మనం నిర్లక్ష్యం చేస్తోన్న ఈ పరిస్థితినే మార్చాలని కంకణం కట్టుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన కల్పనా రమేష్ వర్షపు నీటిని ఆదా చేయడం దగ్గర్నుంచి శిథిలావస్థలో ఉన్న బావుల్ని పునరుద్ధ రించడం, కలుషితమైన నీటి వనరుల్ని తిరిగి శుద్ధి చేయడం దాకా.. ఇలా భూగర్భ జలాల్ని పెంచడమే తన లక్ష్యంగా పెట్టుకున్నారామె. ఈ క్రమంలో ఓ సామాజిక సంస్థను స్థాపించి.. నీటి సంరక్షణ చర్యలు చేపట్టడంతో పాటు..చుట్టూ ఉన్న వారిలోనూ ఈ దిశగా అవగాహన పెంచుతున్నారు. తన సోషల్ ఎంటర్‌ప్రైజ్ ద్వారా ఆర్థిక స్వావలంబనకూ కృషి చేస్తున్నారు. చేయి చేయి కలిపితేనే ఈ 'జల' యజ్ఞం పరిపూర్ణమవుతుందంటోన్న కల్పన ప్రయాణాన్ని తెలుసుకుందాం...

మాది బెంగళూరు. విద్యాభ్యాసమంతా అక్కడే పూర్తి చేసుకున్నా. 'బిఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో ఆర్కిటెక్చర్ చదివాను. ఆపై ఒక ఆర్కిటెక్ట్ వద్ద కొన్నాళ్ల పాటు పనిచేశా. పెళ్లయ్యాక మావారితో కలిసి యూఎస్ వెళ్లాను. అక్కడే ఆర్కిటెక్చర్ డిజైనింగ్, ఇంటీరియర్ డిజైనింగ్‌కు సంబంధించిన కోర్సులు చేశాను. ఆపై సింగపూర్‌లో కొన్నేళ్ల పాటు నివసించాం. యూఎస్, సింగపూర్‌లో ఉన్నప్పుడు అక్కడి 'కళా సంఘాల్లో భాగమయ్యా. ఇక 2000లో భారత్‌కు తిరొగొచ్చిన మేము హైదరాబాద్‌లో స్థిరపడ్డాం.

**'ట్యాంకర్ ఫ్రీ హోమ్' చేయాలని..** అప్పటిదాకా నీటి సమస్యల గురించి వినడమే కానీ.. ఇక్కడికొచ్చాకే వాటి గురించి అనుభవపూర్వకంగా తెలుసుకున్నా. మేమున్న కమ్యూనిటీలో నీటి కొరత కారణంగా రోజూ ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించుకోవాల్సి వచ్చేది. క్లోరిన్ ఎక్కువగా ఉండే ఆ నీళ్లు ఎంతవరకు స్వచ్ఛమైనవో, సురక్షితమైనవో అన్నది ప్రశ్నార్థకమే! పైగా వీటి ధర కూడా ఎక్కువ! అయితే 'ఎన్నాళ్లని ట్యాంకర్లపై ఆధారపడతాం.. వర్షపు నీటిని నిల్వ చేసుకుంటే ఈ సమస్య ఉండదు కదా! అనిపించింది. 2010లో మా సొంతింటి నిర్మాణం చేపట్టే క్రమంలోనే ఈ పద్ధతిని ఆచరణలో పెట్టా. ఈ క్రమంలోనే యూవీ ఫిల్టర్ సహాయంతో వర్షపు నీటిని శుద్ధి చేసే వ్యవస్థను ఏర్పాటు చేశాం. అలాగే మురుగు నీటిని వేరు చేసి ఇతర నిత్యావసరాల కోసం వినియోగించుకున్న నీటిని ఆర్‌వో ఫిల్టర్‌తో రీసైక్లింగ్ చేసే మరో వ్యవస్థనూ నెలకొల్పాం. ఈ రెండు పద్ధతుల్లో లీటర్ల కొద్దీ నీటిని ఆదా చేయగలిగాం. ఒకానొక సమయంలో ఈ నీటిని కాలనీ వాసులకూ అందించేవాళ్లం. అప్పుడే ఇలా ప్రతి ఇంటినీ 'ట్యాంకర్ ఫ్రీ హోమ్' చేయాలన్న ఆలోచన వచ్చింది. అయితే అందు కోసం ఓ సామాజిక వేదిక కావాలి. ఇదే స్వచ్ఛంద సంస్థతో చేతులు కలిపేలా చేసింది. ఈ క్రమంలో నీటి నిల్వ విషయంలో పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కమ్యూనిటీలో వర్షపు నీటిని ఆదాచేసే పలు ప్రాజెక్టులూ చేపట్టాం.

**రెండేళ్ల అభివృద్ధి ఇద !...** ఇలా ఈ స్వచ్ఛంద సంస్థతో కలిసి పనిచేస్తున్న క్రమంలోనే కలుషితమవుతోన్న నీటి వనరులు, అంతరించిపోతోన్న పురాతన మెట్ల బావులపై ఒక అవగాహన ఏర్పడింది. నిజానికి వీటిపై ఆధారపడి జీవనం సాగిస్తోన్న వారు ఎంతోమంది! పైగా ఈ బావులకు ఏళ్ల నాటి చరిత్ర ఉంది. బావిబావికో కథ ఉంది. వీటిని తిరిగి అభివృద్ధి చేస్తే.. భూగర్భ జలాలు పెరుగుతాయి. పర్యటక ప్రదేశంగా పునరుద్ధరిస్తే చుట్టుపక్కల నివసించే వారికి ఆర్థిక వనరుగా కూడా మారుతుందనిపించింది. ఈ ఆసక్తితోనే తెలంగాణలో ఉన్న మెట్ల బావుల్ని గుర్తించి వాటిని పునరుద్ధరించడమే లక్ష్యంగా పనిచేస్తోన్న 'హైదరాబాద్ డిజైన్ ఫోరమ్'లో చేరాను. ఈ క్రమంలోనే 2020లో 'దిరెయిన్ వాటర్ ప్రాజెక్ట్' పేరుతో ఓ సామాజిక సంస్థను నెలకొల్పాను. వర్షపు నీటిని ఆదా చేయడంతోపాటు.. జల వనరుల్ని పరిరక్షించి.. సమాజంలో మార్పు తీసుకురావడమే మా సంస్థ ముఖ్యోద్దేశం. ఈ క్రమంలో ఆయా జల వనరుల్ని ఎలా పునరుద్ధరించాలి? ప్రభుత్వాన్ని ఇందులో ఎలా సమ్మిళితం చేయాలి? ఇందుకోసం ఎలాంటి నిపుణులు కావాలి? ఎవరి నుంచి



అనుమతులు పొందాలి? నిధులెలా సమకూర్చుకోవాలి? వంటి ఎన్నో విషయాల్ని లోతుగా పరిశోధించి తెలుసుకున్నా దీన్ని బట్టే నిపుణుల బృందాన్ని సమకూర్చుకున్నా. అలా ఈ రెండేళ్లలో నగరంలోని సుమారు 9 మెట్ల బావుల్ని ఇతర జిల్లాల్లో ఆరు మెట్ల బావుల్ని పునరుద్ధరించాం. వాటిలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతోపాటు.. అందులోని నీటిని శుద్ధి చేసి.. ఆయా బావుల రూపురేఖలు మార్చి పర్యటక ప్రదేశంగా వాటిని అభివృద్ధి చేశాం.



**బిలియన్ లీటర్ల నీరు నా లక్ష్యం !** ప్రస్తుతం ట్రిపుల్ ఐటి హైదరాబాద్‌లోని సిఐఇలో ఇంక్యుబేట్ అయ్యాం. తెలంగాణ వ్యాప్తంగానే 600లకు పైగా మెట్ల బావులున్నాయి. ప్రతి జిల్లాలోనూ ఉన్న బావుల్ని పునరుద్ధరించాలని కంకణం కట్టుకున్నా. అలాగే త్వరలోనే ఒక బిలియన్ లీటర్ల నీటిని ఆదా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా ఇప్పటికే స్థానికంగా నీటి సంరక్షణ పద్ధతులపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. అయితే భవిష్యత్తులో ఇతర రాష్ట్రాల్లోనూ నీటి అభివృద్ధి పట్ల ఆసక్తి ఉన్న వారిని ఈ దిశగా ప్రోత్సహించాలనుకుంటున్నా. తద్వారా ఏకకాలంలో ఎక్కువ బావుల్ని పునరుద్ధరించచ్చు. అధిక మొత్తంలో నీటిని పరిరక్షించుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి 'స్టేట్ వాటర్ కన్జర్వేషన్ అవార్డు-2022'. 'హెచ్‌ఎంఎ విమెన్ అంత్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ 2021' వంటి పురస్కారాలు నా ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ఆ సంతృప్తి చాలు ?.. ప్రస్తుతం 'ది రెయిన్ వాటర్ ప్రాజెక్ట్‌తో పాటు నా డిజైనింగ్ హౌస్ వ్యాపారాన్నీ కొనసాగిస్తున్నా. అయితే పాతికేళ్లుగా డిజైన్ స్టూడియో నడుపుతున్నప్పటికీ నీటి సంరక్షణ దిశగా చేస్తోన్న ప్రాజెక్టులతోనే నాకు అధిక సంతృప్తి దక్కుతోంది. మనం ఏది ఎంచుకున్నా సమాజంలో ఎంతో కొంత మార్పు తీసుకురావాలనేది నా ఆకాంక్ష ఇతరుల మాటలు, విమర్శలకు తలొగ్గకుండా తపన, స్వీయ నమ్మకం కష్టపడేతత్వం సొంతమైతే అసాధ్యమనేదే ఉండదు.

# వెన్నెముక పటుత్వం కోసం..




కాలంతో పాటు ఆహార పుటలవాట్లూ మారుతున్నాయి. పూర్వం 70 ఏళ్లు వచ్చినా సొంతంగా వారి పనులు వారే చేసుకునేవారు. కానీ ఇప్పటి ఉరుకుల పరుగుల జీవితంలో తొందరగా అలసిపోతున్నారు. 35, 40 ఏళ్లకే నడుంనొప్పి కీళ్లజబ్బులు.. ఇలా పలు సమస్యలతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో వెన్నునొప్పి ఉపశమనానికి కొన్ని చిట్కాలున్నాయి తెలుసుకుందాం..

- పౌష్టికాహారంపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా కాల్షియం ఎక్కువగా ఉండే పాలు. పెరుగు, పనీర్ తీసుకోవాలి. అలా వీలవలేదంటే.. వైద్యుల సలహాతో పిల్స్ రూపంలో తీసుకోవచ్చు.
- క్రమం తప్పక వ్యాయామం చేస్తూ శరీరాన్ని సాగదీస్తుండాలి. ఇలా చేస్తే శరీరం మొత్తం కదిలి అవయువాలన్నీ చురుకుగా మారతాయి. యోగాతో మెడనొప్పి వెన్ను నొప్పి అన్నీ సర్దుకుంటాయి.
- ఉండాల్సిన దాని కంటే ఎక్కువ బరువున్నా వెన్ను నొప్పి బాధిస్తుంది. ముందుగా బరువు చెక్ చేసుకోవాలి. ఎక్కువుంటే తగ్గ ప్రణాళికతో తగ్గించుకోవాలి.
- నిలబడే నడిచే, కూర్చునే తీరు సరైన పద్ధతిలో ఉండాలి. లేదంటే నొప్పి ఇంకాస్త ఎక్కువవుతుంది. అసరమయ్యితే నడుం బెల్టు ధరించండి. నిటారుగా కూర్చోవడం, నడవటం అలవాటు చేసుకోండి.

పడుకున్నప్పుడు దిండు ఎత్తు ఎక్కువ, తక్కువ కాకుండా చూసుకోవాలి.

- ఘూ కానీ చెప్పులు కానీ మీకు అనువైనవే ధరించండి. ఎత్తు చెప్పులకు దూరంగా ఉంటే మంచిది. లేదంటే వెన్ను సమస్యలు ఎక్కువవుతాయి. ఎప్పుడూ పడుకునే ఉండటం మంచిది కాదు. శరీరాన్ని తగినంత కదిలించకపోతే ఎముకలు నిద్రాణ స్థితికి చేరుకుంటాయి. నొప్పి మరీ తీవ్రమయితే వైద్యులను సంప్రదించాలి. ❑

# చర్మం పైనుంచే మందులు..



కొన్నిచోట్ల నొప్పిగా ఉంటే బామ్ రాస్తాం. గాయమైతే అయింట్‌మెంట్ పూస్తాం. కొన్నిచోట్ల నొప్పిగా ఉంటే బామ్ రాస్తాం, గాయమైతే అయింట్‌మెంట్ పూస్తాం. ఇదే విధానంలో ఇతర సమస్యలకూ చర్మం నుంచే మందుల్ని ఎందుకు పంపకూడదన్న ఆలోచన వచ్చింది. మసాచ్చుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకులకి.. దాంతో అందుకోసం ప్రత్యేక ప్యాచ్‌ని అభివృద్ధి చేశారు. మందుల్లోని అతి చిన్న పరమాణువుల్ని చర్మం బాహ్య పొరలోని సూక్ష్మరంధ్రాలు లోపలికి పోనివ్వకుండా అడ్డుపడడాన్ని గుర్తించారు. ఈ ప్యాచ్ ద్వారా అల్ట్రాసోనిక్ రంగాల్ని చర్మంలోకి పంపిస్తే అవి మందులు పోవడానికి దారుల్ని ఏర్పాటుచేస్తాయి. ముఖ్యంగా చర్మ సమస్యలూ, హార్మోన్ల పంపిణీ, కండరాల్ని విశ్రాంత పరిచే మందుల్లాంటివి పంపడంలో ఈ ప్యాచ్ ఉపయోగపడుతుంది. మందుల్ని నోటి ద్వారా వేసుకున్నప్పుడు అవి ఆహారవ్యవస్థలోకి వెళ్తాయి. లక్షిత అవయవానికి వెళ్లేసరికి వాటి సామర్థ్యం తగ్గుతుంది. దాంతో అధిక మోతాదులో మందులు ఇవ్వాల్సి వస్తోంది. ప్యాచ్‌తో ఆ ప్రాంతాన్ని నేరుగా చేరొచ్చు. కాబట్టి తక్కువ పరిమాణంలో సరిపోతాయి. మందుల తోపాటు ప్రత్యేక ద్రావణాన్ని ఈ ప్యాచ్‌పైన పెడతారు. అల్ట్రాసౌండ్ తరంగాలని అందించగానే అవి చర్మం బయటి పొర నుంచి లోపలికి పోయేందుకు మార్గం ఏర్పడుతుంది. ❑

## చెలి చిట్కా



నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్లు నునుపూ.. మరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకంఉడా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ అయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూడండి. ❑

# పవిత్ర గంగ



పరమ పవిత్రతకు చిహ్నంగా భూమిపై ఉద్భ వించిన వైనం, ఎంతో ఆసక్తిదాయకంగా గంగానది పుట్టుక ఉంటుంది. కపిలమహర్షి శాపవశాన అరవై మంది సగరపుత్రులు భస్మం కాగా, తిరిగి వారిని పునర్జీవితులు గావించేందుకు, కఠోర తపస్సు చేసి గంగను భూమికి తెచ్చిన ఘనత అంశామంతుని కుమారుడైన భగీరథుడికే సాధ్యం అయింది. అందుకే ఇలపై ఎవరు ఏ పని కోసం అహర్నిశలు శ్రమిస్తారో వారి ప్రయత్నాన్నే భగీరథ ప్రయత్నంగా అభివర్ణిస్తారు. పంచ భూతాలైన, భూమి, ఆకాశం, అగ్ని వాయువులలో నీరు, ప్రధానంగా ఉండి మానవాళికి ఎంతో ప్రయోజ నకారిగా, గంగాభవానిగా, పూజలందుకుంటుంది. భగీరథుని ప్రయాసతో, జలజలపారే గంగను, పరమ శివుడు తన జటాజూటంలో బంధించగా, ఆమె జాహ్నవిగా, మందాకినిగా, అలకానందగా, భోగవతిగా, వివిధంగా, ప్రవహించింది. ఉత్తరాఖండ్‌లో గంగా, యమునా, నదులు, అంతర్వాహినిగా సరస్వతీ నదులు, కలయికను త్రివేణీ సంగమంగా పేర్కొంటారు. ఈ జలాలతో పుణ్యస్నానం ఆచరించే భక్తులు



పునీతులై, పరమశివుని అనుగ్రహానికి పాత్రులయ్యే ప్రదేశమే కాశీనగరం. ఏటేటా కాశీకి చేరి, అక్కడుండే ఘాట్‌లలో గంగాహారతులను, కమనీయంగా కళ్లకద్దుకుని, ఆ వైభవాన్ని తిలకించి, పులకించే భక్తుల సంఖ్య లెక్కకుమించినది. పూర్వం కాలినడకన కాశీకి పయనించి, అక్కడే అసువులు బాయాలని అభిలషించే, అపూర్వ భక్తులకు ఆలవాలంగా, కాశీ చరిత్ర ప్రపంచ విదితం, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణలను, దర్శించి వారి అనుగ్రహ, ఆశీర్వాదాలను స్వీకరించి మొకరిల్లే భక్తుల ఆనందం మాటలకందనిది. అలనాటి మహా భారతంలో అష్టవసువులలో ఒకడైన భీష్ముని,తల్లి గంగ, గంగాజాలానికి మాలిన్యం అంటదు. ఎన్నాళ్లైనా నిర్మలంగా ఉండే గంగాజలాల్ని రాగి చెంబులలో భద్రపరచి, దైవ సన్నిధిలో ఉంచి, నిత్యపూజలు చేయడం భక్తులకు పరిపాటి. మణికర్ణికా ఘట్టాన్ని, కనులారాగాంచి, తరించేవారందరూ ముందుగా, గంగలో మునుకలువేసే వారే అయి ఉంటారు. అక్కడ పితృదేవతలకు తర్పణాలు వదలి, కన్న తల్లిదండ్రులకు రుణాలు తీర్చుకునేవారి, జన్మ ధన్యం అవుతుందని ప్రతీతి. పరిశుభ్రతకు పర్యాయపదం గంగా జలం, నీరుతోడు లేనిదే మానవ జీవితం నిర్వీర్యం. గంగా, యమునా, క్రిష్ణా, కావేరీ, తుంగభద్ర, బ్రహ్మ పుత్ర జీవనదులు ప్రవహించే, పుణ్యభూమి మన భారతం. ప్రపంచ దేశాలలో తలమానికం. ప్రళయం సంభవించినా, గంగకలిగిన కాశికి ముగింపు ఉండదు. ఆకల్పాంతం అలాగే నిలిచి ఉంటుంది.

- యం.వి. రమణకుమారి

ఆధ్యాత్మికం

# పనిలో విశ్రాంతి అవసరం

మహిళలు ఇంటా, బయటా కొన్ని సార్లు మల్టీటాస్కింగ్ చేయాల్సి ఉంటుంది. ఇలా.. విశ్రాంతి లేకుండా నిరంతరాయంగా పనిచేస్తే ఒత్తిడి బారిన పడే ప్రమాదం ఉందంటారు నిపుణులు..

**ఆసక్తి తగ్గిందా..** చేసే పని ఏదైనా ఇష్టంగా చేస్తే పెద్ద కష్టంగా అనిపించదు. అయితే, ఒకే తరహా పని పదే పదే చేయాల్సి వచ్చినప్పుడో, అందులో కొత్తదనం లోపించినప్పుడో మాత్రం విసుగ్గా ఉంటుంది. తరచూ ఇదే పరిస్థితి ఎదురవుతుంటే అందులో నాణ్యతా దెబ్బతింటుంది. ఎప్పుడైనా ఇలాంటి పరిస్థితి మీకు ఎదురైతే దాన్ని కొనసాగించకండి. కొంత విరామం తీసు కోండి లేదా మీ దృష్టిని వేరే వ్యాపకం మీదకు మళ్లించండి. ఒత్తిడి దరిచేరదు. పనిని పునఃప్రారంభించాల్సి వచ్చినప్పుడు మునుపటి ఉత్సాహంతో అడుగులేయగలరు.



**ప్రణాళికా ముఖ్యమే..** ఇంటా, బయటా పనుల ఒత్తిడి పెరిగిపోయిందా! ఏవీ సకాలంలో పూర్తికావడం లేదా? అయినా సరే హైరానా పడిపోవద్దు. కాస్త నిదానంగా ఆలోచించండి. ముందు చేయాల్సిన పనులన్నీ ప్రాధాన్యతా క్రమంలో విభజించుకోండి. దేనికి ఎంత సమయం పడుతుందో అవగాహన తెచ్చుకోండి. అప్పుడు కష్టంగా ఉన్నవాటిని ముందూ, సులువైన వాటిని తర్వాతా చేస్తే మీ శ్రమ వృథాకాదు. అలసటా ఎదురుకాదు. ప్రణాళికతో చేస్తే సులువుగా ఎలాంటి పనులైనా పూర్తయిపోతాయి.

**నేర్చుకోండి, నేర్పించండి:** అన్ని విషయాలూ అందరికీ తెలిసి ఉండాలనేం లేదు. నాకే అన్నీ తెలుసు. నేనైతేనే కరెక్ట్‌గా చేయగలను అని మీకు మీరు అనుకోవడం, ప్రతి పనినీ నెత్తిన వేసుకోవడం వల్ల అధికభారం, ఒత్తిడితప్ప పెద్దగా ప్రయోజనం ఏమీ ఉండదు. పైగా ఇలా చేసే పనుల్లో కొన్నిసార్లు కొత్తదనమై లోపించొచ్చు. అందుకే, ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవ్వండి. మీకంటే చిన్నవారు చెప్పినా తెలుసుకొని ప్రయోగాలూ చేయండి. అప్పుడు ఒత్తిడిని దాటి ఉత్సాహంగా ఉండగలరు. ఆనే, ఇతరులకూ బాధ్యతల్ని అప్పగించి వారికి పని నేర్పించగలిగితే సరి. స్ట్రెస్ ఉండదు. జీవితం సానుకూలంగా సాగిపోతుంది. ❑

# తోతాపురి మామిడి పచ్చడి



**కావాల్సినవి :**

తోతాపురి వచ్చి మామిడికాయ-ఒకటి, అల్లం చిన్నముక్క పిచ్చిమిర్చి నాలుగు, నువ్వులు రెండు , టేబుల్‌స్పూన్లు, ఉప్పు తగినం, తాలింపు కోసం జీలకర్ర, అవాలు- అర టీస్పూన్ చొప్పున, ఎండుమిర్చి- ఒకటి.

**తయారీ:** మామిడి కాయ చెక్కు తీసి చిన్న ముక్కలుగా కోసుకుని పక్కన పెట్టుకోవాలి. అల్లం ముక్కను శుభ్రం కడిగి తురమాలి. కడాయిలో నూనె వేడిచేసి పచ్చిమిర్చి, అల్లం తురుము వేసి వేయించాలి. తర్వాత మామిడిముక్కలు, ఉప్పువేసి మరికాసేపు వేయించాలి. మామిడి ముక్కలు మెత్తగా అయ్యేంతవరకు ఉడికించి చల్లార్చాలి. నువ్వులను నూను లేకుండా వేయించి పక్కన పెట్టుకవాలి. ఇప్పుడు ఉడికించిన మామిడిముక్కలు అల్లం తురుములో నువ్వులు వేసి మిక్సీ జార్‌లో మెత్తగా పేస్టు చేయాలి. కడాయిలో నూనె వేడిచేసి ఆవాలు, జీలకర్ర ఎండుమిర్చి వేసి తాలింపు పెట్టాలి. ఇది అన్నంలోకే కాకుండా చపాతీల్లోకి బాగుంటుంది. ❑

# ఉత్కంఠను రేపుతున్న ఐపిఎల్ ప్లేఆఫ్స్

## లక్నో, ఆర్సీబీ జట్లు ఫైనల్‌కు చేరాలని ఫ్యాన్స్ తహతహ



**ముంబయి:** ఐపిఎల్ ప్లేఆఫ్‌బెర్తులు ఇపుడు రసవత్తరంగా మారుతున్నాయి. ఆర్సీబీ సన్‌రైజర్స్, 19న పంజాబ్ రాజస్థాన్ జట్లమధ్యజరిగే మ్యాచ్‌లతో ప్లే ఆఫ్స్‌పై ఒక క్లారిటీ వస్తుంది. పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో ఉన్న గుజరాత్‌టైటాన్స్‌ను పక్కనపెడితే ప్లే ఆఫ్స్ రేసులో అనధికారికంగా ఐదు జట్లు సిఎస్కే, లక్నో ముంబయి, ఆర్సీబీ, రాజస్థాన్‌లున్నాయి. వీటిలో మూడు జట్లు ప్లేఆఫ్స్‌కు చేరుకుంటే రెండుజట్లు లీగ్‌నుంచి నిష్క్రమిస్తాయి. ఈ క్రమంలో కొందరుక్రేజీ ఫాన్స్ ఆర్సీబీ లక్నోజట్లు ఫైనల్‌లో తలపడితే మజా ఉంటుందని బూవిస్తున్నారు. కోహ్లీ గంభీర్‌లమధ్య వివాదంనేపథ్యంలో ఇలాంటి ఫైనల్ జరిగితే ఆసక్తిగా ఉంటుందని చెపుతున్నారు. ఈ రెండుజట్లు ఫైనల్‌కు చేరితే సగటు అభిమానికి కావాల్సినంత మజా ఉంటుందని అంచనా.ఈ జట్లు ఫైనల్‌కు చేరాలంటే తదుపరి మ్యాచ్‌ల్లో ఏజట్లు గెలవాలో పరిశీలించాలి. సన్‌రైజర్స్‌పై మ్యాచ్‌లో ఆర్సీబీ గెలవాలి. రాజస్థాన్‌పై పంజాబ్, సిఎస్కేపై ఢిల్లీ, కెకెఆర్‌పై లక్నో, ముంబయిపై సన్‌రైజర్స్, గుజరాత్‌పై ఆర్సీబీ జట్లు గెలవాల్సి ఉంటుంది. అప్పుడు టేబుల్ టాపర్‌గా గుజరాత్ 18, రెండోస్థానంలో 17 పాయింట్లతో లక్నో మూడో ప్లేస్‌లో 16 పాయింట్లతో ఆర్సీబీ, నాలుగోస్థానంలో 15 పాయింట్లతో సిఎస్కేజట్లు ఉంటాయి. అదేజరిగితే క్వాలిఫయర్ వన్‌లో గుజరాత్‌పై లక్నో గెలవాలి. ఎలిమినేటర్‌లో ఆర్సీబీ సిఎస్కే జట్టుపై ఆర్సీబీ గెలవాలి. క్వాలిఫయర్2లో ఆర్సీబీ గుజరాత్ ఆర్సీబీ గెలవాల్సి ఉంటుంది ఈ విధంగా అన్నీ జరిగితే ఐపిఎల్ ఫైనల్‌లో లక్నో ఆర్సీబీ జట్లు తలపడేందుకు ఛాన్స్ ఉంటుందని నెటిజన్లు జోరుగా విశ్లేషిస్తున్నారు.

# ప్లేఆఫ్స్‌కు చేరాలంటూ పూజలు

## పీక్స్‌కు చేరిన ఆర్సీబీ ఫ్యాన్స్ వీరాభిమానం



**బెంగళూరు:** ఐపిఎల్ టైటిల్‌సాధించేందుకు అన్నిఅర్హతలు మాజట్టుకే ఉన్నాంటూ ఆ జట్టు ఫ్యాన్స్ విచిత్రకరచేష్టలకు పాల్పడుతున్నారు. పిచ్చిపీక్స్‌కు చేరడమంటే ఇదే అన్నట్లుగా ఆర్సీబీ ప్లేఆఫ్స్‌కు చేరి టైటిల్‌ను కొట్టాలని కోరుతూ జట్టు ఫ్యాన్స్ పూజలు చేయిస్తున్నారు. తమ జట్టు ఎలాగైనా ప్లేఆఫ్స్‌కు చేరాలంటూ పూజలుచేయిస్తున్న ఫోటోలు ఇపుడు నెట్‌లో వైరల్ అయ్యాయి. ఆర్సీబీ గెట్ ఇంటూ ప్లేఆఫ్స్, ఎసాలా కప్ నమదే అంటూ దేవుడికి హోమాలు, పూజలుచేసారు. ఇందుకు సంబంధించిన విడియోను కూడా నెట్టింట పోస్టుచేయడంతో అదికాస్తా వైరల్ అయింది. ప్రస్తుతం ఆర్సీబీ 12 మ్యాచ్‌ల్లో ఆరువిజయాలు ఆరు ఓటములతో 12 పాయింట్లతో ఐదోస్థానంలో ఉంది.మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే ఆర్సీబీ ఎలాంటి అడ్డంకులు లేకుండా 16 పాయింట్లతో ప్లేఆఫ్స్‌కు చేరుతుంది. ఒకవేళ ఓడితేమాత్రం ఇతర జట్ల పలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఈరోజు సన్‌రైజర్స్‌తో జరిగే మ్యాచ్ గెలిస్తే తమ జట్టు ప్లేఆఫ్‌కు చేరువ అవుతుందన్న ఆశలతో ఫ్యాన్స్ పిచ్చిముదిరి పూజలు చేయిస్తుండటం ఆసక్తికరంగా మారింది.



# నంబర్18తో విడదీయరానిబంధం

## ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ

**ముంబయి:** క్రికెట్‌లో నంబర్ 18 అనగానే అందరికి ఠక్కున గుర్తొచ్చేది విరాట్‌కోహ్లీ. ఆతనికి ఆనెంబరుకు విడదీయరానిబంధం ఉంది. ఇదే అంశం కోహ్లీకూడా చెప్పాడు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆతడు ఈ నంబరు తనకు ఎలా వచ్చిందో ఆ తర్వాత తనకు విడదీయరాని బంధం ఎల ఏర్పడిందో కూడా వివరించాడు. నిజానికి తన కెరీర్ ఆరంభంలో 18 ఒక నంబరుమాత్రమే. అండర్19 జెర్సీ ఓపెన్‌చేసినపుడు నాకు ఇచ్చిననంబరు అదేనన్నాడు. నాపేరుమీద ఒక నంబర్ ఇచ్చింది అప్పుడేనని ఆసమయంలో నాకు ఇచ్చిన నంబరు 18 దానికోసం ఎప్పుడూ అడగలేదు. కానీ నాకు అదేనంబరు ఇచ్చారు. కానీ ఆ తర్వాత నాజీవితంలో అది చాలా ముఖ్యమైన నంబర్‌గా మారిందని కోహ్లీచెప్పాడు. టీమిండియా తరపున మొదటి మ్యాచ్‌కూడా ఆగస్టు 18నే ఆడానని, మానాన్న కన్నుమూసినతేదీ కూడా 18వ తేదీ అని అన్నాడు. ఈఘటనలు జరగడానికిముందే నాకు ఈనంబర్ జెర్సీ ఇచ్చారని అందుకే ఈ నంబరుకు నాకూ ఏదో విడదీయరానిబంధం ఏర్పడిందని విశ్వసిస్తానని కోహ్లీచెప్పాడు. మ్యాచ్‌కువెళ్ళేటపుడు చాలామంది నా జెర్సీనంబరు వేసుకుని దాంతోపాటు నాపేరుకూడా ఉన్న జెర్సీలతోకనిపిస్తారని, ఇలాంటి పొజిషన్‌లో ఉంటానని ఎప్పుడూ ఊహించలేదని కోహ్లీ అన్నాడు.

## 20యేళ్ల యువకుడి చేతిలో జకోవిచ్ ఓటమి

**రోమ్:** టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్‌కు ఓటమి ఎదురయింది. అదికూడా ఒక 20 ఏళ్ల కుర్రాడిచేతిలో ఓడిపోయాడు. రోమ్‌మాస్టర్స్ సిరీస్ 1000 టోర్నీ క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో జకోవిచ్‌పై 6:2, 4:6, 6:2 స్కోరుతేడాతో డెన్మార్క్‌కు చెందిన హోల్గర్ రునే విజయం సాధించాడు. వర్షం ఆటంకం కలిగించినా కీలకపోరులో జకోవిచ్ ఓడిపోయాడు.



అంతకుముందు మాస్టర్స్ 1000 టోర్నీలోను జకోను రునే ఓడించి చరిత్ర సృష్టించాడు. మరోసారి ఇపుడు ఇటాలియన్ ఓపెన్‌లోను ఓడించి పైచేయి సాధించాడు. దీనితో తొలిసారి జకోవిచ్, నాదల్‌వంటి టాప్ ఆటగాళ్లు లేకుండా ఫైనల్‌లో కొత్త ఆటగాళ్లే తలపడే అవకాశం వచ్చింది. గడచిన కొన్ని వారాలుగా మోచేతి నొప్పితో బాదపడుతున్న జకోవిచ్ ఈటోర్నీలోను అలాగే బరిలోకి దిగాడు. పెయిన్ కిల్లర్స్ వాడుతూ మ్యాచ్‌లను ఆడాడు. జకోవిచ్ వరుసగా 17వ సారి ఇటాలియన్ ఓపెన్ క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్నాడు. అయితే హోల్గర్ రునే మాత్రం అద్భుతమైన ఆటతీరుతో జకోవిచ్‌ను ఓడించాడు.

# శ్రీలంకలోనే ఆసియాకప్

## త్వరలోనే అధికారిక ప్రకటన

**న్యూఢిల్లీ:** భారత జట్టును పాకిస్థాన్ గడ్డపైకి పంపించేందుకు బిసిసిఐ గడచిన కొన్నేళ్లుగా నిరాకరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాదిసెప్టెంబరులో పాకిస్థాన్ వేదికగా ఆసియా కప్ జరగాల్సి ఉంది. కానీ ఈ టోర్నీకోసం భారత్‌జట్టుని అక్కడికి పంపించబోమని బిసిసిఐ తేల్చేసింది. అలాగే తటస్థ వేదికగా టోర్నీని శ్రీలంకలోనిర్వహించాలనిభారత్ డిమాండ్‌చేస్తోంది. అందుకు అంగీకరించని పాకిస్థాన్ కావాలంటే భారత్ ఆడే మ్యాచ్‌లను యుఎఇ వేదికగా నిర్వహిస్తామని ప్రతిపాదించింది. అయినా కూడా బిసిసిఐ అంగీకరించలేదు. ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లుకూడా సెప్టెంబులో యుఎఇ వేదికగా మ్యాచ్‌లు ఆడేందుకు



ఇష్టపడటంలేదు. అక్కడ ఎండల తీవ్రత ఆనెలలో ఎక్కువ ఉండటమే ప్రధానకారణం. దాంతో ఆసియా కప్ 2023 శ్రీలకంలో జరగడం దాదాపు లాంఛనంగా కనిపిస్తోంది. ఎసిసి ఈమేరకు త్వరలోనే ప్రకటన చేస్తుందని అందరూ అంచనావేస్తున్నారు. పాక్‌లో భారత క్రికెటర్ల భద్రతకు సమస్య ఒకటేతే దేశంలో నెలకొన్న రాజకీయ సంక్షభం మరోకారణమని బిసిసిఐ అధికారి ఒకరు చెప్పారు. భారత్‌లోకూడా రాజకీయ పరంగా విమర్శలు ఇబ్బందులను ఎదుర్కొనాల్సి వస్తుందని కేంద్రం భావిస్తోంది. అందువల్లనే భారత్‌జట్టుని అక్కడకు పంపించకూడదని నిర్ణయించింది. 2008లో ఆసియాకప్‌కోసం పాకిస్థాన్ గడ్డపైకి భారత్‌జట్టు వెళ్లింది. ఆ తర్వాత ముంబయి ఉగ్రదాడి జరగడంతో ఇరు దేశాలమధ్య నెలకొన్న ఉద్రిక్తపరిస్థితుల కారణంగా మళ్లీభారత్ జట్టు అక్కడికి వెళ్లింది లేదు.కానీ పాకిస్థాన్ మాత్రం 2016 టి20 ప్రపంచకప్‌కోసం భారత్ గడ్డపైకి వచ్చింది.



# డిప్రెషన్‌లోకి వెళ్లిన మాజీ చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మ

**న్యూఢిల్లీ:** జీవితం చాలా కష్టంగా ఉందని బిసిసిఐ మాజీ చీఫ్ సెలక్టర్ చేతన్‌శర్మ చేసిన ట్వీట్ ఇపుడు చర్చనీయాంశం అయింది. తనకు ఎవరూ సహకారం అందించడంలేదని, ఆదేవుడే అండగా నిలవాలని కోరుకుంటున్నట్లు వెల్లడించాడు. ఒక ఛానెల్‌స్టింగ్ ఆపరేషన్‌లో బోర్డు అంతర్గత వ్యవహారాలు మాట్లాడిన చేతన్‌శర్మ చీఫ్‌సెలక్టర్‌పదవిని కోల్పోయిన సంగతి తెలిసిందే. మాజీ కెప్టెన్ కోహ్లీ, బిసిసిఐ మాజీ చీఫ్ సౌరవ్‌గంగూలీమధ్య ఉన్న విభేదాలు ప్రస్తావించాడు. క్రికెటర్ల ఫిట్‌నెస్ వ్యవహారాలతోపాటు బోర్డు అంతర్గత వ్యవహారాలను బయటపెట్టాడు. దీనితో విమర్శలపాలయి చీఫ్‌సెలక్టర్‌పదవికి రాజీనామాచేసాడు. అయితే తనను తప్పించే కుట్రతోనే బిసిసిఐ పెద్దలు ఈస్టింగ్ ఆపరేషన్‌కు తెరలేపినట్లు అప్పట్లో ఆయన సన్నిహితులు కూడా ఆరోపించారు. మౌనం వీడిన చేతన్‌శర్మ ఇప్పటిదాకా గడచిన జీవితం చాలా కష్టంగా తోచింది. స్నేహితులు, శ్రయోభిలాషులనుంచి ఎలాంటి సహకారం లేదు. ఆమాతారాణి ఆశీర్వాదాలైనా నాపై ఉంటాయని ఆశిస్తున్నా అని ట్వీట్‌చేసాడు. ఈ ట్వీట్‌తోచేతన్‌శర్మ డిప్రెషన్‌లో ఉన్నట్లు నెటిజన్లు భావించి ఆతడికి ధైర్యంచెపుతూ పోస్టులుపెట్టారు. కమిటీసభ్యులను మార్చిన బిసిసిఐ చీఫ్‌పోస్టులో మాత్రం చేతన్‌శర్మనే కొనసాగించింది. జైషా అండదండలతోనే చేతన్‌శర్మకు ఆపదవి దక్కిందని ప్రచారంజరిగింది. కానీ చేతన్‌శర్మ స్టింగ్ ఆపరేషన్‌తో అడ్డంగా బుక్ అయి పదవి వదులుకున్నాడు.

# ఇన్ఫోసిస్ వేతనాల్లో భారీ కోత

**న్యూఢిల్లీ, మే 18:** దేశంలో అన్ని కంపెనీలు నాలుగో త్రైమాసికానికి సంబంధించిన ఆదాయాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలోనే టెక్ కంపెనీలు తమ ఉద్యోగులకు చెల్లించే వేరియబుల్ వేతనాల విషయంలో సంచనల నిర్ణయాలు తీసుకుంటున్నాయి. వ్యాపార వాతావరణం అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా దిగజారుతున్న తరుణంలో భారతీయ ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ 2022-23 ఆర్థిక సంవత్సరం ముగిసిన నాలుగో త్రైమాసికానికి తన ఉద్యోగులకు సగటున 60శాతం వేరియబుల్ వేతనాన్ని అందచేయనున్నట్లు వెల్లడైంది. దీంతో చాలా ఆశలు పెట్టుకున్న టెక్కీలకు అనుకోని షాక్ తగిలిందనే చెప్పుకోవాలి. కంపెనీ ఉద్యోగులకు పంపించిన మెయిల్ ప్రకారం, ప్రతి ఉద్యోగికి కచ్చితమైన చెల్లింపు వారి సంబంధిత శాఖ మార్గదర్శకాలకు లోబడి ఉంటుంటాయని వెల్లడించింది. అలాగే ఉద్యోగి పే గ్రేడ్, విభాగాల ఆధారంగా చెల్లింపుల్లో హెచ్చుతగ్గులు ఉంటాయని తెలిపింది. కంపెనీ 2023లో కంపెనీ మొత్తం బలమైన పనితీరును కనబరిచిందని అంతర్గత ఇ-మెయిల్ ద్వారా ఉద్యోగులకు వెల్లడించింది. ఇదే సమయంలో



మార్కెట్ అస్థిరతలు, ఊహించని సంఘటనలను కూడా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా అమెరికా, యూరోపియన్ మార్కెట్లలో యేడాది ప్రారంభంలో జరిగిన బ్యాంకింగ్ సంక్షోభం నేపథ్యంలో ఐటి పరిశ్రమలపై పెరుగుతున్న ఒత్తిడిని తాజా పరిణామాలు సూచిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. మార్చి నెలతో ముగిసిన త్రైమాసికంలో ఇన్ఫోసిస్ రూ.6,128కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది డిసెంబర్ త్రైమాసికం కంటే దాదాపు 16శాతం వరకు తక్కువని తెలుస్తోంది.

# ఎస్‌బిఐ నికర లాభం రూ.16,694.51కోట్లు

**ముంబై, మే 18:** దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఈ క్రమంలో బ్యాంకు నికర లాభం ఏకంగా 83శాతం మేర పెరిగి రికార్డుల మోత మోగించింది. జనవరి నుంచి మార్చి మధ్యకాలంలో బ్యాంకు నికర లాభం రూ.16,694.51 కోట్లుగా నమోదైంది. ఇదే కాలంలో నికర



వడ్డీ ఆదాయం రూ.40,392.50 కోట్లుగా ఉంది. ఇది గత యేడాది కాలంలో రూ.31,197 కోట్లతో పోలిస్తే దాదాపు 29.5 శాతం అధికం కావడం విశేషం. ఆర్థిక ఫలితాలు ఉహించినదాని కంటే మెరుగ్గా నమోదు కావడంతో బ్యాంకు బోర్డు ఒక్కో షేరుపై ఇన్వెస్టర్లకు రూ.11.30 డివిడెండ్ చెల్లించాలని సిఫార్సు చేసింది. రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం ఇది జూన్ 14, 2023న చెల్లించబడనుంది. మొత్తం ఆర్థిక సంవత్సరం ఫలితాలను గమనిస్తే బ్యాంకు నికర లాభం 59శాతం పెరిగి రూ.50,232.45 కోట్లకు చేరుకుంది. ఇదే క్రమంలో మార్చి త్రైమాసికంలో బ్యాంకు ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. స్థూల నిరర్థక ఆస్తులు అక్టోబరు-డిసెంబర్ 2022 అంతకుముందు త్రైమాసికంలో రూ.98.347 కోట్ల నుంచి 7.5శాతం క్షీణించి 90,927.8 కోట్ల రూపాయలకు పడిపోయింది. జనవరి-మార్చి 2023లో బ్యాంకు స్థూల ఎన్‌పిఎ నిష్పత్తి 2.78 శాతానికి పడిపోయింది. 2021-22 జనవరి-మార్చి కాలంలో 7,237.45కోట్ల రూపాయల నుంచి మొండి బకాయిలు, ఆకస్మిక కేటాయింపులు ఈ త్రైమాసికంలో దాదాపు సగానికి తగ్గి రూ.3,315.71 కోట్లకు చేరుకున్నాయి. నాలుగవ త్రైమాసికం 2023 కోసం దేశీయ నికర వడ్డీ మార్జిన్ 44 బేసిస్ పాయింట్లు యేడాది ప్రాతిపదికన పెరిగి 3.84 శాతానికి చేరుకుంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు



**ముంబై, మే 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టాల్లోనే ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలకు అమ్మకాల ఒత్తిడితో క్షీణించాయి. చివరికి సెన్సెక్స్ 128.90 పాయింట్లు క్షీణించి 61,431.74 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 46.60 పాయింట్లు నష్టపోయి 18,135.15 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి టెక్నాలజీస్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్ సర్వ్, విప్రో, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హీరోమోటో కార్ప్, హిండాల్కో వంటి కంపెనీలు లాభాల్లో ముగిసాయి. అదేవిధంగా దివీస్ ల్యాబ్, అదానీ పోర్ట్స్, ఐటిసి, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐషర్ మోటార్స్, టైటాన్, ఎల్‌అండ్‌టి, బ్రిటానియా, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, బిపిసిఎల్, అల్ట్రా టెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, గ్రాసిమ్ ఇండియా, ఎస్‌బిఐ లైఫ్, అపోలో హాస్పిటల్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా కంపెనీల వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటిసి షేరు 2.05శాతం క్షీణించి రూ.418.85 వద్ద నిలిచింది.

# వెబ్ సర్వీసెస్‌లో అమెజాన్ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు

**ముంబై, మే 18:** భారత్‌లో 2030నాటికి క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో రూ.1.05 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టే ప్రణాళికలను 'అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఎడబ్ల్యుఎస్) ప్రకటించింది. దేశంలో క్లౌడ్ సేవలకు పెరుగుతున్న గిరాకీకి అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. డేటా సెంటర్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్లలో పెట్టనున్న ఈ పెట్టుబడుల వల్ల 1.31 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ఎడబ్ల్యుఎస్ అంచనా వేసింది. నిర్మాణాలు, వాటి నిర్వహణ, టెలికమ్యూనికేషన్స్ సహా మరికొన్ని రంగాల్లో ఉద్యోగాలు లభిస్తాయని తెలిపింది. 2016-2022 మధ్య ఎడబ్ల్యుఎస్ దేశంలో రూ.30,900 కోట్ల పెట్టుబడులు పెట్టింది. తాజాగా ప్రకటించిన రూ.లక్ష కోట్లతో కలిపి 2030 నాటికి భారత్‌లో కంపెనీ పెట్టుబడులు రూ.1.36లక్షల కోట్లకు చేరుతాయి. దీనివల్ల భారత స్థూల దేశీయోత్పత్తికి రూ.1.94 లక్షల కోట్లు సమకూరుతాయని కంపెనీ తెలిపింది. కంపెనీకి భారత్‌లో రెండు డేటా సెంటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రీజియన్‌లు ఉన్నాయి. ఎడబ్ల్యుఎస్ ఏషియా పసిఫిక్ ముంబై రీజియన్‌ను 2016లో ప్రారంభించారు. ఎడబ్ల్యుఎస్ ఏసియా పసిఫిక్ హైదరాబాద్ రీజియన్‌ను 2022లో తెరిచారు. మరింత పటిష్టమైన వర్క్‌లోడ్‌లను రన్ చేసేలా భారత కస్టమర్లకు ఈరెండు రీజియన్‌లుఎలాంటి జాప్యంలేకుండా సేవలు అందిస్తున్నాయని కూడా ఎడబ్ల్యుఎస్ తెలిపింది.



# పేమెంట్స్ బిజినెస్‌లోకి జొమాటో..


**న్యూఢిల్లీ, మే 18:** ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో పేమెంట్స్ సర్వీసెస్ వ్యాపారంలోకి వచ్చింది. సొంతంగా యుపిఐ సర్వీస్ అందించనుంది. ఐసిఐసిఐ బ్యాంకుతో కలిసి జొమాటో యుపిఐ పేమెంట్స్ సర్వీసులను స్టార్ట్ చేసింది. తమ యూజర్లు నేరుగా వ్యక్తులు, వర్తకులకు జొమాటో యుపిఐ ద్వారా పేమెంట్స్ చేసుకునే సౌకర్యం తీసుకొచ్చింది. ఇందుకోసం యూజర్లు జొమాటో యాప్‌లోకి వెళ్లి తమ యుపిఐ ఐడిని జనరేట్ చేసుకో వచ్చు. దీన్ని సులభంగానే క్రియేట్ చేసుకోవచ్చు. వినియోగదారులు జొమాటో యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత ప్రొఫైల్ సెక్షన్‌లోకి వెళ్లి అకౌంట్‌ను తెరవాలి. అందులో యాక్టివ్ జొమాటో యుపిఐ ఆప్షన్‌ను ఎంచుకొని నచ్చిన జొమాటో యుపిఐ ఐడిని సెలక్ట్ చేసుకోవాలి. అనంతరం మొబైల్ నంబర్‌ను ఇచ్చి బ్యాంకు అకౌంట్‌ను జత చేసిన తర్వాత జొమాటో యుపిఐ జన రేట్ అవుతుంది.



దాని ద్వారా జొమాటో యాప్‌తోనే పేమెంట్స్ చేసుకోవచ్చని ఫుడ్ డెలివరీ సంస్థ తెలిపింది. దాంతో ఇకపై తమ యాప్‌లో ఏదైనా ఫుడ్ ఆర్డర్ చేయాలనుకుంటే గూగుల్‌పే, పేటిఎం, ఫోన్‌పే వంటి యాప్‌లకు రీడైరెక్ట్ అవ్వాల్సిన అవసరం ఉండదని, నేరుగా యుపిఐ చెల్లింపులు జరపవచ్చని తెలిపింది.

# అంతర్జాతీయ క్రెడిట్ కార్డులపై ఆర్‌బిఐ ఫోకస్

**న్యూఢిల్లీ, మే 18:** అంతర్జాతీయంగా ప్రయాణ సమయాల్లో వ్యయాలకు సంబంధించి అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల (ఐసిసి) వినియోగాన్ని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెమిటెన్స్ పథకం (ఎల్ఆర్ఎస్) పరిధిలోకి తీసుకుని వస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ఒకటి తెలిపింది. దీని ప్రకారం అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల ద్వారా విదేశీ మారకంలో చేసే వ్యయాలు ఇకపై ఎల్ఆర్ఎస్ పరిధిలోకి వస్తాయి. ఒక రెసిడెంట్ రిజర్వ్ బ్యాంకు అనుమతి లేకుండా సంవత్సరానికి గరిష్ఠంగా 2.5 లక్షల డాలర్ల వరకూ వ్యయం చేసే అవకాశం ఏర్పడింది. 2.5 లక్షల డాలర్లు, లేదా మరేదైన విదేశీ కరెన్సీలో దానికి సమానమైన మొత్తానికి మించిన చెల్లింపులకు ఆర్‌బిఐ నుంచి అనుమతి అవసరం అవుతుంది. అంతర్జాతీయ క్రెడిట్ కార్డు చెల్లింపులను ఎల్ఆర్ఎస్‌లో చేర్చడానికి సంబంధించి విదేశీ మారక నిర్వహణ సవరణ



రూల్స్, 2023ని మంత్రిత్వ శాఖ మే 16న నోటిఫై చేసినట్లు ఒక అధికారిక ప్రకటన తెలిపింది. ఆర్‌బిఐతో సంప్రదింపులతో తాజా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

# వాణిజ్యం

## 10 సంస్థలపై సెబి రూ.50 లక్షల జరిమానా

**ముంబై, మే 18:** బిఎస్ఇలో అక్రమ స్టాక్ ఆప్షన్‌ల విభాగంలో ట్రేడింగ్‌లో పాల్పడినందుకు పది సంస్థలపై సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కొరడా ఝులిపించింది. ఆ సంస్థలకు మొత్తం 50 లక్షల రూపాయల జరిమానా విధించింది. సెబి 10 వేర్వేరు ఆర్డర్‌లలో పది సంస్థలపై ఐదు లక్షల రూపాయల చొప్పున జరిమానా విధించింది. ఈ పది సంస్థలు ఓరోప్లస్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్, బాబా ఐరన్ ఇండస్ట్రీస్, అట్లాంటిక్ ఇన్వెస్ట్ అడ్వైజరీ, అవినాష్ వి మెహతా హెచ్‌యుఎఫ్, నవనీత్ అగర్వాల్ అండ్ సన్స్ హెచ్‌యుఎఫ్,



నీరజ్ గాంధీ హెచ్‌యుఎఫ్, అథ్వానీ శ్రీచంద్, అవిరల్ గుప్తా, ఆయుషీ అగర్వాల్, సలోని రుయా ఉన్నాయి. రెగ్యులేటర్ బిఎస్ఇలో లిక్విడ్ స్టాక్ ఆప్షన్స్ విభాగంలో భారీ రివర్సల్ ట్రేడ్‌ను గుర్తించిన సెబి ఈ నిర్ణయం తీసుకుంది. సెబి ఏప్రిల్ 2014 నుంచి సెప్టెంబర్ 2015 వరకు సెగ్మెంట్‌లో నిమగ్న మైన కొన్ని సంస్థల ట్రేడింగ్ కార్యకలాపాలను పరిశోధించింది. ఈ సంస్థలు పిఎఫ్‌యుటిపి నిబంధనలను ఉల్లంఘించాయని సెబి తన ఉత్తర్వుల్లో పేర్కొంది. పిఎఫ్‌యుటిపి నిబంధనలు అంటే మోసపూరిత, అన్యాయమైన వాణిజ్య పద్ధతుల నిషేధం. రివర్సల్ ట్రేడ్‌లు వాస్తవిక స్వభావం లేనివిగా పరిగణించబడుతున్నాయని రెగ్యులేటరీ తెలిపింది. రెగ్యులేటరీ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఫైనాన్షియల్ సర్వీసెస్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను సెబి రద్దు చేసింది. అలైడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎన్ఎస్ఇలో నమోదిత సభ్యుడు, ఎన్ఎస్‌డిఎల్ డిపాజిటరీ పార్టిసిపెంట్. గతంలో కూడా సెబి కొన్ని సంస్థలకు జరిమానా విధించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.